# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ మంగళవారం 26-03-2024 సంపుటి: 17 సంచిక: 16 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిధులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడిగా బాబూమోహన్




హైదరాబాద్,మార్చి25: ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబూ మోహన్‌ను ఆ పార్టీ అధినేత కేఏ పాల్ నియమించారు. బాబూ మోహన్ కొద్ది రోజుల క్రితమే ప్రజా శాంతి పార్టీలో చేరారు. బిజెపి పార్టీ పెద్దల వైఖరిపై

మిగతా 2లో..

## హైదరాబాద్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్

**17 స్థానాలకు బీఆర్ఎస్ ఎంపిక పూర్తి**



హైదరాబాద్,మార్చి25: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ దూసుకెళు తున్నది. అన్ని పార్టీల కన్నా ముందే ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటికే 16 స్థానాలకు అభ్యర్థులను ఖరాలు చేసిన బీఆర్ఎస్ అధినేత

మిగతా 2లో..

## బిజెపిలో చేరిన గాలి జనార్దన్ రెడ్డి

పార్టీని విలీనం చూస్తూ ప్రకటన

సొంతపార్టీలోకి రావడం ఆనందంగా ఉంది

బిజెపిలో చేరికపై గాలి జనార్ధన్ రెడ్డి ప్రకటన



బెంగళూరు,మార్చి25: మూడోసారి అధికారం దక్కించు కోవాలని బిజెపి..లోక్ సభ ఎన్నికల్లో పక్కా వ్యూహంతో అడుగులేస్తోంది. ఈ క్రమంలో పలువురు ముఖ్య నేతలను పార్టీలో చేర్చుకుంటున్నారు. ఇప్పటికే పలువురు ఇతర పార్టీల నాయకులు బిజెపిలోకి వెళ్లి కండువా కప్పుకున్నారు. తాజాగా కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి సొంత గూటికి వెళుతున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం

మిగతా 12లో..

## ఘనంగా హోలీ సంబురాలు

**సీఎం ఇంట హోలీ సంబురాలు**

**మనువడితో సెలబ్రేట్ చేసుకున్న రేవంత్ రెడ్డి**

**వేడుకల్లో పలు చోట్ల విషాద ఘటనలు**

**నారాయణపేటలో నీటిట్యాంక్ కూలి చిన్నారి మృతి**

**ఆసిఫాబాద్‌లో స్నానానికి వెళ్లిన నలుగురు గల్లంతు**



హైదరాబాద్,మార్చి25: తెలుగు రాష్ట్రాల్లో హోలీ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు రంగుల జడిలో తడిసి పోతున్నారు. యువతీ యువకులు రెయిన్స్ డాన్సులు చేస్తూ ఆకట్టుకున్నారు. ఇక రాజకీయ నాయకులు కూడా రంగులతో తడిసిపోయారు. ఇక హోలీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రజలందరికీ తే

మిగతా 2లో..



## ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

**వచ్చే జూలై నుంచి హెల్త్ ప్రొఫైల్**

**సన్మాన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

హైదరాబాద్,మార్చి25: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. హైదరాబాద్ లోని ఆర్టీసీ కళాభవన్‌లో మంథని వైదిక సంస్థ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబుకు సత్కార్ సభ జరిగింది. ఈ సభలో మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా

మిగతా 12లో..

**మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్‌కోసం వేట**

**అమెనికాలో ఉన్న మాజీ అధికారి**

**ఫోన్ ట్యాపింగ్‌లో బిఆర్ఎస్ నేత!**

**కూపీలాగిన పోలీసులు**

## ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు



హైదరాబాద్,మార్చి25: తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కీలక విషయం బయటికొస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రణీత్‌రావు కస్టడీ ద్వారా కీలక విషయాలను రాబట్టడంలో దర్యాప్తు బృందం దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే ఈ వ్యవహారంలో ఏ1 నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు కోసం పోలీసులు వెతకడం మొదలుపెట్టారు. ఆయన అమెరికాలో ఉండటంతో పోలీసులకు ఒకింత కష్టమైంది. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ కేసులో బిగ్ అప్డేట్ వచ్చినట్లుగా తెలిసింది. ఈ కేసు వ్యవహారంలో ప్రభాకర్ రావు పోలీసు ఉన్నతాధికారికి టచ్‌లోకి వచ్చినట్లుగా సమాచారం. అమెరికా నుంచి ఓ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావు కాల్ చేసినట్లు తెలుస్తోంది. క్యాన్సర్ చికిత్స కోసం తాను అమెరికాకు వచ్చానని.. జూన్ లేదా

మిగతా 2లో..

## ఉరి వేసుకుని నాంపల్లి కోర్టు జడ్జి ఆత్మహత్య

హైదరాబాద్,మార్చి25: ఇటీవల చిన్న, పెద్ద అనే తేడాలేకుండా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఏదో ఒక కారణంగా ప్రాణాలు తీసుకునేందుకు కూడా వెనుకాడడం లేదు. ముఖ్యంగా ఈ మధ్య కుటుంబ కలహాల సమస్యలు తరచూ పెరిగిపోతున్నాయి. భార్య, భర్తల మధ్య అవగాహన లోపం నశించడంతో

మిగతా 12లో..



## జైలు నుంచి ఆదేశాలు ఎలా ఇచ్చారు?

**కస్టడీలోని కేజ్రీవాల్ కు ఎలాంటి పేపర్స్ ఇవ్వలేదు ఈడీ అధికారులు వెల్లడి**



న్యూఢిల్లీ,మార్చి25: జైలు నుంచే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆదేశాలు జారీ చేశారన్న వ్యవహారంపై వివాదం రేగింది. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఇచ్చిన ఆదేశాలంటూ మంత్రి అతీశీ ఆదివారం మీడియా మీట్ నిర్వహించి ఓ పేపర్ ను చూపించారు. ఈ విషయంపై ఈడీ స్పందించింది. కస్టడీలో ఉండగా కేజ్రీవాల్ కు ఎలాంటి పేపర్స్ తాము ఇవ్వలేదని ఈడీ అధికారులు వెల్లడించారు. అలాంటప్పుడు ఆయన ఆదేశాలు ఎలా ఇచ్చారని ఈడీ అంటోంది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించింది. ఈ విషయంపై దర్యాప్తు చేపడుతోంది. ఢిల్లీ మంత్రి అతీశిని ఈడీ అధికారులు ప్రశ్నిస్తారని తెలుస్తోంది. జైల్లో కేజ్రీవాల్ సీసీ దృశ్యాలను పరిశీలిస్తారని అంటున్నారు. మరోవైపు కేజ్రీవాల్ అరెస్ట్ ను

మిగతా 12లో..

## కేజ్రీవాల్‌కు రూ. 133 కోట్లు ఇచ్చాం

ఖలిస్తాన్ గ్రూప్ నేత సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మార్చి25: ఎవరికైనా సమస్యలు అన్నీ ఒక్కసారి చుట్టేస్తాయి. దాన్ని నుంచి బయటపడడం చాలా కష్టం. దాన్ని అధిగమించేలోపు కాలం గడిచిపోతుంది. దాన్ని అధిగమిస్తే.. ఎలాంటి సమస్యలనైనా

మిగతా 12లో..

# 100 రోజుల్లో 180 మంది రైతులు ఆత్మహత్య

## రుణమాఫీపై ప్రకటన చేయండి

**లేకుంటే లక్షలాది రైతులతో సచివాలయాన్ని ముట్టడిస్తాం**

**కేసీఆర్ వచ్చిన తర్వాత 24 గంటల కరెంట్ ఇచ్చాం**

**మిషన్ కాకతీయ కింద చెరువులు బాగయ్యాయి**

**నేరుగా రైతుబంధు పంపిణీ చేశాం**

**రూ. 5 లక్షల ఉచిత జీవిత బీమా అందించాం**

**కేసీఆర్ హయాంలో రైతుల మోటార్లు కాలలేదు**

**నీళ్లకు ఏరోజూ ఇబ్బంది రాలేదు**

**రైతులకు మేలు జరిగితే.. కాంగ్రెసోళ్లలా అసూయ పడం**

**అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైయినా రైతుబంధు లేదు**

**రాజకీయాల కంటే రైతు ప్రయోజనాలు ముఖ్యం**

**ఏ రైతును చూసినా.. ఆవేదన, కన్నీళ్లే**

**కేసీఆర్ హయాంలో ఒక్కగుంట కూడా ఎండలేదు**

**రైతులను కనీసం పట్టించుకునే నాథుడే లేడు**

**ప్రజా సమస్యలను పక్కదారి పట్టించారు**

**కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర పనులు చేస్తోంది**

**తెలంగాణ భవన్‌లో మీడియాతో హరీశ్‌రావు**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం**



హైదరాబాద్,మార్చి25: వ్యవసాయానికి సరిగ్గా నీళ్లు ఇవ్వక, సరిపడ కరెంట్ సరఫరా చేయక, ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారితో కలిసి మీడియాతో మాట్లాడారు. నిన్న వరంగల్ జిల్లా దేవరుప్పుల మండలంలోని లక్ష్మీభాయి తండాకు తనతో పాటు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వెళ్లి రైతుల పరిస్థితి అడిగి తెలుసుకున్నాం. రైతుల ఆవేదన కన్నీళ్లు ప్రత్యక్షంగా చూశాం. సత్యమ్మ అనే రైతుల పొలంలోకి వెళ్లినప్పుడు నాలుగు బోర్లు వేస్తే చుక్క నీరు పడలేదు. క్రేన్లను కిరాయికి తీసుకొచ్చి బావుల్లో పూడిక తీస్తున్నాం. ఇప్పటి వరకు రూ. 4 లక్షల అప్పు అయిందని మా దృష్టికి తీసుకొచ్చారు. లక్ష్మీ అనే రైతు 6 బోర్లు, జంకు 9 బోర్లు, శివశంకర్ 6,

మిగతా 2లో..

## పార్లమెంట్‌కు మాజీ సిఎం కిరణ్ కుమార్

మాజీ బిజెపి అధ్యక్షుడు సోముకు దక్కని ఊరట

వరంగల్ స్థానంలో సీటు సంపాదించిన ఆరూరి

వయనాడ్ నుంచి బిజెపి చీఫ్ పోటీ

రాహుల్‌పై పోటీకి దిగిన సురేంద్రన్



న్యూఢిల్లీ,మార్చి25: లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఐదో జాబితాను బీజేపీ అధిష్టానం ఆదివారం రాత్రి విడుదల చేసిన జాబితాలో మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డికి చోటు దక్కింది. రాజంపేట నుంచి ఆయన పోటీ చేస్తారు. అలాగే బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి రాజమహేంద్రవరం నుంచి పోటీ పడతారు. ఇక్కడి నుంచి సీటు ఆశించిన మాజీ పార్టీ అధ్యక్షుడు

మిగతా 12లో..

## కాంగ్రెస్ ఆరో జాబితా విడుదల

**రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల అభ్యర్థుల వెల్లడి**

న్యూఢిల్లీ,మార్చి25: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఆరో జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. ఐదుగురు అభ్యర్థులతో కూడిన జాబితాను ప్రకటించింది. రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలకు సంబంధించిన అభ్యర్థులను వెల్లడించింది. ఈ జాబితాలో రాజస్థాన్‌కు నలుగురు, తమిళనాడుకు ఒకరిని ప్రకటించారు. రాజస్థాన్‌లోని అజ్మీర్ స్థానం నుంచి రామచంద్ర చౌదరి, రాజ్‌సమంద్ నుంచి సుదర్శన్ రావత్, భిల్వారా నుంచి డాక్టర్ దామోదర్ గుర్జర్, కోట నుంచి ప్రహ్లాద్ గుంజాల్‌లు బరిలో నిలిచారు. వీరితో పాటు తమిళనాడులోని తిరునల్వేలి లోక్‌సభ స్థానం నుంచి న్యాయవాది సి.రాబర్ట్ బ్రూస్‌కు టికెట్ ఇచ్చారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారం చేపట్టేందుకు తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వెళ్తోంది. గట్టి పోటీ ఇచ్చే


మిగతా 2లో..

## వచ్చే మూడు రోజులు మండే ఎండలు

**ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచన**

హైదరాబాద్,మార్చి25: మార్చి నెల మధ్యలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రెండుమూడు రోజుల క్రితం వరకు రాష్ట్రంలో అక్కడక్కడ తేలిపాటి వర్షాలు కురవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అంతలోనే తెలంగాణ వ్యాప్తంగా ఎండలు భారీగ మండుతాయని హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న వాతావరణ శాఖ వెల్లడించింది. వచ్చే 2–3 రోజులు అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. మార్చి నెలలోనే ఎండలు తీవ్ర స్థాయిలో మండిపోతున్నాయి. ప్రజలు మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. అంతలా భానుడు మండిపడుతున్నాడు. అయితే తెలంగాణ వాతావరణ శాఖ రాష్ట్ర ప్రజలకు మరో హెచ్చరిక జారీ చేసింది. రానున్న 2–3 రోజుల పాటు పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని తెలిపింది.

మిగతా 2లో..



# సంపాదకీయం

## ఎన్నికల ప్రచారంలో ఇక రాజధాని రగడ !

మనకు గుండెకాయ ఎలాంటిదో రాజధాని అన్నది కూడా అలాంటిదే. వెసలుబాటు కోసం కాలానుగుణంగా అక్కడోచోట, ఇక్కడో చోట రాజధాని పెట్టుకుని కార్యకలాపాలు నడుపుకుని ఉండవచ్చు. కాన రాజధాని మాత్రం ఒక్కటే అన్నది గుర్తించాలి. ఏ దేశానికైనా..అలాగే ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉండాలి. ఉంటుంది కూడా..ఎక్కడో ఒకచోట అవకాశాలను బట్టి అదికూడా వాతావరణాల కారణంగా రెండో రాజధాని ని కేవలం సమావేశాల కోసం ఏర్పాటు చేసుకుంటారు. రాజధాని అంటే అది గుండెకాయ లాంటిది. కానీ ఖర్మమేంటో కానీ ఎపికి ఇప్పుడు రాజధాని అన్నది లేకుండా పోయింది. అదే ఇప్పుడు ఎన్నికల్లో ప్రధాన ఎజెండా కాబోతున్నది. దీనిని ఎన్‌డిఎ కూటమి బలంగా చాటబోతున్నది. గత ఐదేళ్లలో సిఎం జగన్ రాజధాని అన్నది లేకుండా పాలన చేశారు. మూడు రాజధానులు అంటూ నాన్చారు. జగన్‌కు అనేక ఆలోచనలు ఉండవచ్చు. కానీ అవన్నీ అభివృద్ధిక దోహదం చేసేవిగా ఉండాలి. అలాచేసివుంటే ఇవాళ జగన్ నాయకత్వం మరింత బలోపేతం అయ్యేది. రాజధాని తాను అనుకున్నట్లుగా విశాఖకు తరలించి, కేంద్రంతో మాట్లాడుకుని దానినే రాజధాని చేసినా మంచి పేరు వచ్చి ఉండేది. కానీ ఆలాకూడా చేయలేదు. ఐదేళ్లుగా అమరావతి రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించు కోలేదు. పోలీస్ జులుంతో వారిని అణచి వేశారు. ఇప్పుడు వారంతా ఎన్నికల్లో పాల్గొనేందుకు తమ అమరావతి ఉద్యమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. ఓ వైపు అమరావతినే కొనసాగించాలని భూములు ఇచ్చిన రైతులు ఐదేళ్లుగా చేస్తున్న ఆందోళనకు విరామం ప్రకటించారు. గత ఐదేళ్లలో సిఎం జగన్ అడుగడుగునా నిబంధనల పేరుతో వారి ఆందోళనలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పాదయాత్రలను చేసిన సిఎం జగన్ ఆనాటి సంగతులను మరచి రైతులను అడ్డుకున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అలాగే రాజధానిపై రైతులు ఆవేదనను అర్థం చేసుకుని తప్పులు సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. ఈ క్రమంలో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తోంది. ఇది రాష్ట్ర వ్యవహారంగా చెప్పి తప్పించు కుంది. అంతో ఇంతో రాజధాని కోసం కృషి చేసిన టిడిపిని అదేపనిగా విమర్శించడమే లక్ష్యంగా మంత్రులు, సిఎం పనిగా పెట్టుకున్నారు. అమరావతి ఉద్యమాన్ని టిడిపి నడిపిస్తున్న ఉద్యమంగా చూపి తప్పించుకున్నారు. ఈ వ్యవహారం రేపటి ఎన్నికల్లో తప్పకుండా ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదు. అధికారంలోకి వచ్చిన జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకుని వచ్చి..తాను పట్టిన ఎపికి మూడు రాజధానులంటూ నిప్పు రాజేశారు. ఈ క్రమంలో ఏపీ రాజధాని విభజన వ్యవహారం చిచ్చు రాజేసింది. నిజానికి విశాఖపై మక్కువతోనే ఈ తతంగం అంతా నడిపించారన్నది సుస్పష్టం. మూడు రాజధానులు చేస్తున్నాం అన్న ప్రకటన చూసి అంతా ముక్కున వేలేసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యవహారంలో వైసిపి అభాసు పాలయ్యింది. సిఎం జగన్ తీరును తప్పు పట్టారు. మూడు ప్రాంతాలకు న్యాయం చేస్తాం అంటూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు చూసి నవ్వుకున్నారు. ఏ ప్రాంతానికి అయినా న్యాయం చేయడం వేరు..రాజధాని ఒక్కటే ఉండడం వేరన్న స్పృహలో వైకాపా నేతులు కాని, నాయకుల కానీ లేకుండాపోయింది. నిజానికి రాజధాని ఏర్పాటు... అభివృద్ధి యావత్తూ దానిచుట్టూ పరిభ్రమించాలి. నిరుద్యోగులకు బాసటగా నిలవాలి. కానీ ఎపిలో వైకాపా అధికారంలోకి రాగానే రాజధాని విషయంలో గందరగోళం రేపింది. దీంతో రెండేళ్లుగా దీనిపై ఆందోళనలు..కోర్టులు.. నాయకుల చుట్టూ వ్యవహారం తిరుగుతూ సమస్య మరింత జటిలంగా మారింది. ఈ క్రమంలో కేంద్రం కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించింది.. అయోధ్య రామాలయ సమస్య తీరినా ..ఈ సమస్య తీరేలా కనిపించలేదు.

రాజధాని ఒక్కటే...అది విశాఖ మాత్రమేనని వైసీపీ ప్రభుత్వం నిర్ణయించినా అదికూడా నెరవేర్చుకోలేక పోయింది. విశాఖపట్నాన్నే పూర్తి స్థాయి రాజధానిగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, ఆ పని చేసినా బగుండేది. కానీ అలా కాకుండా తప్పించుకునేందుకు మూడు రాజధానులు అంటూ మెలికలు పెట్టి కాలయాపన చేసింది. విపక్షంపై దుమ్మెత్తి పోసి కాలం గడిపింది. దీనికి ఎన్నికల్లో సమాధానం చెప్పేందుకు స్పష్టమైన కారణం లేదు. రాయలసీమకు న్యాయ రాజధాని ఇచ్చేశామని, కర్నూలులో అది ఉంటుందని చెప్పుకున్నారు. అలాగే అమరావతిని అక్కడే ఉంచుతున్నాం.. దాని అభివృద్ధికి ఢోకా లేదన్నారు. అమరావతిని కదపట్లేదు అంటూ ప్రభుత్వం చెబుతున్న మాటలు కేవలం మాటల గారడిగానే.. మాయ మాటలుగానే మిగిలిపోయాయి. నిజానికి ఈ మూడు రాజధానుల ముచ్చట వెనక పెద్ద మతలబు ఉండివుంటుంది. అందుకే తాను పట్టిన కుందేటికి మూడే కొమ్ములు అన్న చందంగా మూడురాజధానుల వ్యవహారం నడిపించారు. ఈ మొత్తం వ్యవహారంలో ప్రజలు మాత్రమే గందరగోళానికి గురయ్యారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును సాకుగా చూపి ప్రజామద్దతు మాకే ఉంది..ఏమైనా చేస్తాం.. చెల్లుతుం దన్న భావనలో పాలకులు ఐదేళ్ల పాటు కాలయాపన చేశారు. దీనికి వారిచ్చే సమాధానం ప్రజలు ఆమోదించేదిగా లేదు. పేరుకు మూడు రాజధానులని చెబుతున్నప్పటికీ... అభివృద్ధి వికేంద్రీకరణ అని చెబుతున్నప్పటికీ.... రాజధానిని విశాఖకు మార్చాలన్నది ప్రభుత్వ ధృడ సంకల్పంగా మేరకు అయినా సాగివుంటే మంచి ఫలితం వచ్చేది. సముద్రతీరం కలిగి, ఇప్పటికే అభివృద్ధి చెందిన విశాఖకు తొలినాళ్లలోనే రాజధాని తరలించివుంటే ఈ ఐదేళ్ల విశ్వాఖ రాజధాని హంగులను సంతరించుకుని ఉండేది. రాజధాని విశాఖ అంటే వ్యతిరేకత వస్తుంది కాబట్టే.. మూడు రాజధానులు అనే మాటను ప్రభుత్వం తెరపైకి తీసుకుని వచ్చిందని కొందరు చెబుతున్నారు. ప్రభుత్వం సృష్టించిన అయోయమయ సునామీలో పడి ఇప్పుడు రాజకీయ నేతలు విమర్శలు ప్రతి విమర్శలు చేస్తున్నారు. బిజెపి,టిడిపి,కాంగ్రెస్, కమ్యూనిస్టులు అంతా కూడా అమరావతిని తరలించవద్దని ప్రజలకు మద్దతుగా పోరాడాయి. అయోమయ పరిస్థితిని సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాడడం ద్వారా ఓ ఉన్నత లక్ష్యాన్ని విస్మరించింది. మంత్రులు, అధికార పార్టీ నాయకులు తమ ప్రకటనలతో రాష్ట్ర ప్రజల్లోనూ, భూములిచ్చిన రైతుల్లోనూ తీవ్ర గందరగోళం రేపారు. ఈ క్రమంలో ఐదేళ్లపాటు ప్రచారంతో రాజధాని మరుగున పడింది. మరి రేపటి ఎన్నికల్లో జగన్ చెప్పే మాటలను ప్రజలు ఎలా తీసుకుంటాన్నది చూడాలి.

## కాంగ్రెస్ ఆరో జాబితా విడుదల

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థులనే బరిలోకి దింపుతోంది. మరోవైపు బీజేపీ కూడా హ్యాట్రిక్ కొట్టేందుకు ప్రయత్నిస్తోంది. 400కు పైగా సీట్లు ఎన్డీఏకు ఇవ్వాలని ప్రధాని మోడీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉంటే దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. తొలి విడత ఏప్రిల్ 19న పోలింగ్ ప్రారంభం కాగా.. జూన్ 1న చివరి విడత పోలింగ్ జరగనుంది. ఇక జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

## వచ్చే మూడు రోజులు
# మండే ఎండలు



నిన్న మొన్నటితో పోల్చితే అధిక వేడి ఉంటుందని వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని %×వీణ% సూచించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలు, రాత్రి పూట 26 డిగ్రీలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గడిచిన నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయని తెలిపింది. వచ్చే మూడు రోజులు రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని అంచనా వేసింది. ఈ మూడు రోజులు కొన్ని ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపింది. దీంతో అవసరం ఉంటనే ప్రజలు బయటకు రావాలని సూచించింది. ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు బయటకు వచ్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.

# ఘనంగా హోలీ సంబురాలు

మొదటిపేజీ తరువాయి..

ఒవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత, సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంగుల పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సంప్రదాయ పద్ధతుల్లో సహజ రంగులను ఉపయోగించి హోలీ పండుగను జరుపుకోవాలని సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొత్త ప్రభుత్వంలో 'ప్రజా పాలన'లో సంక్షేమం, అభివృద్ధి ఫలాలు కుటుంబాల



జీవితాల్లో వెలుగులు నింపుతాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సెలబ్రేషన్స్ లో భాగంగా సీఎం రేవంత్ మనవడితో కలిసి సరదాగా జరుపుకున్నారు. సంబురాల్లో సీఎం సతీమణి కూడా ఉన్నారు. ప్రస్తుతం రేవంత్ హోలీ ఫొటోలు వైరల్ గా మారాయి. ప్రతినిత్యం అధికారిక కార్యక్రమాలు, రివ్యూలు, మీటింగ్స్ తో బిజీగా ఉండే ముఖ్యమంత్రి హోలీ సంబురాలను ఇలా జరుపుకున్నారు. రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డ్యాన్స్‌లతో ఎంజాయ్ చేస్తున్నారు. యువకులు, వృద్ధులు, పేదలు, ధనవంతులు అందరూ కలిసి పండుగ చేసుకుంటున్నారు. కాగా.. హోలీ పండుగను పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఈరోజు హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఉదయం ఇంటి వద్దకు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి బండి సంజయ్ పై రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం సతీమణితో కలిసి హోలీ సంబురాలు జరుపుకున్న బండి సంజయ్ కుమార్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్విచక్ర వాహనంపై ఎక్కి గల్లీ గల్లీ తిరుగుతూ కన్పించిన వారందరికీ రంగులు పూసి హోలీ వేడుకలు జరుపుకున్నారు. దారిలో కన్పించిన పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి రంగులు పూసి ఆప్యాయంగా పలకరిస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. దారిలో కన్పించిన ఆటో డ్రైవర్లు, కూలీలు, చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి రంగులు పూస్తూ హోలీ సంబురాలు జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో పలు చోట్ల విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. హోలీ ఆడిన తర్వాత స్నానం చేసేందుకు వార్ధా నదికి వెళ్లిన నలుగురు యువకులు గల్లంతయ్యారు. ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లిలో ఈ ఘటన జరిగింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.. యువకుల మృతదేహాలను గుర్తించారు. నలుగురు యువకులు కౌటాల మండలం నదిమాబాద్‌కు చెందిన సంతోష్, ప్రవీణ్, కమలాకర్, సాయిగా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం కౌటాల ఆస్పత్రికి తరలించారు. ఇటు నారాయణపేట జిల్లా కేంద్రంలోని గోపాల్ పేట వీధిలో మినీ వాటర్ ట్యాంక్ కూలింది. ఈ ఘటనలో బాలిక చనిపోయింది. రాత్రి కామదహనం సందర్భంగా వేసిన మంటలకు పక్కనే ఉన్న మినీ వాటర్ ట్యాంక్ వేడెక్కి కూలడంతో బాలిక ప్రణతి చనిపోయింది. మరో ఇద్దరికి గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందుపల్లిలోనూ విషాదం చోటుచేసుకుంది. నందుపల్లికి చెందిన జగన్, సురేష్ హోలీ అడి స్నానం చేసేందుకు వెళ్లి పెద్ద చెరువులో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు చెరువు దగ్గరికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో జగన్, సురేష్ మృతదేహాలను వెలికి తీయించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న మహేశ్వరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హోలీ వేడుకల్లో భాగంగా స్నేహితులతో కలిసి విశాఖ ఆర్కే బీచ్‌కు వచ్చిన ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. వెంటనే అప్రమత్తమైన లైఫ్ గార్డ్స్ ఆ ఇద్దరిని కాపాడి ఆస్పత్రికి తరలించారు. యువకులు కౌశిక్, బషీర్‌గా గుర్తించారు.

# 100 రోజుల్లో 180 మంది రైతులు ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి..

విజయ 4 బోర్లు వేశామన్నారు. అయినా నీళ్లు లేక పంటలు ఎండిపోయాయని ఆందోళన చెందారు. ఇంతా జరుగుతంటే, క్షేత్రస్థాయిలో వాతావరణం గంభీరంగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఒక గుంట కూడా ఎండలేదని రైతులు గుర్తు చేశారు. పరిస్థితి దయనీయంగా ఉంది. మా తండాల్లో తాగడానికి కూడా నీళ్లు రావడం లేదన్నారు. 3 నెలల కాంగ్రెస్ పాలన చూస్తే ప్రజా సంక్షేమంపై పట్టింపు లేదని అర్థమవుతోంది. ప్రజల దృష్టి మరల్చడానికి చిల్లర ప్రయత్నాలపై దృష్టి సారించారు. పదేండ్లలో ఎప్పుడు లేనంత ఆందోళనలో రైతులు ఉన్నారు. నీటి నిర్వహణ సరిగా లేక, నీళ్లు ఇవ్వడంలో విఫలం చెందింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుబంధు ఇవ్వలేదు. వచ్చిరాని కరెంట్‌తో మోటార్లు కాలిపోతున్నాయి. దీంతో రైతుల మీద ఆర్థిక భారం పడుతోంది. మరో వైపు అకాల వర్షాలతో పంట నష్టం జరిగింది. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయినట్లు ప్రాథమిక సమాచారం అందింది అని హరీశ్‌రావు తెలిపారు. ఈ 100 రోజుల్లో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కానీ ముఖ్యమంత్రి, మంత్రులకు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లేందుకు టైం దొరకడం లేదు. రైతులకు భరోసా కల్పించడానికి వారికి టైం లేదు. కానీ ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలపై దృష్టి పెట్టారు. 180 మంది రైతుల ఆత్మహత్య గురించి ఆలోచించడం లేదు. అధికారుల బృందాన్ని కూడా పంపించలేదు. పరిస్థితిని సమీక్షంలేదు. రైతులకు భరోసా కల్పించలేదు. కేసీఆర్ హయాంలో బోరు బండ్లు కనిపించలేదు. క్రేన్లు కనిపించలేదు. కానీ ఇవాళ బోర్ల పొక్కల్లోనే రైతుల చెమట చుక్కలు పోతున్నాయి. అప్పుల పాలై ఆందోళనకు గురవుతున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. పంట రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకర్ల నుంచి వేధింపులు అధికమయ్యాయని, ఈ నేపథ్యంలో రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రైతుబంధు లేక, నీళ్లు, కరెంట్ సరిగ్గా లేక పంటలు ఎండిపోతుంటే.. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు.. బ్యాంకుల వారు అప్పులు కట్టాలని రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారు. కోర్టుల్లో కేసులు పెడుతామని లీగల్ నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల రైతుబంధు, నీళ్లు, కరెంట్ రాక పంటలు ఎండిపోయి ఆందోళనలో ఉన్నారు. మరోవైపు పంట రుణాలు కట్టాలని బ్యాంకు అధికారులు గ్రామాలపై పడుతున్నారు. ఇవాళ బ్యాంకు అధికారులు నోటీసులు ఇవ్వడమే కాదు.. రైతులను బెదిరిస్తున్నారు. బకాయిలు కట్టకపోతే ఆస్తులు సీజ్ చేసి కోర్టుకు లాగుతాం అంటున్నారు. బ్యాంకు అధికారులు రజాకార్ల మాదిరిగా గ్రామాత మీద పడి రైతులను వేధిస్తున్నారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. డిసెంబర్ 9న నా మొదటి సంతకం రైతు రుణమాఫీపై చేస్తానని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారు. ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని నమ్మించే ప్రయత్నం చేశారు. బ్యాంకుకు వెళ్లి అప్పులు తెచ్చుకోండి.. మేం కడుతాం అన్నారు. కానీ డిసెంబర్ 9 కంటే రెండు రోజుల ముందే ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేసి 100 రోజులు దాటింది. ఇప్పటికీ రుణమాఫీపై మీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. బ్యాంకులకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. దీంతో రైతులను బ్యాంకర్లు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను దగా, మోసం చేసింది. మొండి చేయి చూపింది. రైతుల విషయంలోనే కాదు.. ఇతర అంశాల్లో కూడా మోసం చేస్తోంది. మేనిఫెస్టోలో చెప్పిన ఏ ఒక్క అంశాన్ని కూడా అమలు చేయలేదు. మాట నిలబెట్టుకోలేదు. 100 రోజుల్లో 13 హామీలు అమలు చేస్తామని చెప్పారు. రైతుల విషయంలో డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామన్నారు. కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు, వరి పంటకు క్వింలాటల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామన్నారు. ఇవి అమలు చేయలేదు. రైతులను నట్టేట ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఏ ముఖం పెట్టుకుని పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడుగుతారు..? బాండు పేపర్ల సాక్షిగా రైతులను మోసం చేశామని ఓట్లు అడుగుతారా..? పదేండ్లలో ఎన్నడూ లేని విధంగా 20 లక్షల ఎకరాల్లో పంట ఎండబెట్టామని ఓట్లు అడుగుతారా..? నీటి నిర్వహణ, కరెంట్ సరిగా ఇవ్వలేదని ఓట్లు వేయమని అడగడానికి గ్రామాల్లోకి వస్తారా..? అని హరీశ్‌రావు నిలదీశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ ప్రకటించాలి. లేదంటే రైతులు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం. ఈ సందర్భగా రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాం. అప్పులు కట్టొద్దు.. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. అధికారులు వేధిస్తే.. మా దృష్టికి తీసుకొస్తే మీకు అండంగా ఉంటాం. రుణమాఫీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ పోరాడుతోంది. ఈ ప్రభుత్వం దిగిరాకపోతే రాష్ట్రంలోని లక్షలాది రైతులతో సెక్రటేరియట్‌ను ముట్టడించడానికి బీఆర్ఎస్ పార్టీ వెనుకాడదని హెచ్చరిస్తున్నాం. రాష్ట్రంలో ఆందోళనలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాలి అని హరీశ్‌రావు సూచించారు. తెలంగాణలో రైతుల పరిస్థితిని చూసి కేసీఆర్ ఆందోళన చెందుతున్నారు. రైతులు ఆందోళనలో ఉన్నారు.. ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారికి ధైర్యం ఇవ్వాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పార్టీ శ్రేణులందరూ పంట పొలాల్లోకి వెళ్లండి. మీ గ్రామాల్లో మీ నియోజకవర్గాల్లో పంట నష్టం వివరాలు సేకరించి బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయానికి పంపాలని కోరుతున్నాం. ఆ వివరాలు క్రోడికరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఆర్థిక సాయం అందించే విధంగా ఒత్తిడి తేవాలని పార్టీ నిర్ణయం తీసుకుందన్నారు. పంట పొలాల్లోకి వెళ్లినప్పుడు రైతులకు అండదండగా ఉంటామని బీఆర్ఎస్ తరపున ధైర్యాన్ని కల్పించాలి అని హరీశ్‌రావు సూచించారు. కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా చేసి చూపించారు. రైతుకు నగదు బదిలీ పథకాన్ని ప్రవేశపెట్టింది కేసీఆర్. రైతుబంధు కింద 11 విడతల్లో రూ. 75 వేల కోట్ల నగదును బదిలీ చేశారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా సకాలంలో రైతుబంధు ఇచ్చాం. రైతుబీమాను తీసుకొచ్చి రైతు చనిపోతే ఆ కుటుంబానికి భరోసా కల్పించాం. మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేశాం. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, కొత్త ప్రాజెక్టులు పూర్తి చేసి.. సాగుకు నీరందించి రైతు ఆత్మగౌరవాన్ని పెంచాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలల్లోనే రైతులకు కన్నీళ్లు పెట్టించింది. వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. రైతుబంధు ఇప్పటి వరకు రైతులకు అందలేదు. రైతులను అసలు పట్టించుకోవడం లేదు. రాష్ట్రం నుంచి సీఎం, కేంద్రం నుంచి పీఎం పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు రైతుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం చూపిస్తున్నారు. రాజకీయ చేరికలపై పెట్టిన దృష్టి.. రైతుల భవిష్యత్‌పై పెట్టాలన్నారు. ఏ నాయకుడిని గుంజుందాం.. ఏ నాయకుడి మీద అక్రమ కేసులు పెడుదాం అనేదానిపై సమయం పెడుతున్నారు. కానీ రైతులను ఆదుకోవాలని దృష్టి సారించడం లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. రైతు ప్రయోజనాలు ముఖ్యం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి. తక్షణమే రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలిచ్చి నీటి నిర్వహణ లోపం వల్ల గానీ, వడగండ్ల వాన వల్ల కానీ, కరెంట్ సరఫరా లోపం వల్ల గానీ నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి ఎకరానికి రూ. 25 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. యాసంగి వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చి కొనాలని డిమాండ్ చేస్తున్నాం. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధర కల్పించాలి. రూ. 500 బోనస్ ఇచ్చేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టం. కలెక్టర్లు, రెవెన్యూ ఆఫీసుల ముందు ధర్నా చేస్తాం. ప్రకృతి వైపరీత్యాలకు, సహాయ చర్యలకు ఎన్నికల కోడ్ అడ్డురాదు. తక్షణమే నిర్ణయం తీసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు రైతుబంధు ఇచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయినా రైతుబంధు రాలేదు. అధికారంలోకి రాగానే రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికే ప్రయత్నం చేశారు. మేం కాంగ్రెస్ లాగా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయం. వెంటనే రైతుబంధు ఇవ్వమని కోరుతున్నాం. నష్టపోయిన పంటకు ఎకరాకు రూ. 25 వేలు నష్ట పరిహారం సాయం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులకు మేలు జరిగితే.. మేం కాంగ్రెసోళ్ల లాగా అసూయ పడం, ఫిర్యాదు చేయం. స్వాగతిస్తాం.. రాజకీయాల కంటే రైతు ప్రయోజనాలు ముఖ్యం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కేసీఆర్ వచ్చిన తర్వాత 24 గంటల కరెంట్ ఇచ్చాం. మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు అయ్యాయి. నేరుగా రైతుబంధు పంపిణీ చేశారు. రూ. 5 లక్షల ఉచిత జీవిత బీమా రైతులకు అందించి లక్షకు పైగా రైతు కుటుంబాలను ఆదుకున్నాం. తుమ్మల నాగేశ్వర్ రావు నియోజకవర్గంలో భక్తరామదాసు ప్రాజెక్టును 9 నెలల్లో పూర్తి చేసి పాలేరు నియోజకవర్గంలో సాగునీరు అందించాం. ఇలా రైతులకు మేలు జరిగిదంటే కేసీఆర్ హయాంలోనే. కేసీఆర్ హయాంలో రైతుల మోటార్లు కాలలేదు. నీళ్లకు ఇబ్బంది రాలేదు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలలేదు అని మహిళా రైతులు స్పష్టం చేశారు. దేవుడి లాంటి కేసీఆర్‌ను ఓడగొట్టుకొని, దెయ్యం లాంటి కాంగ్రెస్‌ను గెలిపించుకున్నామని రైతులు పేర్కొన్నారని హరీశ్ రావు తెలిపారు.

## హైదరాబాద్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్.. తాజాగా హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి కూడా అభ్యర్థిని ఖరారు చేశారు. హైదరాబాద్ నుంచి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను బరిలోకి దింపాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులను చర్చించిన తర్వాత కేసీఆర్ ఈ మేరకు ప్రకటించారు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్నికల్లోనైనా, పార్టీ నిర్మాణంలోనైనా సామాజిక సమతూకం పాటించేది బీఆర్ఎస్ పార్టీయేనని మరోసారి నిరూపితమైంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ అన్ని వర్గాలకు అవకాశం కల్పించారు. బీసీలకు 6 పార్లమెంట్ స్థానాల్లో పోటీచేసే అవకాశాన్ని కల్పించారు. బీసీల్లోనూ మున్నూరుకాపులకు రెండు (జహీరాబాద్, నిజామాబాద్) పార్లమెంట్ స్థానాలు కేటాయించగా, చేవెళ్ల స్థానాన్ని ముదిరాజ్‌లకు, సికింద్రాబాద్‌ను గౌడ సామాజికవర్గానికి, భువనగిరి, హైదరాబాద్ స్థానాలను యాదవులకు కేటాయించారు. మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, మల్కాజిగిరి స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించారు. వెలమ, కమ్మ సామాజిక వర్గానికి ఒక్కో సీటును కేటాయించారు. రిజర్వ్ స్థానాల్లోనూ సమాన అవకాశాలు కల్పించారు. ఎస్టీల్లో ఆదివాసీ, మైదాన గిరిజనులకు సమానంగా సీట్లు ఇచ్చారు. ఆదిలాబాద్ స్థానాన్ని ఆదివాసీ గోండు గిరిజనులకు కేటాయించగా, మహబూబాబాద్ స్థానాన్ని మైదాన ప్రాంత గిరిజన లంబాడా గిరిజనులకు కేటాయించటం విశేషం. ఎస్సీ నియోజకవర్గాల్లో రెండు స్థానాలను మాదిగ (నాగర్‌కర్నూల్, వరంగల్)లకు, పెద్దపల్లి లోక్‌సభ స్థానాన్ని మాల సామాజిక వర్గానికి కేటాయించారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థుల జాబితాలో ఆదిలాబాద్- ఆత్రం సక్కు,మల్కాజిగిరి- రాగిడి లక్ష్మారెడ్డి,ఖమ్మం-నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్- మాలోత్ కవిత,కరీంనగర్- బోయినపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి- కొప్పుల ఈశ్వర్, మహబూబ్‌నగర్- మన్నె శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల- కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్- కడియం కావ్య, జహీరాబాద్- గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్- బాజిరెడ్డి గోవర్ధన్, సికింద్రాబాద్- పద్మారావుగౌడ్, నాగర్‌కర్నూల్- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, భువనగిరి- క్యామ మల్లేశ్, నల్లగొండ- కంచర్ల కృష్ణారెడ్డి మెదక్- వెంకట్రామిరెడ్డి, హైదరాబాద్- గడ్డం శ్రీనివాస్ యాదవ్‌లను ఖరారు చేశారు.

## ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడిగా బాబూమోహన్

మొదటిపేజీ తరువాయి..

ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పార్టీ తనని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా బాబూ





మోహన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చివరకు ఆయనకు అందోల్ నుంచి బీజేపీ టికెట్ ఇచ్చింది. ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దామోదర రాజనరసింహ చేతిలో ఘోరంగా ఓటమి చెందారు. బీఆర్ఎస్ నుంచి చంటి క్రాంతి కిరణ్ రెండో స్థానంలో నిలువగా బాబూ మోహన్ మూడో స్థానానికే పరిమితమయ్యారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన వరంగల్ నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి బిజెపి నిరాకరించింది. దీంతో ఆయన ప్రజాశాంతి పార్టీలో చేరారు. ఆయన వరంగల్ నుంచి ఎంపిగా పోటీ చేసే అవకాశం ఉంది.

## ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు

మొదటిపేజీ తరువాయి..

వస్తుందని భావిస్తున్నారు. ప్రధాన సూత్రధారులకు వ్యతిరేకంగా కేసు బలంగా ఉండాలంటే ప్రభాకర్‌రావు వాంగ్మూలం కీలకమని న్యాయనిపుణులు చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. ఈ వ్యవహారం వెనుక బీఆర్ఎస్ కీలక నేత ఒకరు ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇక అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న రిమాండ్ రిపోర్టులో పశ్చిమ మండలం పోలీసులు ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఇక అదనపు ఎస్పీలు భుజంగరావు , తిరుపతన్న రిమాండ్ రిపోర్టు లో పశ్చిమ మండలం పోలీసులు ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఆ కీలక నేతతోపాటు మరో నాయకుడికి నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. వారు ఎవరనే విషయాన్ని వెల్లడించకున్నా ఇవాళ వారికి సీఆర్‌పీసీ సెక్షన్ 41 కింద నోటీసులు జారీ చేసి విచారించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇద్దరు బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు పోలీసులు. వారి నుంచి ప్రణీత్ రావు చెప్పిన విషయాలకు సంబంధించిన సమాచారం సేకరించే అవకాశం ఉంది. వారిచ్చే సమాచారాన్ని బట్టి తదుపరి చర్యలు తీసుకోన్నారు. ఆ ఇద్దరు నేతలు ఎవరనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. మరోవైపు.. తిరుపతన్న, భుజంగరావులను 10 రోజుల కస్టడీ కోరుతూ రేపు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు పంజాగుట్ట పోలీసులు. ఇప్పటికే ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు బయటకొచ్చాయి. ప్రభాకర్ రావు చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని ముగ్గురు నిందితులు ఒప్పుకున్నారు. ఎన్నికల సమయంలో వందల మంది రాజకీయ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఒప్పుకున్నారు. రాజకీయ నేతలు, వారి అనుచరులు, కుటుంబ సభ్యులపై దృష్టి పెట్టినట్లు వెల్లడించారు. ఎన్నికల ఫలితాల రోజు ప్రభాకర్ రావు చెప్పినట్లు 17 కంప్యూటర్ల లోని డేటా మొత్తాన్ని ధ్వం చేశామని చెప్పారు. అటు బీఆర్ఎస్ కీలక నేత ఇచ్చిన నెంబర్లను కూటా ట్యాప్ చేసినట్లు భుజంగరావు చెప్పారు. ఆ సమాచారాన్ని ప్రణీత్ రావుకు ఇస్తే, ఆయన బీఆర్ఎస్ కీలక నేతకు చేరవేసేవారని ఒప్పుకున్నారు.

జులైలో తిరిగి హైదరాబాద్ వస్తానని ఫోన్‌లో చెప్పారని తెలుస్తోంది. ఆ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావుకు మధ్య జరిగిన సంభాషణ ఇప్పుడు లీక్ అయ్యింది. 'ఇప్పుడు ప్రభుత్వం చెబితే మీరు ఎలా పనిచేస్తున్నారో అప్పుడు మేం కూడా ప్రభుత్వం చెబితే పనిచేశాం. ఎంతైనా మనం పోలీసులం.. మనం.. మనం ఒకటి. మా ఇళ్లల్లో ఎందుకు సోదాలు చేస్తున్నారు..?' అని సదరు ఉన్నతాధికారిని ప్రభాకర్ రావు ప్రశ్నించారు. దీంతో ఆయన చెప్పిన మాటలన్నీ విన్న ఆ ఉన్నతాధికారి.. 'మీరు ఏదైనా చెప్పదలుచుకుంటే అధికారిక మెయిల్‌కు పూర్తిగా సమాధానం రాసి పంపండి' అని బదులిచ్చారు. దీనికి స్పందించని ప్రభాకర్ రావు ఫోన్ చేయడం గమనార్హం. కాగా.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌పై కేసు నమోదైన తర్వాత.. తిన్నగా ఆయన అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్ ఆదేశాల మేరకే హార్డ్ డిస్కులను ప్రణీత్‌రావు ధ్వంసం చేసినట్లు విచారణలో నిగ్గు తేలింది. ప్రస్తుతం వాటిని రికవరీ చేసిన పోలీసులు.. డిస్కుల నుంచి సమాచారాన్ని రిట్రీవ్ చేస్తున్నారు. విపక్ష నేతలు, అధికారులు, ఇతరుల ఫోన్లను అనధికారికంగా ట్యాపింగ్ చేయడానికి ప్రభాకర్‌రావు ఆదేశాలే కారణమని భుజంగరావు, తిరుపతన్న వాంగ్మూలమిచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారం వెనక బీఆర్ఎస్‌కు చెందిన ఓ కీలక నేత ఉన్నట్లు విచారణలో తేలిపోయింది. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు కీలక నిందితులు విచారణలో చెప్పిన పేరు ప్రభాకర్‌రావు. ఆయన ఆదేశాలతో విపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది. ప్రభాకర్‌రావు కూడా పాత్రధారి అని దర్యాప్తు అధికారులు ఖరారు చేశారు. సూత్రధారులు ఎవరనేది తెలియాలంటే ప్రభాకర్‌రెడ్డి అరెస్టు కావాల్సిందేనని చెబుతున్నారు. ఆయనను విచారిస్తే ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ల ట్యాపింగ్ చేశారో స్పష్టత



# రోడ్లపై మురికి నీరు

## పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 25 : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని డ్రైనేజీ మురికినీరు అంతా గద్వాల్ ఐజ ఆర్ అండ్ బి రోడ్డుపై మురికి నీరు పారుతుంది. రోడ్డుపై వచ్చే వాహన చోదకులు మురికి కంపు వాసనతో వెదజల్లడం వల్ల అనారోగ్యాలకు దారితీస్తుంది. పేరుకే మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో మాత్రం వెనుకబడి ఉంది. గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం వల్ల మురికి వాసనతో వచ్చి పోయే వాహనాలులో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఇటీవల గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కాలం ముగియడంతో గ్రామపంచా యతీకి ప్రత్యేక అధికారి, గ్రామ కార్యదర్శి ఉన్నప్పటికీ వారు కూడా చూసి చూడనట్లు ఉన్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికి మూడుసార్లు రోడ్డుపై మురికి నీరు ప్రవహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది కూడా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పంది ంచి వెంటనే రోడ్డుపై మురికి నీరును అరికట్టి తగు చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# కళ్యాణం.. కమనీయం

## ఘనంగా శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణం



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 25 : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీనివాసుని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు రవి, శ్రీధర్, నాగరాజు శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాయచూరు పట్టణానికి చెందిన సత్య లక్ష్మణ్ దంపతులు శ్రీ స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. అనంతరం దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా పాల్గొనీ భక్తులు హాజరై స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, చంద్రశేఖర రావు భక్తులు పాల్గొన్నారు.

# 'హెూలీ' సంబరాల్లో కార్పొరేటర్ సునీత యాదవ్



మౌలాలి, మార్చి 25, (ప్రజాజ్యోతి): మౌలాలి డివిజన్ ప్రజల ఆనందోత్సాహాల నడుమ హెూలీ పండుగ జరుపుకోవడం చాల సంతోషంగా ఉందని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు మౌలా లిలో ఘనంగా నిర్వహించారు. హెూలీ పండుగ పురస్కరించుకొని కార్పొరే టర్ కుటుంబీకులు,డివిజన్ బీజేపీ నాయకులు, స్థానికులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా 'హ్యాపీ హెూలీ' అంటూ కేరింతలు కొడుతూ ఒకరికొకరు రంగులు పూసుకు ని 'హెూలీ' సంబురాలను ఆనందంగా, సంప్రదాయ బద్ధంగా జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిం ది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వసంత రుతువు ఆగమ నానికి నాంది పలికే గొప్ప పండుగ 'హెూలీ' అని అభివర్ణించారు. ఈ హెూలీ పండుగ మీరు చల్లుకునే రంగులు మాదరిగానే మీ జీవితాన్ని ఆనందమయం కావాలని, జీవితమంతా సుఖ సంతోషాలతో గడపాలని కోరుకుంటూ హిందూ బంధువులం దరికి ఆమె 'హెూలీ' శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ ప్రజలందరూ ఎల్లవేళలా ఆనందంగా ఉండాలని ఆమె ఆకాంక్షిం చారు. ప్రజలంతా కుల మత, పేద ధనిక అనే బేధాభిప్రాయాలు లేకుం డా సంప్రదాయబద్ధంగా 'హెూలీ' సంబరాలు జరు పుకోవడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్, నాయకులు వెంకటేష్, జై శ్రీ రాం కిరణ్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సురేష్ మహారాజ్ జన్మదిన వేడుకలు



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి25: జోగులమ్మ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం బొంకూర్ గ్రామానికి చెందిన,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సురేష్ మహారాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకను కర్నూల్ పట్టణంలోని తన కార్యాలయంలో జరుపుకున్నారు. జన్మదిన వేడుకల్లో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ మాట్లాడుతూ, సురేష్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. అదేవిధంగా న్యాయవాది సుబ్బయ్య మాట్లాడుతూ,మహారాజ్ ఎంతో విశ్వసపాత్రుడు, జ్ఞానవంతుడు ఎల్లవేళలా తమకు తోడు ఉండే వారు అని కొనియాడారు. కార్యక్ర మానికి దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర సభ్యులు కురుమన్న,కేజే దాని యేలు, జయన్న, అరున్, న్యాయవాది సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నీ విజేత చంద్రశేఖర్ నగర్

## -యం వెంకటేష్ నాయక్ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు



మానవపాడు, (ప్రజాజ్యోతి) మార్చి 25. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని.. హెూలీ పండుగ సందర్భంగా చంద్రశేఖర్ నగర్ గ్రామంలో వెంకటేష్ నాయక్ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించడం జరిగిందని మేనేజ్మెంట్ నిర్వాహకుడు యం వెంకటేష్ నాయక్ సోమవారం తెలిపారు.. ఈ సందర్భంగా వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ.. ఇందులో గెలుపొందిన మొదటి బహుమతి విజేత చంద్రశేఖర్ నగర్ టీమ్ కు దాతలు పత్తి వ్యాపారస్తులు నాగరాజు, మహేష్, ఈరన్న, రూ 15,016/- నగదును టీమ్ సభ్యులకు అందజేశారు. మరియు రెండవ బహుమతి కర్నూలు జిల్లా ఈ తాండ్రపాడు టీం సభ్యులకు దాతలు సంజీవ నాయుడు, నాగ శేషన్న, రూ 8,016/- టీం సభ్యులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా మూడవ బహు మతి జిల్లా అనంతపూర్ టీం సభ్యులకు అగ్రికల్చర్ ఏఈఓ పరమేష్ రూ 5016/- నగదును అందజేయడం జరిగిందని తెలి పారు. ఈ క్రీడా పోటీలకు హాజరైన ప్రతి క్రీడాకారునికి మరియు తదితరులకు వెంకటేష్ నాయుడు అన్నదాత కార్యక్రమం నిర్వహించారు తెలిపారు. క్రీడలు అనేవి యువ కులకు మానసిక ఒత్తిడిని దూరం చేసి శారీరకంగా దృఢంగా ఉండుటకు తోడ్పడతాయన్నారు. గ్రామంలో వేసవి క్రీడలను నిర్వహించి యువకులను ఉత్తేజ పరచాలని కోరారు. యువత సెల్ఫోన్లకు దూరంగా ఉండి ప్రతి ఒక్కరు శారీరకంగా మానసికంగా దోహదపడే క్రీడలను ఆడాలని దాతలు యువకులను కోరారు. కార్యక్రమంలో సూర్య, గ్రామస్తులుఆయాగ్రామాలక్రీడాకారులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఈటెల రాజేందర్‌ను గెలిపించి ప్రధాని మోడీకి కానుకగా ఇవ్వాలి



మల్కాజిగిరి, మార్చి 25, (ప్రజాజ్యోతి): రాబోయే లోక్ సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజక వర్గం బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని రాష్ట్ర బిజెపి మీడియా కన్వీనర్ కప్పర ప్రసాదరావు, రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు కే. సుధాకర్ కోరారు. మల్కాజిగిరి పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడు తూ.. తెలంగాణ ఉద్యమ నేతగా రాష్ట్ర మంత్రిగా ఈటెల రాజేందర్ పని చేశారని తెలిపారు. ఆయన పని తనాన్ని గుర్తించి ఈ ఎన్నికల్లో ఆయనను ఎంపీగా గెలిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సూచించారు. దేశ ప్రజల తో పాటు ప్రపంచ దేశాలు ప్రధాని మోడీ కీర్తిని కొని యాడుతున్నాయన్నారు. మోడీ పదేళ్ల పాలనలో మనకు అభివృద్ధి కనిపి స్తుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ మోడీకి మద్దతు పలికి మళ్ళీ ఆయననే ప్రధానిని చేయాలని భావిస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో ఈటెల రాజేంద ర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు పిలు పునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ జర్నలి స్ట్ బి.భిక్షపతి తదితరు లు పాల్గొన్నారు.

# ఘనంగా హెూలీ సంబరాలు..



ప్రజా జ్యోతి మార్చి 25....

ఆత్మకూర్ అమరచింత మండలాల పరిధిలోని నవవసంతానికి స్వాగతం సప్త వలన శోభిత ఉప్పెంగి ఆనంద హెూలీ అమరచింత ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నందిమల్ల కృష్ణం పల్లె నందిమల్ల ఎక్స్ రోడ్డు ఈర్లదిన్నె చంద్ర గట్టు మస్తిపురం సోమవారం హెూలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు పిల్లలు పెద్దలు మహిళలు ప్రత్యేకంగా హెూలీ రంగోలి కేరింతలతో ఆనందంలో సంతోషాన్ని పంచుకున్నారు హెూలీ సంప్రదాయాలకు ప్రతీక ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ ఘనంగా నిర్వ హించారు యువతి యువకులు రంగులు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఆనందంలో పరస్పరంలో పంచుకున్నారు అంబరా నంటాయి పండుగను ఎంతో వైభవంగా కుల మతాలకతీతంగా ఘనంగా పండుగను వైభవంగా రంగుల పండుగ హెూలీ యువతీ యువకులు ఘనంగా జరుపుకున్నారు

# వాడవాడలా హెూలీ సంబరాలు



మల్కాజిగిరి, మార్చి 25, (ప్రజాజ్యోతి): మల్కాజిగిరిలో సోమవారం హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, యువకులు కేరింతలు కొడుతూ ఒకరికొకరు రంగులు చల్లు కున్నారు. రంగునీళ్లల్లో చిన్నారులు తడిసి ముద్దయ్యారు. పెద్దలు, యువకులు రంగులు అద్దుకుని పండ గ శుభాకాంక్షలు తెలుపుకు హాలతో జరుపుకు న్నారు. అలాగే మల్కా జిగిరి, గౌతమ్ నగర్ ,ఆనంద్ బాగ్ ,నేరేడ్ మెట్ డివిజన్ లలోని పలు కాలనీలు, బస్తీలలో చిన్నారులు, న్నారు. దివ్యాంగుల సమాఖ్య మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎ న్ . వి న య్ ం ఆధ్వర్యంలో దివ్యాంగులు హెూలీ సంబరాలను ఆనందోత్సా యువకులు, తమ స్నేహితులతో కలిసి రంగులు చల్లుకుని ఉత్సహంగా గడిపారు. మహిళలు, చిన్నపిల్లలు రంగులతో తడిసి ముద్ద గా మారారు. హెూలీ సంబరాలలో పలువురు ప్రజా ప్రతినిధులు కూడ పాల్గొని సంబరంగా జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా కనిపించింది.



# కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా హెూలీ సంబరాలు



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 25 (ప్రజాజ్యోతి) : హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని స్థానిక మారుతి నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీవీ9 వెంకటేష్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఒకరికి ఒకరు రంగులు అంటించుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీవీ9 వెంకటేష్ మాట్లాడుతూ చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు రంగులు పూసుకుని ఎంతో ఆనందంగా ఈ హెూలీ పండుగను జరుపుకుంటున్నారు. ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశమని అన్నారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కూడా సేంద్రియ రంగులతో హెూలీ జరుపుకో వడం జరిగింది. హెూలీ పండుగ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి హెూలీ ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. హెూలీ సంబరాలలో మారుతి నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్యాట వెంకటేష్,కురుమయ్య,నరసింహ, వెంకటేష్, నాగరాజు, నర్సింలు, ఆనంద్, రవి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ సంబరాలలో మునిగితేలిన చిన్నారులు

కల్వకుర్తి మార్చి 25 ప్రజా జ్యోతి



కల్వకుర్తి మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో హెూలీ సంబరాలు ఘనంగా జరిపారు సోమవారం 9వ వార్డులో చిన్నారులు హెూలీ కేరింతలతో చిన్న పెద్ద తేడా లేకుండా కలసికట్టుగా రంగులు పూసుకొని హెూలీ సంబరాలు జరుపుకున్నారు గ్రామంలోని యువకులు పెద్దలు పెద్ద ఎత్తున హెూలీ సంబరాలు జరుపుకున్నారు.

### ఆత్మకూర్ అమరచింత మండలంలో

# పూర్తయిన చెరుకు కోతలు

## కోతలకు సహకరించిన కృష్ణవేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసిన ఉమ్మడి జిల్లా చెరుకు రైతు సంఘం అధ్యక్షులు కే రాజన్న



ప్రజా జ్యోతి ఆత్మకూరు మార్చి 25 ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం 2024 సీజన్ కు గాను కృష్ణవేణి పరిశ్రమ పరిధిలోని చెరుకు పంటను పండించిన రైతులకు సంబంధించిన చెరుకు కోతలు సోమవారం నాటికి పూర్తయ్యాయని ఈ సీజన్లో పరిశ్రమ పరిధిలోని దాదాపు 2.98 లక్షల టన్నులు చెరుకు కోత లు జరిగాయి అని ఉమ్మడి జిల్లా చెరుకు రైతు సంఘం అధ్యక్షులు కే రాజన్న తెలిపారు పరిశ్రమ పరిధిలోని ఆత్మకూర్ నార్త్ జోన్ లో అమరచింత నర్వ ఆత్మకూర్ మక్తల్ పెబ్బేర్ నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ డివిజన్లలో మరియు శాంతినగర్ సౌత్ జోన్ లో ఎర్రవల్లి గద్వాల ఐజ శాంతినగర్ ఇటిక్యాల అలంపూర్ కర్నూల్ నందికొట్కూరు డివిజన్ లో ఉండగా నీటి పరిధిలో 8వేల ఎకరాలలో రైతులు చెరుకు పంటను పండించారని తెలి పారు. ఈ చెరుకు కోతలను పూర్తిచేసి మిగిల్చకుండా పరిశ్రమకు పంపిం చి ఎటువంటి ఇబ్బంది కలగకుండా కోతలు పూర్తి చేయించిన కృష్ణవేణి యాజమా న్యానికి కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్ పరిశ్రమ అధికారులు ఏరియా మేనేజర్లు ఫీల్డ్ మేలు ఎర్రగొండపాలెం మహా రాష్ట్ర నల్లగొండ లేబర్ గంటలకు కోతల మిషన్లు యాజమాన్యాలకు సహకరించిన రైతుల oదరికీ కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ తరఫున కృష్ణవేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు

# అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు

వెంకటాపురం మార్చి 25 (ప్రజాజ్యోతి)

ములుగు జిల్లా వెంకటాపురం మండలం సోమవారం చేయూత స్వచంద సేవా సంస్థ అధ్వర్యంలో వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా చేయూత ఫౌండేషన్ కార్యాలయం దగ్గర అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి. కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ చేసే కార్యక్రమం ఎంతో గొప్పవని ముమ్మందు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఎప్పుడూ తమ సహాయ సహకారాలు ఉంటాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిడెం. శివ,మన్యం. సునీల్ చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం. సాయి ప్రకాష్ ,చిడెం. సాయి తేజ,ముత్తినేని. భాస్కరరావు,సాయిమెస్ ప్రొప్రైటర్ రంజిత్,శశి కుమార్, అనపర్తి. సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన జడ్పీటీసీ పులి



టేకుమట్ల మార్చి 25 ప్రజాజ్యోతి న్యూస్ మండలంలోని ఎంపెడు గ్రామ వాస్తవ్యులు కూర శ్రీరామ్ రెడ్డి మనువడి దొతి ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వది ంచి శుభాకాంక్షలు తెలియజేసీన జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య గౌడ్, కూర రాజిరెడ్డి,సుర కుమార్, రామారావు స్థానిక మండల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం



టేకుమట్ల మార్చి 25 ప్రజాజ్యోతి న్యూస్ మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆదివారం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని రాత్రి 8.00 గంటలకు అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణంలో జరిగింది భక్తులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు .బ్రహ్మోత్స వాల్లో భాగంగా సోమవారం సాయంత్రం శ్రీ పుష్ప యాగం, ద్వాదశారాదన, సప్త వర్ణాలు, శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారు రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపు దేశానికి అవసరం

* ఫైండ్ల శ్రీనివాస్ బీజేపీ వోబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 25(ప్రజాజ్యోతి ):** బీజేపీ గెలుపు భారత దేశానికి అవసరమని, మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా భాద్యతలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీజేపీ మహబూబాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఫైండ్ల శ్రీనివాస్ అన్నారు. ఓబీసీ జిల్లా అధ్యక్షుడి హోదాలో తొలిసారిగా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ నాయ కత్వంలో పది సంవత్సరాల కాలంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. పనిచేసే కార్యకర్తలను బీజేపీ తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. గ్రామగ్రామాన బీజేపీ పతాకాలపై ప్రజలకువివరిం చాలి అన్నారు ఈ సమావేశం లో వివిధ మండల అధ్యక్షులను ఎన్ను కోవడం జరిగింది వారు 1)మహబూబాబాద్ గోగుల దేవేందర్ 2)కేస ముద్రం ముత్యం ఉమేష్ 3)నెల్లికుదురు బొమ్మరాజు యాకన్నా 4)ఇనుగుర్తి తుమ్మనపల్లి పూర్ణాచారి 5)డోర్నకల్ ఊడ్గుల శ్రీనివాస్ 6)సిరోలు వగ్రీ యాకయ్య 7)మరిపెడ సొంటి రజినీకాంత్ 8)నర్సింహులపేట జక్కి సాయి 9)కురవి తాడబోయిన నాగరాజు 10)గార్ల యం గాల బుచ్చిబాబు 11)తొర్రూర్ గుండా సురేష్ 12)గంగారాం సిద్దోజు ప్రకాష్ 13)మహబూబాబాద్ పట్టణం బొడ్డుపెల్లి యాకన్నా 14)డో ర్నకల్ పట్టణం రెడ్డబోయిన భద్రం 15)చిన్నగూడూర్ నాగులపాటి శివయ్య 16)కొత్తగూడ మామిడి యాకన్నా ఓబీసీమహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శులు చింతల శివకృష్ణ గంధసిరి మధు ఉపా ధ్యక్షులు గట్టు రాంబాబు రంగాపురం బిక్షపతి సంపంగి జంపాయ్య కార్యదర్శిలు దుబాకుల అశోక్ పూజారి రవి యాళ్లకి వీరేందర్ కొణతం వెంకటేష్ ను ఎన్నుకోవడం జరిగింది అని ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఫైండ్ల శ్రీనివాస్ తెలిపారు అవగాహన కల్పించేందుకు పార్టీ శ్రేణులు పనిచేయాలని కోరారు.

# హోలీ సంబరాలలో స్నేహమాండలి సభ్యులు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 25(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ పట్టణం లోని జర్నలిస్ట్ కాలినిలో స్నేహమాండలి ట్రష్టు అధ్యక్షులు చిట్టీమల్ల శ్రీను ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో హోలీ సంబరాలు మునిగితేలారు.ఈ సందర్భగ చిట్టీమల్ల శ్రీను మాట్లాడుతూ జీవితంలో హోలీ పండుగ అనేది కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగ అన్నారు. హోలీ పండుగ రోజున అంగరంగ వైభవంగా ఆనందాలతో పిల్ల పాపలతో ఇంద్రధనస్సు వలె జీవితలలో సంతోషాలు నింపాలని ఆ భగవంతున్ని వేడుకుంటు సంతోషంగా మిత్రులతో జరుపుకున్నాం అన్నారు. మరోసారి ఈ విధంగానే హోలీ పండుగ జరుపుకునే భాగ్యం ఆ దేవుని ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రష్టు గౌరవ అధ్యక్షులు గుగులోతు మోతిలాల్ ఉపాధ్యక్షులు అలవాలా వెంకన్న దేశగాని వెంకన్న ట్రష్టు ప్రధాన కార్యదర్శి నూకల శ్రీను బుద్ధా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో హోలీ వేడుకలు



**మల్హార్, ప్రజా జ్యోతి ,మార్చి 26:** మండల కేంద్రమైన తాడిచర్లతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలలో మండల స్థాయి అధికారులు, రాజకీయ నాయకులు చిన్న పెద్ద అందరూ రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# హోలీ సంబరాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఎల్కతుర్తి, మార్చి 25( ప్రజా జ్యోతి ):**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హోలీ సంబరాలు మునిగితేలారు.ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మాట్లాడుతూ జీవితంలో హోలీ పండుగ అనేది కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగ అన్నారు. హోలీ పండుగ రోజున అంగరంగ వైభవంగా ఆనందాలతో పిల్ల పాపలతో ఇంద్రధనస్సు వలె జీవితలలో సంతోషాలు నింపాలని ఆ భగవంతున్ని వేడుకుంటు సంతోషంగా మిత్రులతో జరుపుకున్నాం అన్నారు. మరోసారి ఈ విధంగానే హోలీ పండుగ జరుపుకునే భాగ్యం ఆ దేవుని ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నీలం అనిల్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రత్నాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు గోడిశాల నరేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్, అంబాల స్వామి, చల్లా మల్లికార్జున్, చల్లూరి వేణు, కొమ్మిడి శ్రావణ్ రెడ్డి, ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్, రాజు, వేణు, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



# పెరిగిన ఉష్ణోగ్రతలు కానరాని మానేరు

* తగ్గిన భూగర్భ జలాలు కష్టాల్లో పరివాహ ప్రాంత రైతులు.
* మానేరు.. లేదు చుక్క నీరు



**మలహర్ ,ప్రజా జ్యోతి ,మార్చి 26:** వేసవి ఆరంభంలోనే ఎండలు దంచి కొడుతుండడంతో మానేరు నది ఏడారిని తలపిస్తుంది. భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల సరిహద్దులోని ఖమ్మంపల్లి, పీవీనగర్ వద్ద మానేరులో చుక్క నీరు కానరావడం లేదు. ఎటూ చూసిన ఎడారి మాదిరి ఇసుకే తప్ప నీటి ఆనవాల్ల జాడేలేదు. గత ఏడాది మానేరు నదిలో ఏప్రిల్ వరకు కొద్దో గొప్పో నీటి ప్రవాహం సాగగా ,ఈ ఏడాది ఫిబ్రవరి చివరి వారంలోనే మానేరులో నీటి ప్రవాహం పూర్తిగ ఆగిపోయినట్లు రైతులు తెలుపుతున్నారు. గత పదేండ్ల కాలంలో ఏనాడు ఇలాంటి పరిస్థితి మానేరు నదిలో ఏర్పడలేదని, రానున్న కాలంలో నీటి ఎద్దడి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పలువురు రైతులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే మానేరు పరివాహక ప్రాంతంలోని బోర్లు ఎత్తిపోయే దశకు చేరుకున్నాయని, పంట పండే వరకు నమ్మకం లేదని రైతులు తెలుపుతున్నారు. మానేరు ఎనుబై ఫీట్ల వరకు వేసిన ఫిల్టర్ల బోర్ల నుంచి మాత్రమే నీరు వస్తుందని యాభై ఫీట్ల లోతు వేసిన ఫిల్టర్ల నుంచి నీరు రాని పరిస్థితి నెలకొంది. ఎండలు దంచి కొడుతుండటంతో భూగర్భ జలాలు ఇంకి పోయి గ్రామాల్లో కూడ నీటి కష్టాలు తప్పేలా లేవని స్పష్టంగా అర్థవుతుంది. కావున జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు నీటి కష్టాలు రాకుండా చూడాలని స్థానిక రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# నేటి నుండి శ్రీ నాగులమ్మతల్లి సుంకు పండగ



**మంగపేట,మార్చి25(ప్రజా జ్యోతి):** మంగపేట మండలం వాగొడ్డు గూడెం పంచాయతీ పరిధి లో గల లక్ష్మీనర్సాపూర్ (రాజుపేట) గ్రామం లో వెలిసిన నాగులమ్మ అమ్మవారికి ఆదివాసీ సంప్రదాయ బద్దంగా "సుంకు పండగ" ను మార్చి26 నుండి మార్చి 29 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు,ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ తెలిపారు.ప్రతీ యేట పాల్గుణ శుద్ధ పౌర్ణమి ఉన్న వారం లో మహా జాతర , సుంకు పండగ లను ప్రతి రెండేళ్ల కో సారి జరుపుకోవడం ఆనవాయితీగా వొస్తుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 26 మంగళవారం మండే మెలుగుట పూజలతో ప్రారంభవుతుందని,మార్చి 27 బుధవారం అమ్మవారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని,అదేవిధంగా మార్చి 28 గురువారం గోదావరి పుణ్యస్నానాలు ,అదే రోజు రాత్రి 11.45 గంటలకు సుంకు పండగ నిర్వహించి,అమ్మవారి ఏల్పుల యొక్క డాలు గుడ్డ చరిత్ర ను కోయ పూజారుల చే ఆర్తి బిడ్డల డోలు వాయిద్యాల నడుమవివరించడం జరుగుతుందని ,శుక్రవారం అమ్మవారి ఊరేగింపు తో సుంకు పండగ ఉత్సవం ముగుసుతుందని తెలిపారు.ఈ పూజా కార్యక్రమాలు ఆద్యంతం ఆదివాసీ పూజారులు,వడ్డెలు సమక్షంలో జరుగుతుందని,సుంకు పండగ కు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

# బొడ్రాయి జీవ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం



**గార్ల,మార్చి 25(ప్రజా జ్యోతి):** గార్ల మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఈనెల25నుండి 27వ తారీకు వరకు నిర్వహించే శీతల పరమేశ్వరి బొడ్రాయి ,ముత్యాలమ్మ తల్లి ఆంజనేయ స్వామి, శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి, జీవద్వజ స్తంభ ప్రతిష్టాప మహోత్సవం దేవస్థానం కమిటీ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం విగ్రహాల ఊరేగింపు శోభయాత్ర పూజ అగ్ని ప్రతిష్ట హోమాములు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈనెల25 నుండి 27వ తారీకు వరకు గ్రామంలో పూజా కార్యక్రమాలు హోమాలు బ్రహ్మశ్రీ వేద పండితులు చల్లా శ్రీరామ శాస్త్రి ఆధ్వర్యంలో రుత్వికులు వేద మంత్రోచ్చారణల మధ్య బొడ్రాయి నాభి షీల ప్రతిష్ట గ్రామంలోని ఆంజనేయ స్వామి తిరుపతమ్మ ముత్యాలమ్మ ఆలయాలలో జీవద్వజ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించనున్నారు ఇందులో భాగంగా విగ్నేశ్వర పూజ, గ్రామ బలిహరణ, జలాధివాసం నీటి అభిషేకం, మహిళలచే సామూహిక కుంకుమార్చన, ధాన్యాధివాసం, పుష్పాదివాసం శయ్యాధి వాసం నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం వివిధ దేవత ఆలయాలలో జీవద్వజ స్తంభం ప్రతిష్ట కార్యక్రమాలతో పాటు పూర్ణాహుతి ప్రతిష్టాపన కార్యక్రమాలు గోపాలపురం దేవస్థానం కమిటీ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నారు గ్రామంలోని వివిధ ఆలయాలలో పూర్వకల ఉట్టిపడేలా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని గ్రామస్తులు కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలి



**టేకుమట్ల మార్చ్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ కళా వేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజవెల్లి ప్రతాప్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు కొండ్ర కుమార్ కళాకారుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కళాకారుల పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. తెలంగాణ రావడానికి గోసి గొంగడి వేసి కాలికి గజ్జను కట్టి ఊరు ఊరుకు పోయి పారూ పాటలు పాడి తెలంగాణ రాష్ట్రం రావడానికి ఎంతో కష్టపడడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 550 మందికి కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకోవడం. మిగతా కళాకారులను పట్టించుకోకపోవడంతో వారి కుటుంబాలు దీనావస్థలో ఉన్నాయి ఫ్రీడమ్ ఫైటర్స్‌కి ఏ విధమైనటువంటి సదుపాయాలు కల్పిస్తున్నారో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడినటువంటి కళాకారులకు ప్రతి ఒక్కరికి జిల్లా ఎడ్కోటర్స్ లో 200 గజాల జాగా 50 సంవత్సరాలు దాటినటువంటి కళాకారులకు 10000 రూపాయల పింఛను కళాకారుడు చనిపోతే ఆ కుటుంబానికి 10 లక్షలరూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి.

ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు జాబులు ఇచ్చి ఉపాధి చూపించగలరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, ఉపాధ్యక్షులు దొగ్గేల దేవేందర్ .దేవునూరి వేణు. కార్యదర్శి సెగ్గం శ్రావణ్, సహాయకార్యదర్శి శ్రీపతి రాము, కోశాధికారి సరిగొమ్ముల సతీష్, ప్రచార కార్యదర్శి కల్లెపల్లి సతీష్, నియోజక వర్గ ఇంచార్జి ఇనుగాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లగూబ పుస్తకావిష్కరణ



**శాయంపేట మార్చి 25 ప్రజా జ్యోతి :** హన్మకొండ జిల్లా శాయంపేట మండలం, పత్తిపాక గ్రామంలో గుడ్లగూబ పుస్తక ఆవిష్కరణ జరిగింది.చెల్పూరి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన తన తండ్రి అయిన చెల్పూరి మొగిలి రాసిన గుడ్లగూబ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పుస్తకావిష్కర్తగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ బహుజన విద్యార్థి నాయకులు డాక్టర్ నలిగంటి శరత్ చమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఈ గుడ్లగూబ పుస్తకము చదివి తీరాలి అన్నారు. ఈ గుడ్లగూబ పుస్తకం బహుజన సాహిత్యానికి ఒక చైతన్య వారధిగా నిలుస్తుంది అన్నారు. సమాజంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాల పట్ల చాలా స్పష్టమైన అవగాహనతో విశ్లేషించి రాసినదే ఈ గుడ్లగూబ పుస్తకం అన్నారు.

ప్రముఖ న్యాయవాది, అబేడ్కరీస్ట్, బహుజన మేధావి బండి మొగిలి మాట్లాడుతూ ప్రజాస్వామ్య మానవతా విలువలను, సామాజిక అసమానతలను పారదోలే చైతన్య ధివిటి మొగిలి రాసిన ఈ గుడ్లగూబ పుస్తకం అన్నారు. ప్రతీ మనిషిలో ఏదో ఒక నైపుణ్యం ఉంటుంది అది స్థాయికి, కులానికి, రంగుకు, సంబంధం లేనిది తమలో ఉన్న గొప్ప కళని గుర్తించి బైటికి తీసుకురావడం సమాజ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరం అన్నారు.

పుస్తక సమీక్షకులు డాక్టర్ కట్కూరి మహేందర్ మాట్లాడుతూ గుడ్లగూబ పుస్తకం ఏ ఒక్క వాదానికి పరిమితమైనది కాదు సకల భావోద్వేగాల సమ్మేళనం, కాలాతీతమైన పుస్తకం ఇది అన్నారు. ఈ పుస్తకంలోని అంశాలు కరోన సంక్షోభిత సమయంలోని, రైతుల కష్టాలు, పల్లె ప్రకృతి అందాలు, రైతు కూలీలు, ఇలా అనేక అంశాలను తీసుకొని చాలా అద్భుతమైన బాషా సౌందర్యంతో రాసినదే ఈ గుడ్లగూబ పుస్తకము అన్నారు. జన నిర్ణయం దినపత్రిక ఎడిటర్ దామెర రాజేందర్ మాట్లాడుతూ గుడ్లగూబ పుస్తకం రాయడం అభినందనియం, నేటి సమాజానికి ఆస్తులు, పాస్తులే కాదు మనిషిలోని కలలు కూడా ఒక గొప్ప వారసత్వ ఆస్తిగా భావించాలి. సమాజంలో గాని కుటుంబంలో గాని మనుషులు బ్రతికున్నప్పుడే వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి సరైన సమయంలో గుర్తింపు ఇవ్వాలి. సాటి మనిషికి తోడుండాలి అన్నారు. అలా ఉన్నప్పుడు మాత్రమే మానవత్వపు వారసత్వ సమాజం జీవంతో ఉంటుంది అన్నారు. ఐరబోయిన భిక్షపతి మాట్లాడుతూ గుడ్లగూబ పుస్తకం చూసే దృష్టికోణాన్ని బట్టి పుస్తకం కనిలిస్తుంది. మనిషి దృష్టిలోనే తమ తత్వం దాగి ఉంది అన్నారు. మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ పత్తిపాక గ్రామానికి గర్వకారణం ఇలాంటి పుస్తకాలు రాసే వారసత్వం ఉన్న ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలిపారు. చెల్పూరి మొగిలి కవిగా సమాజానికి ఇంకా గొప్పగా తమ సేవలు అందించాలని అన్నారు.

కందకట్ల గణేష్ మిత్రులు మాట్లాడుతూ మొగిలి బాల్య దశ నుండే సాహిత్య మెలుకువలు ఉన్న, మంచి కవి, చిత్రకారులు అని కొనియాడారు. అదే విధానంగా ఈ కార్యక్రమంలో ద్రావిడ కళా సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షులు, రామంచ భరత్, తమ గళం విప్పి పాటలతో యావత్ ప్రజానీకాన్ని చైతన్య పరిచారు.

ప్రజా వాగ్గేయ కారులు యో చన మాట్లాడుతూ మనిషిలోని కళలను గుర్తించి సమాజంలో మంచి గుర్తింపు, ప్రోత్సాహం, ఆర్థిక పరమైన సహకారం లేకపోవడం వల్ల ఎంతో మంది వెలుగులోకి రావడం లేదు. అన్నారు. కవి మొగిలి అభినందలు తెలిపారు. హైదర్ మాట్లా డుతూ మొగిలి బాల్యంలో ఎన్నో కష్టాలు, నష్టాలు ఎదుర్కొని ఉన్నతమైన భావాలతో కూడిన పుస్తకం రాయడం అభినంద నీయం అన్నారు. మాతృక టీవీ సి ఈ ఓ లారా రాజు, పల్లెబోయిన సుధాకర్, ఆవునూరి విరాట్, సుమన్, పవన్న, గుర్రం రమేష్, నకిరబోయిన రాము, ప్రకాష్, వీరగాని భాస్కర్, మంద నరేష్, మంద శ్రీకాంత్, కళ్లెపెల్లి ప్రశాంత్, అమృత రాజు, అనిల్, కాకతీయ యూనివర్సిటీ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, పత్తిపాక గ్రామ కుల సంఘాల పెద్దలు, యువత, మహిళలు, కుటుంబ సభ్యులు, గుడ్లగూబ పుస్తక రచయిత కవి చెల్పూరి మొగిలికి అభినందనలు తెలిపి కార్యక్రమాన్ని విజవంతం చేశారు.



# నయనానందకరం స్వామివారి కళ్యాణ మహోత్సవం

**వెంకటాపురం మార్చి 25 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా మంగళ వాయిద్యాల నడుమ వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఆలయ కమిటీ ధర్మకర్త ఎస్ ఆర్ ఆర్ రంగరాజు, దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో వేలమంది భక్తులు వీక్షించగా కళ్యాణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం హోలీ పండుగ రోజు శ్రీ పద్మావతి అలివేలు మంగ వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవాన్ని జరిపించడం ఆనవాయితీ. భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు దంపతులు స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తుల మధ్యలో కూర్చొని స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాల నుండే కాక మండల కేంద్రానికి అతి దగ్గరగా ఉన్న చతిస్గడ్ రాష్ట్రం నుండి కూడా భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని మహోత్సవాన్ని చూసి మురిసిపోయారు.కళ్యాణం సందర్భంగా ఆలయ కమిటీ వారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.వెంకటాపురం పోలీసులు సీఐ బండారి. కుమార్,ఎస్సై ఆర్ అశోక్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

# రంగుల్లో మునిగిన యువత

* ఘనంగా ముగిసిన హోలీ వేడుకలు



**మహాముత్తారం,మార్చి 25.(ప్రజాజ్యోతి):** హోలీ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మండలంలోని యువత రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు మహిలు ప్రజలు ఒక్కరికీ ఒకరు శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు.

# హోలీ వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ ధర్మన్న

**మొగుళ్లపల్లి మార్చి 26(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాల్లో మునిగి తేలారు. మండల కేంద్రంలో చిన్నారులతో కలిసి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోలీని జరుపుకుంటారని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవునూరి కుమార్, చెక్క శ్రీధర్, గుడిమల్ల రమేష్, చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని పలు గ్రామాలల్లో బూత్ కమిటీల వెర్ఫికేషన్

**బిజెపి మండల అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి**

**ఎల్కతుర్తి, మార్చి 25 (ప్రజా జ్యోతి):**భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని ఎల్కతుర్తి, కేశవపూర్, తిమ్మాపూర్, గుంటూరుపల్లి, ఆరెపల్లి గ్రామాలల్లో బూత్ కమిటీ ల వెర్ఫికేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని బిజెపి మండల అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బండి సంజయ్ ని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా అన్ని గ్రామాల బూత్ కమిటీలు కలిసి కట్టుగా పని చేయాలని బూత్ కమిటీల సభ్యులకు సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఏర్రగొల్ల రాజు, పెరుగు మధు, నాంపల్లి అశోక్, అల్లి కుమార్, అంచనగిరి వెంకట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మణికంఠ స్టోర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

కోదాడ టౌన్ మార్చి 25 ( ప్రజా జ్యోతి)
కోదాడ పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న శ్రీ మణికంఠ స్టోర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ప్రమీల రమేష్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని



ప్రారంభించారు. అదేవిధంగా కోదాడ టౌన్ ఎస్సై శ్రీకాంత్ గౌడ్, కానిస్టేబుల్ హుస్సేన్ గౌడ్, అయ్యప్ప స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ మణికంఠ స్టోర్ ప్రోపరేటర్ అరవపల్లి మనీ నాగేందర్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నానని తెలియజేశారు. ఉదయం నుండి అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు. సుమారు 1500 మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలియజేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అరవపల్లి సత్యనారాయణ, జగిని ప్రసాద్, మహాలక్ష్మియ గురు స్వాములు, అయ్యప్ప స్వామి అర్చకులు వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం

- **తొగర్రాయి లో వేడుకగా శ్రీ సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం**
- **కళ్యాణం తిలకించి తరించిపోయిన భక్త జనం**
- **ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు**

కోదాడ టౌన్ మార్చి 25 ( ప్రజా జ్యోతి)
కోదాడ మండల పరిధిలోని తొగరాయిలో శ్రీ సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణం సోమవారం అశేష



భక్తజన సందోహంలో వేదం పండితులు శాస్త్ర యుక్తంగా ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పాతకాలం నుండి దేవత ఆహ్వానం మండల పూజలు హోమాలు, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. స్వామివారి అనుగ్రహంతో సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని పురోహితులు పేర్కొన్నారు కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా ఘనంగా ఏర్పాట్లు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ యాదా వేంకటేశ్వర్లు, ధర్మకర్తలు యాదా రమేష్, శ్రీనివాసరావు, నరసింహారావు, సురేష్ దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, హనుమంతరావు, సింగరయ్య, ఏడుకొండలు, వీరబాబు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన మహిళ మృతి

**వ్యవసాయ బావిలో లభ్యమైన పిచ్చమ్మ మృతదేహం**

**హత్యగా పోలీసులు అనుమానం**

నార్కట్ పల్లి మార్చి 25( ప్రజా జ్యోతి)
గత రెండు రోజులుగా కనిపించకుండా పోయిన నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం ఔరవాణి గ్రామానికి చెందిన ముప్పిడి పిచ్చమ్మ వయస్సు( 68) ఆదివారం



గ్రామంలో ని వ్యవసాయ భూమిలో శవంగా తేలింది. గ్రామస్తులు డిఎస్పి శివరామిరెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం ఈనెల 21 నుండి పిచ్చమ్మ కుటుంబ సభ్యులకు కనిపించకపోవడంతో వారు నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసును నమోదు చేశారు. అప్పటి నుండి వెతుకుతున్నామని తెలిపారు. కాగా ఆదివారము ఉదయం గ్రామ శివా లోని వ్యవసాయ బావిలో ఆమె ఎవరోతదేహం కనబడగానే వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు హుటాహుటి నా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ఒంటిమీద గాయాలన్నాయని, హత్య చేసి బావిలో పడేసి ఉండవచ్చునని ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిపారు. తథానంతరం మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. ఈ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని నార్కట్పల్లి పట్టణ ఎస్ఐ నర్ర .అంతిరెడ్డి తెలిపారు.

# కోదాడ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం.

**అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.**

**మణికంఠ భక్త బృంద%శీ% వారిచే అన్నదాన కార్యక్రమం.**

కోదాడ టౌన్ మార్చి 25 (ప్రజా జ్యోతి)
సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కోదాడ నుండి హుజూర్నగర్ వెళ్లే రోడ్డులో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా కోదాడ అయ్యప్పస్వామి వారి దేవాలయంలో మణికంఠ భక్త బృందం వారిచే ఉదయము గణపతి హోమము, స్వామివారి ప్రత్యేక అభిషేకములు , హోలీ పండుగ సందర్భంగా వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పూజ అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . దేవాలయ కార్యదర్శి చల్లా రామ్మూర్తి, ఉపాధ్యక్షులు బొలిశెట్టి



కృష్ణయ్య, డైరెక్టర్ ఈదులపురం శీను, మణికంఠ భక్త బృంద%శీ% సభ్యులు రావెళ్ల కృష్ణారావు చౌదరి, తూముల శివప్రసాద్, కందిబండ మోహన్ , మల్లెల రామయ్య, బరాడి రాము,తమ్ముడు వెంకట అవతారం, కందికొండ అజయ్, కాళ్ల నాగరాజు , కొల్లూరు మహా లక్ష్మయ్య, సైదాచారి , నవీన్, వేదాద్రి, రమేష్ , గురుస్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1500 మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి అర్చకులు వివేక్, శివాలయం అర్చకులు దివాకర్ శర్మ , అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు,మతసామరస్యానికి ప్రతీక హోలీ:రిటైర్డ్ టీచర్ చిల్లంచర్ల వెంకటేశ్వర్లు

కోదాడ టౌన్ మార్చ్ 25 ( ప్రజా జ్యోతి)
కోదాడ, పట్టణంలో:హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం కుల,మతాలకు అతీతంగా చిన్నా,పెద్ద,ఆడ,మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ హోలీ పండుగ అని రిటైర్డ్ టీచర్ చిల్లంచర్ల వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం భవాని నగర్ ముడియాల భారత రెడ్డి వీధిలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చిల్లంచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి హోలీ పండుగని చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ రంగులు చల్లుకుంటారని అన్నారు.హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలతో పాటు ఆనందాలు వెల్లివిరియాలని కోరారు.ఈ పండుగను ప్రజలు పువ్వులతో,రంగులతో ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు.ఇలా రంగులు,పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ,సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని నమ్ముతారని అన్నారు.హోలీ పండుగ సహజమైన రంగులతో జరుపుకోవాలని అన్నారు.హోలీ అనంతరం స్నానాలకు బావుల వద్దకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సురక్షితమైన ప్రాంతాలలోని స్నానాలు ఆచరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల నాగలక్ష్మి వెంకటేశ్వర్లు, చిట్లా స్ఫూర్తి శ్రీకాంత్ రెడ్డి,తాటి మానస,సీత,సఫియా,మాతంగి గగన్ తేజ్,చైతన్య రెడ్డి,భవిత్ రెడ్డి,నాగేంద్ర,తాటి సంజయ్,నవనీత్,పొనుగోటి భువనేష్,మోక్షిత్



రామ్,ధనుంజయ్,తేజశ్రీ,బూన తదితర భవానినగర్ పిల్లలు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నాంపల్లి, మార్చి,25(ప్రజా జ్యోతి):
సోమవారం మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కన్వీనర్ శ్రీను మహారాజ్



హాజరై మాట్లాడుతూ మండలంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం అధికారంలోకి రావడానికి ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతం చేయాలని కోరారు. అలాగే ధర్మ సమాజ్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గిరి మహారాజ్, మండల కన్వీనర్ సుధాకర్ మహారాజ్, కో కన్వీనర్స్ సురేష్ మహారాజ్, చిరంజీవి మహారాజ్, మండల నాయకులు నరేందర్ మహారాజ్, మోహన్ మహారాజ్, గిరిప్రసాద్ మహారాజ్, మహేష్ చారి, అనిల్ యాదవ్, రాజు మహారాజ్, రమేష్ మహారాజ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగ సందర్భంగా అక్షర కిరణం అనాధాశ్రమంలో అన్నదానం

నార్కట్ పల్లి మార్చి 25( ప్రజా జ్యోతి)
నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలానికి చెందిన మనీ ఎలక్ట్రానిక్ యజమాని యమగోని అంజలి వీర కుమార్ దంపతులు అనాథలను ఆదుకోవాలని ఉద్దేశ్యంతో మంచి మనసుతో ప్రతినెల తన యొక్క సంపాదనలో భాగంగా



ఆశ్రమంలోని మానసిక వికలాంగుల విద్యార్థులకు ఒక్క రోజు సంపాదనతో ఆశ్రమంలోని విద్యార్థుల ఆకలినుతీరుస్తున్నారు. ఆశ్రమంలోని విద్యార్థులు ఈ యొక్క వార్తను చదివి దాతలు ముందుకు రావాలని పత్రికా ముఖంగా వారు కోరుకుంటున్నారు.

# జన్మదినం సందర్భంగా నోటు పుస్తకాలు అందజేసిన బుడిగె పెంటయ్య గౌడ్

రాజపేట, మార్చి 25 (ప్రజా జ్యోతి)
రాజపేట మండలంఊ రఘునాథపురం గ్రామానికి చెందిన కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా వచ్చే విద్యా సంవత్సరానికి ప్రతి విద్యార్థికి నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయాలనే లక్ష్యంగా5000 రూపాయల విలువ గల నోట్ బుక్స్ వారికి అందజేశారు. వివేకానంద యువజనహాసంఘం అధ్యక్షులు బల్ల యాదేశ్ తెలిపారు. వారికి వివేకానంద యువజన సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. బుడిగే పెంటయ్య గౌడ్ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మరియు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వివేకానంద యువజన సంఘం తరఫున అయన కోరుకుంటున్నారు.

# పోటీ పరీక్షల ప్రత్యేకం

**శీతోష్ణస్థితి.. వాతావరణ పరిస్థితి**

నాంపల్లి,మార్చి,25(ప్రజా జ్యోతి):
వాతావరణ పరిస్థితి:వాతావరణం అంశాలైన ఉష్ణోగ్రత, పీడనం, ఆర్ద్రత, అవపాతం, పవనవేగం మొదలైన వాటిని స్వల్పకాలానికి పరిగణించినట్లయితే దానిని వాతావరణ పరిస్థితి అంటారు. తెలంగాణ శీతోష్ణస్థితి భారతదేశపు శీతోష్ణస్థితి లాగానే రుతుపవన శీతోష్ణస్థితిని కలిగి ఉంది. ఉత్తర ఆయన రేఖా మండలంలో తెలంగాణ విస్తరించి ఉన్నందున ఉష్ణ మండల ప్రాంతంలో ఉన్నదని చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతపు శీతోష్ణస్థితి ఆయనరేఖ ఋతుపవన శీతోష్ణస్థితిగా చెప్పవచ్చు. కొప్పన్ శీతోష్ణస్థితి వర్గీకరణ ప్రకారం: రాష్ట్రం ఉప శుష్క లేదా ఉష్ణ మండలం అర్ధశుష్క వాతావరణానికి చెందుతుంది.



తెలంగాణలో ఈశాన్య, నైరుతి గాలులు ప్రధానంగా వీస్తాయి. ఉష్ణోగ్రత: రాష్ట్రంలో 8 వాతావరణ కేంద్రాలు 303 జిల్లాల ఉష్ణోగ్రతలు రికార్డు చేస్తాయి.
–రాష్ట్ర సగటు అత్యధిక ఉష్ణోగ్రత 44 డిగ్రీల సెంటిగ్రేడ్ కాగా, చలికాలంలో అతి తక్కువ సగటు 15 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు నమోదు అవుతుంది.
–తెలంగాణలో అతి తక్కువ ఉష్ణోగ్రత నమోదయ్యే జిల్లా ఆదిలాబాద్.
వర్షపాతం: తెలంగాణ ప్రాంతం అర్ధశుష్క ప్రాంతం. నైరుతి రుతుపవనాల వలన జూన్ నుండి సెప్టెంబర్ మధ్యకాలంలో 80 శాతం వర్షపాతం కురుస్తుంది. మిగతా 20% వర్షపాతం ఈశాన్య రుతుపవనాల అక్టోబర్ నుంచి డిసెంబర్ కాలంలో సంభవిస్తుంది. సంవత్సరంలో వర్షం పడేది 60 రోజులు మాత్రమే. ఉరుములు, మెరుపులు రాష్ట్రంలోని మధ్య ప్రాంతం నుండి ఉత్తర దక్షిణలు పోయే కొద్ది ఎక్కువవుతాయి. రాష్ట్ర సాధారణ వర్షపాతం దక్షిణ దిశ నుండి ఉత్తర దిశ వెళ్లే కొలది పెరుగుతుంది. అధిక వర్షపాతం సంభవించే జిల్లా ములుగు కాగ, అల్ప వర్షపాతం సంబంధించిన జిల్లా గద్వాల. భారతదేశ సాధారణ వార్షిక వర్షపాతం–1083 మీ. మీ వర్షపాత విచలనం/అస్థిరత్వం: రాష్ట్రంలో అతి ఎక్కువ వర్షపాతం అస్తిత్వానికి గురయ్యే జిల్లా జోగులాంబ గద్వాల. నైరుతి రుతుపవన కాలం: జూన్ రెండో వారంలో నైరుతి రుతుపవనాలు ప్రభావం తెలంగాణలో ప్రారంభమై నెల చివరి వరకు రాష్ట్రం అంతటికి విస్తరిస్తాయి. ఈ కాలంలో సంభవించే సాధారణ వర్షపాతం 720.5 మిల్లీమీటర్లు. తిరోగమన నైరుతి రుతుపవన (ఈశాన్య రుతుపవన) కాలం: అక్టోబర్ నెల వర్షాకాలానికి శీతాకాలానికి మధ్య వారధి లాగా సంధిమాసం అని చెప్పవచ్చు. ఈ నెలలో ఈశాన్య ఋతుపవనాలు వీచడం ప్రారంభమవుతాయి. వీటినే తిరోగమన నైరుతి రుతుపవనాలు అంటారు. ఈ కాలంలో సంభవించే సాధారణ వర్షపాతం 126.1మీ.మీ. తెలంగాణలో అత్యధిక వర్షపాతం కురిసే ప్రాంతంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీలేరు బేసిన్ ప్రాంతం. శీతాకాలం (డిసెంబర్ నుంచి ఫిబ్రవరి): ఈ కాలంలో కర్ణాటక పీఠభూమికి దగ్గరగా ఉన్న హైదరాబాదు, సంగారెడ్డి, వికారాబాద్ బాగా చల్లగా ఉంటాయి. రామగుండం, సంగారెడ్డి జిల్లాలో డిసెంబర్ నెలలో కనిష్టంగా 13 డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే చలి తక్కువగా ఉంటుంది. వేసవికాలం (మార్చి నుండి మే): ఈ కాలంలో సూర్యకిరణాలు నిటారుగా పడి ఎక్కువ వేయడమే ఇస్తాయి. సగటు అత్యధిక ఉష్ణోగ్రత రామగుండంలో 34 డిగ్రీల సెంటిగ్రేట్ నుండి 46 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉంటుంది. తెలంగాణలో పగటిపూట వేడిగా ఉండి, రాత్రల్లో చల్లగా ఉంటుంది .రాత్రి, పగలు ఉష్ణోగ్రతలు చాలా తేడా ఉంటుంది. 2021 ప్రకారం ఇప్పటివరకు తెలంగాణలో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత 48.9 డిగ్రీల సెంటిగ్రేడ్. వర్షాకాలం (జూన్ నుండి సెప్టెంబర్): ఈశాన్య ఋతుపవనాలు అక్టోబర్ డిసెంబర్ మాసాలలో వర్షపాతం సంభవిస్తుంది.

–గాదేపాక రవీందర్, నాంపల్లి
9652700324

# హోలీ సంబరాలు... చిన్నారుల ఆటపాటలు

కొండమల్లేపల్లి మార్చి 25 ప్రజా జ్యోతి:
కొండ మల్లేపల్లి పట్టణంలో ప్రజలందరూ హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. వీధులలో రంగులతో నిండిపోయాయి .ప్రజలు



హోలీ పండుగ సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. జనప్రియ గార్డెన్ లో చిన్నారుల రెయిన్ డాన్స్ అందర్నీ అలరించింది.హోలీ పండుగ వేళ చిన్నా పెద్దా అంతా రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతున్నారు.సామూహికంగా వేడుకలు నిర్వహిస్తూ కొండ మల్లేపల్లి మండల ప్రజలు పండుగను ఆస్వాదించారు.

# నాంపల్లిలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

నాంపల్లి,మార్చి,25(ప్రజాజ్యోతి):
పట్టణ పరిధిలోని వీధీ, వీధిన హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. సోమవారం కులమతాలకతీతంగా చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా ఆప్యాయత, ప్రేమ, అనురాగాలతో రంగురంగులతో ప్రజలందరూ మోదుగుపూల



వంటి సహజ సిద్ధమైన రంగులతో, అసూయ, ద్వేషం అనే విభేదాలను విడిచి ప్రేమ, సంతోషాల మధ్య సహజ సిద్ధమైన రంగులతో హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

# పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి నివాసంలో హోళి సంబరాలు జరుపుకున్నా డీఎం కుంటా గ్రామస్థులు

కొండమల్లేపల్లి మార్చి 25 ప్రజా జ్యోతి:
హోలీపండుగని పురస్కరించుకుని పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు ప్రసాదించిన ఈ జీవితాన్ని పండుగలా ఆస్వాదించాలనే సందేశాన్ని హోలీ పండుగ ఇస్తుందని అన్నారు... ప్రకృతి ప్రసాదించిన రంగులే మన జీవితంలోని పలు దశలను ప్రతిబింబిస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట సంక్షేమ కాంతులు విరజిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో



యూత్ కాంగ్రెస్ దేవరకొండ అసెంబ్లీ సెక్రెటరీ యేకుల అంబేద్కర్, గ్రామస్థులు యేకుల సునీల్,అనిల్,శివ కుమార్,మాజి వార్డు సభ్యులు ఆనంద్,సుందరయ్య, వేంకటేశ్వర్లు,చంద్రమౌళి,వెంకయ్య,రాజు,కాంతయ్య ,అంతయ్య,రమేష్,అనంతరాములు,కళ్యాణ్,కిషోర్,( పభు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నడిగూడెం, మార్చి 25, ప్రజా జ్యోతి:
త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఎస్ఐ జి అజయ్ కుమార్ తెలిపారు సోమవారం మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేశారు మండలం ఖమ్మం వరంగల్ సూర్యాపేట నల్లగొండ జిల్లా సరిహద్దులకు అనుకొని ఉన్నందున ప్రతిరోజు పోలీసులతో గట్టి నిఘ పెట్టినట్లు ఎవరైనా రాత్రి వేళల్లో పగటిపూట గుంపులు గుంపులుగా గ్రామాలలో సంచరించిన వాహనాల్లో డబ్బు మాదకద్రవ్యాలు తరలించినా ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన చట్టాన్ని చేతిలోకి తీసుకున్నా ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు ఎదురు కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది సురేష్ ఉన్నారు.

# చేకూరి రాములు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నడిగూడెం, మార్చ్ 25 ,ప్రజా జ్యోతి:
మండల పరిధిలోని తెల్లబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేకూరి రాములు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మండల వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్నా శ్రీనివాస్ లు అన్నారు. సోమవారం మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో జరిగిన రాములు దశ దిశ దినకర్మలో పాల్గొని అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడ్డ కార్యకర్తలే పార్టీకి వెన్నుముకని కార్యకర్తగా రాములు పార్టీ బలోపేతానికి, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్ నలమాద వీరబాబు నాగరాజు విజయ్ ఆగస్టు శ్రీకాంత్ వంశీ శ్రీకాంత్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెూలీ సంబరాలు



**రుద్రూర్, మార్చ్ 25 (ప్రజా జ్యోతి) :** హెూలీ పండుగను పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలో సోమవారం పదవ తరగతి (1992) బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు హెూలీ పండుగనుహో గత 12 సంవత్సరాలుగా సాంప్రదాయ బద్ధంగాహోసహజమైన రంగులను వాడుతూ ఏకరూప దస్తులు ధరించి సాంప్రదాయబద్ధంగా హెూలీ పండుగను జరుపుకున్నారు. యువకులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామ ప్రజలందరూ కూడా సంప్రదాయబద్ధంగా హెూలీ పండుగను జరుపుకోవాలని, చెడు అలవాట్లను మాని గుడ్లను కొట్టే సంస్కృతిని విడనాడి, రసాయనరంగులను ఇతరత్రా చేయకుండా పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి పూర్వ విద్యార్థులు పత్తి లక్ష్మణ్, పత్తి రాము, విశ్వనాథ్ మహాజన్, కుర్లం బీమ్ రావు, మంగలి లక్ష్మణ్, తీగుళ్ల రాజా వరప్రసాద్, గెంటిల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో హెూలీ పండుగ వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట్) మార్చి 25.** బీబీపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో హెూళి పండుగ ఘనంగా నిర్వహించారు. మండలంలోని యాడారం గ్రామంలో సోమవారం హెూలీ వేడుకలు హెూలీ పండగ సందర్భంగా అంగరంగ వైభవంగా పిల్లలు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. హెూలీ పండుగ సంవత్సరానికి ఒకేసారి జరిగే పండగ కావున ఆనందోత్సవాలతో రంగురంగుల రంగులతో పిల్లలు, యువకులు, వృద్ధులు అనే తేడా లేకుండా కేరింతలతో ఉత్సాహంతో ఆనందోత్సవంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగు శ్రీనివాస్, పిడుగు భరత్, శ్రీహరి, రాము, ప్రశాంత్, దేవరాజ్, దుర్గ రాజ్, భాస్కర్, సరూప, మౌనిక, సుజాత, భాగ్య లక్ష్మి, వరలక్ష్మి, శ్రీజ, చిన్నారులు ఎంతో ఉత్సాహంతో హెూలీ జరుపుకున్నారు.

## బాన్సువాడ నియోజకవర్గం
# బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం
### - ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చి 25** జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని బాన్సువాడ బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహీరాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం మంగళవారం బాన్సువాడ పట్టణంలోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎంపీ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిగా గంప గోవర్ధన్
### - ప్రకటించిన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 25.** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు గంప గోవర్ధన్ నియమిస్తున్నట్లు రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు కేటీఆర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ తనను పార్లమెంట్ ఎన్నికల కోసం కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిగా నిలబెట్టినందుకు రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఎంపీ అభ్యర్థి కృషి కోసం తాను రాత్రి పగలు కష్టపడతానన్నారు.

# రంగులతో హెూలీ సంబరాలు



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) మార్చి 25** మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో హెూలీ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. హెూలీ పండుగ సందర్భంగా యువకులు, మహిళలు మరియు విద్యార్థులు రంగులు చల్లుకుంటూ అందరిలోనూ ఉత్సాహాన్ని నింపారు. ఈ పండగ రోజున ఒకరి మీద ఒకరు చల్లుకొనేది రంగులు కావు రంగుల లాంటి అనురాగ, ఆప్యాయతలు కలసిన పన్నీటి రంగుల జల్లులని వారు తెలిపారు. ఈ పండగ అందరినీ ఏకం చేస్తూ కుల మతాలకు అతీతంగా జరుపుకునే రంగుల పండుగ హెూలీ అని మహిళలు తెలిపారు. ఈ హెూలీ పండుగను స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో ఆనందంగా మా కష్టాలను మరిచిపోయి సోదర భావంతో జరుపుకుంటామని తెలిపారు. ఈ పండుగను తొలిసారిగా మధుర లంబాడీలతో సహా గిరిజనులు మరియు ఇతరులు సంతోషంగా జరుపుకున్నారు.



# పలు గ్రామాల్లో హెూలీ వేడుకలు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 25 :** రెంజల్ మండలంలోని తాడిబిలోలి, బాగేపల్లి, కందకుర్తి, పేపర్ మిల్ గ్రామాలలో సోమవారం హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి కామ దహన కార్యక్రమాలను నిర్వహించారు. పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని హెూలీ పండుగను కామ దహనం చేపట్టిన తర్వాత వేడుకలను జరుపుకుంటారు. తాడిబిలోలి సంప్రదాయ ఆచారం మేరకు కోలాటాలతో నిర్వహిస్తారు. ఈ వేడుకలలో తాజా మాజీ సర్పంచ్ సాయిలు, నాయకులు సాయ రెడ్డి, నరసయ్య, సురేందర్ గౌడ్, సాయిబాబాగౌడ్, లింగారెడ్డి, ఉప సర్పంచ్ యోగేష్, రమేష్, సంజీవ్, గంగరాజు, శ్రీను, ఆయా గ్రామాల పెద్దలు, యువతి,యువకులు చిన్నారులు పాల్గొన్నారు.

# డివైడర్‌ని ఢీ కొట్టి ఒకరు మృతి.. ఇద్దరి పరిస్థితి విషమం



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చ్ 25.** కామారెడ్డి నుండి కరీంనగర్ వైపు వెళుతూ మాచారెడ్డి మండల కేంద్రంలోని రోడ్డుపై ఉన్న డివైడర్ ను ఢీకొని ఒకరు మృతి ఇద్దరి విషమం వివరాల్లోకి వెళితే తన్నీరు అంకయ్యా గ్రామం మరకపురం ప్రకాశం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ ,తన్నీరు వెంకట రాంబాబు( 23) కులం బలిజ వృత్తి కూలి పని గ్రామం మార్కాపురం ప్రకాశం జిల్లా ఆంధ్ర ప్రదేశ్, 24 తారీకు వారి వృత్తిరీత్యా కామారెడ్డి లో కోర్టు నందు సోలార్ ప్లేట్స్ బిగించుకొని పని ముగించిన తర్వాత తన్నీరు వెంకట రాంబాబు తన ఇద్దరు స్నేహితులతో కలిసి తన పల్సర్ బైక్ పై రాత్రి సమయంలో కామారెడ్డి నుండి కరీంనగర్ కు వెళ్ళు క్రమంలో మార్గమధ్యలో మాచారెడ్డి గ్రామంలో తన బైకు పల్సర్ పై తన ఇద్దరు స్నేహితులు గాధ చరణ్ కుమార్ రెడ్డి( 20) బత్తుల వెంకటేశ్వర్లు అలియాస్ చిన్న (23)లు కలిసి రాత్రి సమయంలో కామారెడ్డి నుండి కరీంనగర్ కు వేళ్ళు మార్గంలో, మార్గమధ్యలో మాచారెడ్డి గ్రామ ప్రభుత్వ స్కూల్ ముందర రోడ్డు పై గల డివైడర్ ను రాత్రి సుమారు11:30 గంటల ప్రాంతంలో అతివేగంతో ఆజాగ్రత్తగా నడిపి ఢీకొనడంతో వెంకట రాంబాబు కు తలపై బలమైన గాయములు కావడం వలన అక్కడికి అక్కడే మృతి చెందాడు, మిగతా ఇద్దరికీ గాయములు కావడం వలన వారిని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.అని బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మాచారెడ్డి ఎస్సై తెలిపారు.

# వదలపర్తి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**నాగిరెడ్డిపేట మార్చి 25(ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాను సారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వదలపర్తి గ్రామ నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సోమవారం కాంగ్రెస్ నాయకులు తెలిపారు. వదలపర్తి గ్రామ అధ్యక్షునిగా బోయిని యాదయ్య, మహిళా కమిటీ అధ్యక్షులుగా సింగం విజయ , గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా చాకలి గోపాల్ ,అడక్ కమిటీ అధ్యక్షునిగా బాలచందర్ గౌడ్, గ్రామ బీసీ సెల్ అధ్యక్షునిగా లింగమొల్ల ప్రభాకర్,ఎస్సీ సెల్ అధ్యక్షునిగా సంజీవులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,గోపాల్,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,ప్రమోద్ రెడ్డి,బాలచందర్ గౌడ్,మైబు రెడ్డి,ప్రవీణ్ కుమార్ ,చంద్రం,రాములు,రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జుక్కల్ మండలానికి మాజీ మంత్రి హరీష్‌రావు రాక

**జుక్కల్ ఆర్సి పజా జ్యోతి మార్చ్ 25** జహిరాబాద్ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం నేడు మంగళవారం జుక్కల్ మండలకేంద్రంలోని లక్ష్మీ కళ్యాణమండపంలో నిర్వహించనున్నారని ఎంపీపీ అధ్యక్షురాలు సూర్నార్ యశోద తెలిపారు. మద్యాహ్నం 2 గం.లకు ప్రారంభమయ్యే సన్నాహక సమావేశానికి మాజీ ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మాజీ శాసనసభాపతి, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, జడ్పీ చైర్మెన్ దఫేదర్ శోభరాజు, జహిరాబాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌లు హాజరవుతున్నారని, ఇట్టి పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశానికి జుక్కల్ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, జెడ్పిటిసీలు,ఎంపిటిసిలు, సింగిల్ విండో చైర్మెన్‌లు, పాలకవర్గ సభ్యులు, మండల, గ్రామస్థాయి అధ్యక్ష, కార్యదర్శులతో పాటు పాలకవర్గం సభ్యులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రామారెడ్డి మండల కేంద్రంలో ఘనంగా హెూలీ వేడుకలు





**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 25.** రామారెడ్డి కేంద్రంలో హెూలీ పండుగ సందర్భంగా యువత ఉత్సాహంతో రామాలయం నుండి గ్రామ పురవీధుల లో డప్పు చప్పుల తో డిజె సౌండ్ సిస్టంతో ఘనంగా ఒకరికొకరు హెూలీ రంగులు చల్లుకుంటూ హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఈ వేడుకల లో భాగంగా అనాయితీగా గ్రామంలో రామాలయం నుండి హంస వాహన సేవ లో సీతారామచంద్ర స్వామి ఉత్సవా మూర్తులను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వామివారిని ఊరేగించారు. ఈ విధంగా తారతమ్యం లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా స్నేహభావంతో జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు హెూలీ వేడుకలలో ఘనంగా పాల్గొన్నారు.

# బొప్పాపూర్‌లో కుస్తీ పోటీలు



**రుద్రూర్, మార్చ్ 25 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని బొప్పాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది హెూలీ సందర్భంగా కుస్తీ పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నారోజి గంగారాం, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు పట్ల సురేష్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మెన్ బాపూజీ లింగం, మాజీ సర్పంచ్ గంగారాం, సురేందర్, సంతోష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రూర్‌లో ఘనంగా హెూలీ సంబరాలు



**రుద్రూర్, మార్చ్ 25 (ప్రజా జ్యోతి) :** హెూలీ పండుగను పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలీక్ సోమవారం హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ హెూలీ సంబరాల్లో మాజీ సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్ దంపతులు పాల్గొని ఘనంగా హెూలీ పండుగను జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు.

## శ్రీ రాజరాజేశ్వర
# ఆలయంలో అన్నప్రసన్న కార్యక్రమం



**రుద్రూర్, మార్చ్ 25 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో సోమవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్వామి వారికీ అన్నప్రసన్న కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాజేశ్వర్ అప్ప, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో
# ఘనంగా హెూలీ వేడుకలు





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 25.** కామారెడ్డి పట్టణం తో పాటు జిల్లా వ్యాప్తంగా యువత ఉత్సాహంగా హెూలీ పండుగ వేడుకలు జరుపుకున్నారు. హెూలీ సందర్భంగా మిత్రులతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.అనంతరం డి జే పాటలు పెట్టుకొని డాన్సులు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# మండలంలో హెూలీ పండుగ వేడుకలు



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చ్ 25.** మండలం గాజ్య నాయక్ తాండ చౌరస్తాలో సోమవారం హెూళి పండుగను చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు పూసుకొని ఘనంగా హెూలీ పండుగ సంబరాలను నిర్వహించుకున్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు



**చిన్నకోడూర్,మార్చి25(ప్రజా జ్యోతి):** మండల పరిధి ఆయా గ్రామాలలో ఘనంగా రంగుల పండుగ నివసించుకున్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ సంవత్సరానికి ఒక్కరోజు ఆనవాదికంగా వచ్చే రంగుర పండుగ చిన్నలు పెద్దలు యువకులం అందరం కలుసుకొని రంగురంగుల వెదజల్లుకొని ప్రతి ఏటా హ్యాపీగా ఎంజాయ్మెంట్ చేస్తామంటున్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, శ్రీనివాస్, మహేష్,సంపత్, రాజబాబు, భానుచందర్, పాల్గొన్నారు.

## డీఎస్సీకి ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు

### నేటితో ముగియనున్న దరఖాస్తుల స్వీకరణ

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** డీఎస్సీ ఉచిత కోచింగ్ శిక్షణ కోసం టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని సిహెచ్ కవిత , స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ లు సోమవారం తెలిపారు. ఈ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డైట్ లేదా బి.ఎడ్ పూర్తి చేసి టెట్ ఉత్తీర్ణత అయి, ఎస్సీ అభ్యర్థులై ఉండాలని తెలిపారు ఈ నెల 26 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. tsstudycircle.co.in లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఏప్రిల్ 3 నుంచి రెండు నెలల పాటు ఉచితంగా రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఉంటుందని తెలిపారు.

## ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నెలకొరిగిన జొన్న పంట

* వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**ఝరాసంగం, మార్చ్ 25( ప్రజా జ్యోతి న్యూస్)** మండల పరిధిలోని మెదపల్లి, కుప్పానగర్,ఈదుల పల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో జొన్న పంట నెలకొరిగింది. మెదపల్లి గ్రామానికి చెందిన గాలయ్య పొలంలో సుమారు రెండు ఎకరాల్లో జొన్న పంట సాగు చేస్తున్నారు. గత వారం రోజుల క్రితం కురిసిన భారీ గాలితో కూడిన భారీ వర్షాలకు జొన్న పంట పూర్తిగా నీల మట్టం అయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. నెలకొరిగిన జొన్న మొక్కలను లేపడానికి ప్రయత్నిస్తే విరిగిపోతుందని మొక్కలను నరికి పశువులకు వేస్తున్నట్లు రైతు తెలిపారు. జొన్న పంట వేయడానికి చేను దున్నడం, విత్తనాలు వేయడం, కలుపుతీత, ఎరువులు ఇతర ఖర్చులతో కలిపి సుమారు 50 వేలు ఖర్చు చేసినట్లు రైతు తెలిపారు. మా గ్రామంలో మిగితా రైతులు వేసిన జొన్న పంట నెలకొరిగింది అని పూర్తిగా వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్న వారి పంట పాడైపోయినది అని నష్టపరిహారం అందజేసి ఆదుకో ఇవాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల ఆహ్వానం




**ఝరాసంగం, మార్చ్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కుపేంద్ర పట్టణం కుప్పా నగర్ లో కోరికలు తీర్చే కల్పతరువుగా వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ 30వ జాతర ఉత్సవాలు అతి వైభవంగా నిర్వ హించబడతాయి. ఉత్సవాల సందర్భంగా 26 మార్చి మంగళవారం అమ్మ వారికి ఊరేగింపుగా బోనాలు రాత్రికి ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన 28 మార్చి గురువారం అమ్మవారికి ఎడ్లబండ్ల ఊరేగింపు, రాత్రికి ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకం రెండవ భాగం నిర్వహించడం జరుగుతుంది.కావున భక్తులందరూ భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని విజ్ఞప్తితో ఆహ్వానించువారు కుప్ప నగర్, కుపేంద్ర పట్నం రేణుక ఎల్లమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## ఘనంగా హోలీ పండుగ సంబరాలు

**జహీరాబాద్, మార్చ్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ పట్టణ పద్మశాలి సంఘం జహీరాబాద్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఉదయం 11 గంటలకు శ్రీ భక్త మార్కండేశ్వర మందిరం నందు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి హోలీ సంబరాలలో పట్టణ పద్మశాలి సంఘం కార్యవర్గము పాల్గొన్నారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, కర్దాస్ మనోహర్, గడ్డం నాందేవ్, దోమల పండరి, ఒగ్గు విట్టల్, పల్లెతుకారం, మంత్రి వీరేశం, సగ్గం శ్రీనివాస్ సగ్గం విట్టల్, సగ్గం విజయ్, గుంజేటి విజయ్ కర్దాస్ పవన్ కుమార్, గడ్డం పాండు, పెగడ శ్రీనివాస్, మరెల్లి వెంకటయ్య అరిగే అంజయ్య, కొప్పురి లక్ష్మణ్, చిప్ప సత్యనారాయణ, మరియు పద్మశాలి కుల బాంధవులు కర్దాసు నవీన్, కర్దాస్ కిరణ్ కుమార్, పాండాల సురేష్, అప్పం సురేందర్, పండాల ప్రభు, గాజుల విట్టల్, చిలువేరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వాడలో.. వసతులు లేక తీవ్ర ఇబ్బందులు

- సమస్యలు ఎదుర్కొంటున్న పరిశ్రమల యజమాన్యాలు
- పారిశ్రామిక వాడలో ఫైర్ స్టేషన్ అత్యవసరంగా ఏర్పాటు చేయాలనీ వేడుకోలు
- పరిశ్రమలలో పని చేసే కార్మికులకు బ్యాంకింగ్ సౌకర్యం కల్పించాలని అవేదన
- ఏండ్లు గడుస్తున్నా ఖాళీగా ఉన్న పరిశ్రమ భూములు



**మనోహరాబాద్, మార్చ్ 25 ( ప్రజా జ్యోతి )** పారిశ్రామిక వాడలో వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న యజమాన్యాలకు తిప్పలు తప్పడం లేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 2007లో అప్పటి కాంగ్రెస్ భారీ పరిశ్రమల శాఖ మంత్రి గీతారెడ్డి హయంలో కళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, జీడిపల్లి, గ్రామాలకు చెందిన 800 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎం ఎల్ ఆర్ కార్ల కంపెనీకి కేటాయించింది. ఒక ఎకరా కు 5 లక్షల రూపాయలు రైతు ల కు కేటాయించింది. అంతలోనే ఎం.ఎల్.ఆర్ కార్ల కంపెనీ కొనుగోలు చేసి ఇతర పరిశ్రమలకు కట్టబెట్టింది. దీంతో పరిశ్రమలు ఏర్పాటు అయ్యి ఏండ్లు గడుస్తుంది అయినా ఇప్పటివర కు పరిశ్రమల కు సంబంధించిన సరైన వసతులు లేవని పరిశ్రమ యజమాన్యాలు వాపోతున్నాయి. పారిశ్రామిక వాడలో ఫైర్ స్టేషన్ లేక పరిశ్రమలలో పని చేసే కార్మికులకు బ్యాంకింగ్ లేక ఇక్కడ టి ఎస్ ఐ ఐ సి కార్యాలయం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పరిశ్రమ యజమాన్యాలు పలుమార్లు సమావేశాలలో తెలిపిన ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని అంటున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం లో మూడు సంవత్సరాల క్రితం కొండాపూర్, ప్రభుత్వ భూమిని సర్వేనెంబర్ 129 132 లో గల 191 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించింది అయిన మారని పరిశ్రమలకు దుస్థితి. టిఎస్ఐఐసీ పరిశ్రమలకు కేటాయించిన మూడు సంవత్సరాల్లోపు పరిశ్రమ కేటాయించకపోతే పరిశ్రమలకు కేటాయించిన భూమిని టి ఎస్ ఐఐసీ ఐల వారు నోటీసులు జారీ చేసి పరిశ్రమలకు కేటాయించిన భూమిని తిరిగి మరొక పరిశ్రమకు కేటాయించే అర్హత టి ఎస్ ఐఐసీ వారికి ఉంటుంది. పరిశ్రమల కు కేటాయించిన 1000 ఎకరాల భూమి లో దాదాపు 60 నుంచి 70 ఎకరాల వరకు పరిశ్రమలకు కేటాయించిన భూమిని గాలికి వదిలేశారు. తిరిగి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపొందడంతో అటు రైతుల్లో ఇటు పారిశ్రామిక యాజమాన్యాల్లో ఉత్సాహం ఏర్పడింది, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూములు తీసుకొని మళ్లీ గెలిచి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అటు పరిశ్రమ యజమాన్యాలకు ఇటు రైతులకు మేలు చేస్తుందని ఉత్కంఠ నడుమ ఎదురుచూపులు కనిపిస్తున్నాయి. తిరిగి ఖాళీగా ఉన్న భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఇక్కడ స్థానిక ప్రజలకు ఉపాధి కలుగుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కు ఉపాధి తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి పరిశ్రమ నుంచి వచ్చే ఆదాయం అభివృద్ధికి తోడ్పడుతుందని పలువురి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల కు కేటాయించిన భూములు ఖాళీగా లేకుండా చూసి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని దీంట్లో భాగంగా ఫైర్ స్టేషన్, టిఎస్ ఐ ఐ సి కార్యాలయం ఏర్పాటు చేయాలనీ పరిశ్రమలకు సంబంధించి బ్యాంకింగ్, పార్కు ఇతర అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వ అధికారులను నాయకులను పలువురు స్థానిక పరిశ్రమ యాజమాన్యాలు కోరుతున్నారు.

**ఐల కమిషనర్ వివరణ :** టి ఎస్ ఐ ఐ సి భూములు కేటాయించిన నుంచి మూడు సంవత్సరాల లోపు పరిశ్రమలకు భూములు కొనుగోలు చేసిన వారు. తప్పకుండా పరిశ్రమ ఏర్పాటు చేయాలని లేనియెడల ప్రభుత్వం తరఫున నోటీసులు జారీ చేసి ఎప్పటి వరకు పూర్తి చేస్తారో తెలపాలంటూ నోటీసులో పేర్కొంటాం. మూడు సంవత్సరాల లోపు పరిశ్రమ కేటాయించని వారికి పెనాల్టీ విధించడం జరుగుతుందని.టి ఎస్ ఐ ఐ సి ఐ లా కమీషనర్ తుల్జా నాయక్ తెలిపారు.

# క్రీడాలతో మానసిక ఉల్లాసం



* నుల్కా మాణిక్ రావు

**జహీరాబాద్, మార్చ్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** క్రీడాలతో మానసిక ఉల్లాసం లభిస్తుంది అని యువ నాయకులు నుల్కా మాణిక్ రావు అన్నారు. ఆదివారం మచునూరు గ్రామంలో ఫ్రెడ్స్ క్రికెట్ టోర్నీమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్ నిర్వ హించడంతో యువకుల సృజనాత్మ కతను వెలికితీయడం కోసం యువతను మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందడ కోసం టోర్నీమెంట్ ఎంతో ఉపయోగ పడుతుంది అన్నారు. నేటి యువత నేటి యువతరం మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు యువకులు బంగారు భవిష్యత్తు కోసం కుటుంబ సభ్యుల కోసం మత్తు పదాలకు బానిస కాకూడదని వాటికి దూరంగా ఉండాలని అన్నారు. నేటి యువతరం చెడు మార్గంలో ఉన్న యువతరానికి మంచి మార్గంలో నడిచేందుకు చైతన్యం చేయాలని అన్నారు. క్రీడల్లో హోతి బి క్రికెట్ టీమ్ విన్నర్ గా మచునూర్ టీమ్ రన్నర్ గా నిలిచింది. విన్నర్ టీమ్ కు బహుమతి ని నుల్కా మాణిక్ రావు చేతుల మీదుగా అందజేశారు. రన్నర్ టీమ్ మచునూర్ కు పాస్టర్ టి రాజుకుమార్ చేతులమీదుగా మ్యాన్ ఆఫ్ ది సీరీస్ గా డి దినకర్ చేతుల మీదుగా అందజేశారు. ఆర్గనైజర్ లు ఎర్ర రాజు దినకర్, మనగారి అనిల్, ఎన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీమెంట్ పోటీలు నిర్వహించారు.

# ఎన్నికల నియమావాళిని ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవు

*ఎస్ ఐ కె.రాజేందర్ రెడ్డి




**ఝరాసంగం,మార్చ్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల పరిధిలోని ప్రజలు ఎన్నికల నియ మావాళిని ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని ఝరాసంగం ఎస్సై కె రాజేందర్ రెడ్డి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కోడ్ సందర్భంగా అయన మాట్లాడుతూ, ప్రజ లందరు ఎన్నికల కోడ్‌కు లోబడి ముందుకెళ్లాల్సి ఉంటుందని అలాగే సామాన్యులు కూడా ఎక్కువ డబ్బుతో ప్రయాణాలు చేయటం ఇక కుదరదు అని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన దాని కంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా.. అధికారులు తక్షణమే సీజ్ చేస్తారని ఎన్నికల కోడ్ ముగిసే వరకు రూ. 50 వేల వరకే నగదు తీసుకెళ్లేందుకు అనుమతి ఉందని అంతకు మించి మీ వద్ద ఒక్క రూపాయి ఎక్కువ ఉన్న డబ్బుల్ని సీజ్ చేస్తామని, ఒక వేళా మీ వద్ద రూ. 50 వేల కన్నా ఎక్కువ నగదు ఉంటే సరైన పత్రాలు చూపించ కుంటే కేసులు చేసి డబ్బుల్ని సీజ్ చేస్తామని అన్నారు. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా మత ఘర్షణలు, విద్వేషాలు రెచ్చగొట్టేలా, తప్పుడు పోస్టులతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించనున్నరని.. విఘాతం కలిగించే ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసినా, వ్యక్తిగత దూషణలకు పాల్పడినా, ఇతరులను హెచ్చరిస్తూ పోస్టులు పెట్టినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగేలా పోస్టులు పెట్టే వారిని పట్టుకునేందుకు సోషల్ మీడియా పై ప్రత్యేక దృష్టి ఉంచమని అని ఎస్సై కె. రాజేందర్ రెడ్డి అన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో వివాదాస్పద పోస్టులకు గ్రూపు అడ్మిన్ పై చర్యలుంటాయని, సోషల్ మీడియా పై అప్రమత్తంగా ఉండాలని ఎలా పడితే అలా పోస్టులు పెడితే 24 గంటల్లో కేసు నమోదు చేస్తామని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గుండెపోటుతో సిహెచ్ఓ శ్రీనివాస్‌రెడ్డి మృతి



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** జిల్లా ఫైలేరియా విభాగంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ గా పని చేస్తున్న సిహెచ్ఓ ఏర్వ శ్రీనివాస్ రెడ్డి సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. కొండపాక మండలం మర్పడగ గ్రామానికి చెందిన ఏర్వ శ్రీనివాసరెడ్డి వారం రోజుల క్రితం హైదరాబాదులో ని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ చేయించుకుని విజయవంతమైనప్పటికీ సోమవారం అస్వస్థతకు గురయ్యాడు వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన వైద్య శాఖలో సీనియర్ ఎంటమాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే మరపడగా గ్రామ రెడ్డి సంఘ అధ్యక్షుడుగా వివరిస్తూ సంఘ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు .

ప్రస్తుతం ఆయన హుస్నాబాద్ పరిధిలోని రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ గా విధులు నిర్వహిస్తూ డిప్యూటేషన్ పై ఎన్ వి బి సి విభాగంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ గా డిప్యూటేషన్ పై పనిచేస్తున్నారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. శ్రీనివాస్ రెడ్డి మరణం వైద్య రంగానికి తీరనిలోటని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ వన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి మహేందర్ పేర్కొన్నారు. సంతపం వ్యక్తం చేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# పేటలో ఘనంగా హోలీ పండగ సంబరాలు

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి ;** పెద్ద శంకరంపేట్ కేంద్రంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.పెద్దలు, యువకులు, పిల్లలు తారతమ్యం లేకుండా, అందరూ కలిసి ఉత్సాహంగా ఎలాంటి అవంతరాలు జరగకుండా ఎంతో సంతోషంగా ఘనంగా హోలీ రకరకాల రంగులతో కలర్ లు జల్లుకుంటూ సంబరాలు జరిగాయి. మొదట భక్త మార్కండేయ మందిరం నుండి ప్రారంభించారు. అక్కడి నుండి డప్పు చప్పులతో పెద్ద శంకరంపేట్ ప్రజలందరూ ఓల్డ్ గ్రామపంచాయతీ వద్దకు చేరుకొని హోలీ సంబరాలు జరుపుకున్నారు. సంబరాలలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, గుజ్జరి కనకరాజు, ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, అన్ని కుల సంఘాలు పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.






## ప్రమాద వశాత్తూ నీటిలో మునిగిన గొర్రెల కాపరి మృతి

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ఉమా సంగమేశ్వర స్వామి దేవస్థానం వరకు నిజాం సాగర్ బ్యాక్ వాటర్ లో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్ అందించిన వివరాల ప్రకారం నాగలగిద్ద మండలం ముక్తాపూర్ గ్రామానికి చెందిన సావర్పల్లి రాజు తండ్రి మల్గొండ వయసు 38 సంవత్సరాలు గోర్లు మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.. 4 రోజుల క్రితం తన భర్త రాజు కొప్పల్ శివారులో గల నిజాంసాగర్ బ్యాక్ వాటర్ దగ్గర గల పెద్ద గడ్డమీద గడ్డి బాగా ఉంటుందని తోటి గ్రామస్తులతో కలిసి అక్కడికి గొర్రు మేపడానికి వెళ్లారు.. నిన్న మధ్యాహ్నం 12 :30 గంటలకి తన భర్త రాజు గొర్రెలను నీటి నుండి గడ్డమీదికి దాటేసిన తర్వాత నీటిని దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడని తోటి గొర్ల కాపర్లు ఫోన్ చేసి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తెలపగా ఈరోజు వచ్చి సంఘటన జరిగిన స్థలంలో చూసేసరికి తన భర్త రాజు నీటిలో తేలుతూ విగత జీవిగా పడి ఉన్నాడని మృతుని భార్య తుక్కమ్మ బోరున విలపించింది.. మృతుని భార్య ఫిర్యాదు మేరకు విచారణ చేపడుతున్నామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్టు ఎస్సై శంకర్ తెలిపారు.

## మీ గెలుపుకు సైనికులా పనిచేస్తాం



**జగదేవపూర్, మార్చి 25(ప్రజాజ్యోతి):** మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపుకు తము సైనికులా పనిచేస్తామని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గుండా రంగారెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ లు రాచమల్ల ఉపేందర్ రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, పీర్లపల్లి మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహరెడ్డి, కనకయ్య అన్నారు. సోమవారం హైదరాబాదులో బిఆర్ఎస్ మెదక్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారితో ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ మెదక్ ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఎన్నికల గురించి చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ మెదక్ లో మీ గెలుపు నల్లేరు మీద నడకేనని చెప్పారు. ప్రతి గ్రామానికి వెళ్లి మీ సేవలను ప్రచారం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని వివరిస్తూ గెలుపుకు శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు. అంతకు ముందు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## పార్టీ, బలోపేతానికి కృషి

* చాయ్ పే చర్చ నిర్వహించిన బీజేపీ జహీరాబాద్ సోషల్ మీడియా టీం

**జహీరాబాద్, మార్చ్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో జహీరాబాద్ బిజెపి సోషల్ మీడియా టీం సోషల్ మీడియా నాయకులు పట్టణ పార్టీ నాయకులు సంబంధించిన విషయాలు, అదేవిధంగా ఛాయి పే చర్చ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జహీరాబాద్ అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ పురుషోత్తం, హరీష్ జహీరాబాద్ అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కో'కన్వీనర్,జహీరాబాద్ అసెంబ్లీ సోషల్ మీడియా'కో కన్వీనర్ సతీష్, జహీరాబాద్ టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ సంతోష్, ఝురా సంగం మండల్ సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మత్స్యకారుల సంఘం అధ్యక్షుడిగా బోయిని శ్రీనివాస్ ఎన్నిక

తాండూర్ మార్చి 25 ప్రజా జ్యోతి :
తాండూర్ మండలం బిజ్వార్ గ్రామములో చేపల పెంపకం దారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చేపల పెంపకం దారుల (మత్స్యకారుల ) సంఘం అధ్యక్షుడిగా బోయిని శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం ప్రతినిధులు వెల్లడించారు. అలాగే ఉపాధ్యక్షులుగా నీరటి శ్రీనివాస్, కార్యదర్శిగా పి మునిందర్,కాగా బోయిని లక్ష్మప్ప,



బాలప్ప, మహేష్, యాదప్ప, భీమ్లు, నీరటి మల్లప్పల ను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఏటా వర్షా కాలంలో స్థానిక చెరువులు కుంటాలలో చేపలను పెంచేందుకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా పంపిణీ చేసే విషయం అందరికి తెలిసిందే అన్నారు. అయితే చేపల పెంపకం పై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మంచి అవకాశం గా భావిస్తున్నామన్నారు. చేపల పెంపకం దారుల నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు చెప్పారు.

## హెూలీ శుభాకాంక్షలు తెలిపిన పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్

పరిగి, మార్చి 25 : (ప్రజా జ్యోతి)
పరిగి పట్టణంలో సోమవారం హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. సోదర భావంతో ఒకరికొకరు రంగులు వేసుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగి పట్టణ ప్రజలకు ప్రతి ఒక్కరికీ పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే మాజీ మార్కెట్ చైర్మన్ సురేందర్,



బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, రవి కుమార్, పట్టణ యువ నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ వేడుకలు

యాలాల్ మార్చి 25 ప్రజా జ్యోతి
యాలాల మండల వ్యాప్తంగా హెూలీ సంబురాలు అంబరాన్నంటాయి. సోమవారం మండల వ్యాప్తంగా చిన్నా పెద్ద తేడా లేకుండా వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. మండల సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి స్థానికులతో కలిసి రంగులు చల్లుకొని సంబురాల్లో పాల్గొన్నారు. పలు వార్డుల్లో మహిళలు, ప్రధాన రహదారుల వెంట యువత హెూలీ వేడుకల్లో



ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలతో యువత సందడితో హెూలీ సంబురాలు అంబరాన్నంటాయి. యువత రంగులు పూసుకొని కేరింతలు కొట్టారు. డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా గడిపారు. మండల కేంద్రంలో సామూహికంగా వేడుకలు నిర్వహించారు. పలుచోట్ల ప్రజాప్రతినిధులు హెూలీ సంబురాల్లో పాల్గొని ప్రజల్లో ఉత్సాహం నింపారు .

## పూలపల్లి లో ఘనంగా హెూలీ సంబరాలు.

నవబుపేట్ మార్చి 25 (ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని పూలపల్లి గ్రామంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని యువత కేరింతలతో ఆటపాటలతో ఏ భేదాభిప్రాయాలు లేకుండా ఆనందంగా ఈ పండగని జరుపుకోవడం జరిగిందని చిన్నా పెద్ద తారతమ్యాలు లేకుండా ఉత్సాహంగా సంబరాన్ని



జరుపుకున్నామని గ్రామ ప్రజలు యువత తెలిపారు. ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ సమానత్వం చాటామని ఇలాంటి అద్భుతమైన పండుగ వలన అందరం కలుసుకొని ఆనందంగా ఉత్సాహంగా ఈ పండగను జరుపుకోవడం వల్ల మాకెంతో ఆనందం ఉందని గ్రామస్తులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## యెన్కెపల్లిలో ఘనంగా హెూలీ పండుగ సంబురాలు

మొయినాబాద్, మార్చి 25 (ప్రజా జ్యోతి):
మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు హెూలీ పండుగ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుని ఆనందోత్సాహాల మధ్య హెూలీ సంబరాలు జరుపుకున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా హెూలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ నగర్ మార్కెట్ కుమ్మరి రాము మాట్లాడుతూ హెూలీ పండుగను ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. గ్రామంలో ప్రతి చోట హెూలీ వేడుకలో పాల్గొని సంతోషంగా గడిపారు.



# భారతదేశానిది ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఎకానమీ

### బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి

శేరిలింగంపల్లి,మార్చి25(ప్రజాజ్యోతి):
ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఎకానమీ భారతదేశానిదని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు.గచ్చిబౌలిలోని ఐఎస్బీ రోడ్డులో గల హిల్ రిడ్జ్ విల్లాస్లో ఆదివారం,రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలో డిజిటల్ ఎకానమీ అంటే ఎవరూ నమ్మలేదన్నారు.సాధారణ ప్రజానీకానికి ఏం తెలుస్తుందని హేళన చేశారన్నారు. టీ అమ్ముకునే వారికి ఏం తెలుస్తుందని చాలామంది ప్రశ్నించారన్నారు.నేడు పట్టణ ప్రాంతాలలోనూ, గ్రామీణ ప్రాంతాలలోనూ డిజిటల్ ఎకానమీ యూజ్ చేస్తున్నారన్నారు.ఏదైనా పని మొదలు పెట్టేటప్పుడు సంకల్ప బలం ముఖ్యమన్నారు.ఆ సంకల్ప బలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీలో పుష్కలంగా ఉందన్నారు.అదే నేడు దేశాన్ని ముందుకు నడిపిస్తుందన్నారు. కోవిడ్ మహమ్మారి,ఆర్థిక సంక్షోభంతో ప్రపంచం విలవిల్లాడి పోయిందన్నారు.అయినా, భారతదేశం స్థిరంగా ఉందన్నారు.అది మోడీ నాయకత్వానికి నిదర్శనమన్నారు.కోట్ల మంది భారతీయుల ఎన్నో ఏళ్ల కల రామమందిర నిర్మాణం అన్నారు.నాలుగేళ్ల క్రితం మందిర నిర్మాణం కోసం విరాళాలు అడిగామన్నారు. పట్టణం,గ్రామీణం అనే తేడా లేకుండా పదేసి రూపాయలు ఇవ్వమని అడిగామని చెప్పారు.శ్రీరామచంద్రుడికి మందిర నిర్మాణం జరుగుతుందంటే ఎవరూ నమ్మలేదన్నారు.మందిర నిర్మాణం అయ్యే పని కాదని అందరూ అనుకున్నారన్నారు. అయినా,అందరూ తమకు తోచిన కాడికి విరాళాలు ఇచ్చారన్నారు. ఎందుకంటే,అక్కడ ఉన్నది



మోడీ అనే ఒక నమ్మకమన్నారు. ఆ నమ్మకం నిజమైందన్నారు.ఎంతో మంది రామ భక్తుల కల సాకారమైందన్నారు.కోట్ల మంది భక్తులు శ్రీరామచంద్రుడిని దర్శించుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, విల్లాస్లోని ప్రజలు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల బాగుకోసం నేటి తరం కృషి చేయాలి

### గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 25 (ప్రజా జ్యోతి) :
జల సంరక్షణ అంశంపై శ్రీ చైతన్య రెసిడెన్షియల్ స్కూల్లో సోమవారం చిత్రలేఖన వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ




పోటీలను ప్రత్యక్షంగా గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి పరిశీలించి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం నీరు సమృద్ధిగా ఉండేది ఎక్కడ చూసినా చెరువులు, కుంటలు, బావులు కనిపించేవి అందులో పరిశుభ్రమైన నీరు, చేపలు, జలచర రాశులు ఎన్నో మనకు ఆనందాన్ని కలిగించేవి నేడు అలాంటి పరిస్థితి లేదు ముఖ్యంగా మరికొన్ని నగరాల్లో చూసినట్టయితే పశుపక్షాదులకే కాదు మనుషులకు కూడా రోజువారి దినచర్యలకు ఫలితం నీరు లభించడం లేదంటే ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు బంగారం బంగ్లాలు, విలువైన కార్లు, ఆస్తులు, అంతస్తులు అవసరం కన్నా ప్రాణవాయువైన స్వచ్ఛమైన గాలి, శుద్ధమైన నీరు, కలుషితం లేని ఆహారం ఇవ్వగలగటమే అసలైన సంపద అన్నారు.
కావున భవిష్యత్ తరాల బాగు కోసం నేటితరమే రేపటి భవిష్యత్ తరం కాబట్టి విద్యార్థులు వాటర్ వారియర్స్ గా మారి జల సంరక్షణకు తమ వంతు కృషి చేయాలన్నారు. ఎక్కడైనా నీరు కలుషితం అవుతున్న వృధా అవుతున్న దానిని అరికట్టే ప్రయత్నం చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం.యుగంధర్, ప్రిన్సిపాల్ రూప, హాస్టల్ ఇంచార్జ్ రాజశేఖర్, గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, సంస్థల రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ టి.సురేందర్, చైతన్య రెడ్డి, శివారెడ్డి, రఘు, తదితరులు పాల్గొన్నారు. సోమవారం వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు 29న బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందని గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

# జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 25 (ప్రజా జ్యోతి) :
ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని జలమండలి, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో జల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. డివిజన్-6 ఎస్ఆర్ నగర్ పరిధిలో ఇంటింటి ప్రచారాన్ని గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్ ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. కరపత్రాలను పంచుతూ నీటి సంరక్షణ గురించి ఇంకుడు గుంతల నిర్మాణం, వాటి నిర్వహణ పద్ధతులను గురించి వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జలమండలి ఆదేశాలతో గాంధీ సంస్థల చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి సూచనలతో తమ సంస్థల ఆధ్వర్యంలో జల సంరక్షణ వన సంరక్షణ పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై నిరంతరం ప్రజల్లో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. తమ సంస్థలకి భాగ్యనగరం పరిధిలో అవగాహన కార్యక్రమాలకు సహకరిస్తున్న జలమండలి అధికారులకు, కాలనీ సంఘాల, మహిళా సంఘాల, యువజన సంఘాల ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో చైతన్య, శివారెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఎలిమ్ ఎంబి చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం పండుగ

బాలానగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి) :
ఎలిమ్ ఎంబి చర్చ్, బాలానగర్ ఆధ్వర్యంలో 'మట్టల ఆదివారం' ఘనంగా నిర్వహించారు. బాలానగర్ గ్రామంలోని వీధుల్లో మట్టలతో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
క్రైస్తవుల జయోత్సాహ నినాదాలతో గ్రామాల్లో వీధులు మార్మోగాయి. హెూసన్నా జయం.. రాజుల రాజుకే జయం.. క్రీస్తు రాజుకే జయం అంటూ ఈతమట్టలతో ర్యాలీలు నిర్వహించారు. సండే స్కూల్ విద్యార్థులు, యవ్వనస్తులు, పెద్దలు వీధుల్లో ఈతమట్టలు, ఫ్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీలు నిర్వహించి ప్రత్యేక గీతాలతో అలరించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి రేవ్. జీకే ప్రసాద్ మట్టల ఆదివారం విశేషాలను వివరిస్తూ, ఏసుక్రీస్తు సిలువకు అప్పగించే ముందు ఆదివారం జెరూసలెంకు ప్రవేశించగా క్రీస్తు భక్తులు పెద్ద ఎత్తున మట్టలతో తెల్లని వస్త్రాలను దారి పొడవునా పరచి క్రీస్తును ఊరేగించారని తెలిపారు, ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ మట్టల ఆదివారం జరుపుకుంటామని, ఏసుక్రీస్తు లోకరక్షకుడు అని భక్తులకు




వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ చైర్మన్ పరంజ్యోతి, కార్యదర్శి సుదర్శనం, కోశాధికారి సంజీవ్, సండే స్కూల్ సూపరింటెండెంట్ జాన్సని, టీచర్లు మరియమ్మ, రత్నవాలి, హెప్సిబా, సంతోషి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మైకంలో స్నేహితుడి దారుణ హత్య....

బాలానగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి) :
తాగిన మైకంలో విచక్షణ కోల్పోయి స్నేహితుడినే అత్యంత కిరాతకంగా కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో జరిగింది. బాలానగర్ సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సుమిత్ర నగర్ నివాసితుడు ప్రణీత్ తేజ(20) ఆదివారం హత్యకు గురైయ్యాడు. ఈ సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో ఏపీ హెచ్ బి కాలనీలోని బస్ పార్కింగ్ దగ్గర జరిగింది.



ఇద్దరు స్నేహితులు తేజ, సమీర్ లు కలిసి ఆదివారం మద్యం సేవించారు. పీకలదాక తాగిన మత్తులో ఇద్దరు స్నేహితుల మధ్య వివాదం మొదలైంది. మాటామాటా పెరగడంతో ప్రణీత్ తేజను తోటి స్నేహితుడు సమీర్ సయ్యద్ అన్వర్(20) కత్తితో పొడిచి చంపాడు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీం సహకారంతో ఆధారాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. గతంలోనూ ఇద్దరిపై పోలీస్ కేసులు ఉన్నాయ ని సీఐ నవీన్ కుమార్ వివరించారు. తాగిన మైకంలో విచక్షణ కోల్పోయి ప్రణీత్ తేజాను సమీర్ హత్య చేసినట్లు సిఐ వెల్లడించారు. బాలానగర్ పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పచ్చదనపు ప్రకృతి సోయగాల పుష్ప పరిమళమే హెూలీ పండుగ

### నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్

కూకట్ పల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :
హెూలీ పండుగ సందర్భంగా బీజేవైఎం నేషనల్ ఆఫీసు కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్ భూదేవి హిల్స్ కాలనీలో వారి



నివాసంలో సోమవారం చిన్నారులతో కలిసి హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ హెూలీ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుపారు. అందరి జీవితంలో ఆనందపు స్నేహపు రంగులు, ప్రేమానురాగాలు వెల్లి విరియాలని కోరుకుం టున్ననన్నారు. ప్రతి ఒక్కరు జీవితంలో కొత్త ప్రారంభానికి నాంది పలకాలని అలాగే వేసే ప్రతీ అడుగులో విజయంతో రంగులు వచ్చేలా ప్రయత్నం య్యాలన్నారు. ఈ రంగుల పండుగ ప్రజలలో ప్రేమ, శాంతిని నింపుతుందని, పచ్చని ప్రకృతి సోయగాలు, పుష్ప పరిమళాలు వికసించాలని అన్నారు. ఏకమై చిన్న పెద్ద, ఆడ మగ, కులమత బేధలు లేకుండా అందరు కలిసి జరుపుకునే గొప్ప పండుగే హెూలీ పండుగ అన్నారు.

## మెపా (యంఇపిఎ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏదుల విజయ్ కుమార్ ముదిరాజ్

### -శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, సబ్బండ వర్గాలు

పరిగి, మార్చి 25 : (ప్రజా జ్యోతి)
ఇటీవల హైదరాబాద్ లో జరిగిన మెపా (యంఇపిఎ) టిజి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వికారాబాద్ జిల్లా, దోమ మండలం, కిష్టపూర్ గ్రామానికి చెందిన ఏదుల విజయ్ కుమార్ ముదిరాజ్ ను మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) యూనియన్ కి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్, అధ్యక్షులు డా.బోయిని జగన్ మోహన్ ముదిరాజ్ లు నియామక



పత్రాన్ని అందజేసినారు. విజయ్ కుమార్ ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా లోని మొయినాబాద్ లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ ముదిరాజ్ కు ముదిరాజ్ పెద్దలు, ఆయన అభిమానులు అందరూ కులాలకు, సంఘాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలపారు. విజయ్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం అందరినీ కలుపుకుని ముఖ్యంగా మహిళ సాధికారత కోసం ముందుకు వెళతానని అలాగే ముదిరాజ్ ల రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ఐక్య ఉద్యమాలు చేస్తాను అని అన్నారు. ఈ పదవి అప్పగించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా హెూలీ సంబరాలు

### హెూలీ శుభాకాంక్షలు తెలియజేసిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

బషీరాబాద్ మార్చి25 ప్రజా జ్యోతి
హెూలీపర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రోజు బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలోనావల్గా, దామర్చేడ్, మైల్వార్, ఎక్మాయి, మంతన్ గౌడ్, అల్లాపూర్, నీళ్ల పల్లి, జీవన్గి గ్రామంలో





ఎస్సీ కాలనీలో యువకులు, చిన్నారులు, డబ్బులతో ఇంటింటికి తిరుగుతూ డాన్సులు చేసుకుంటూ ఫుల్ జోష్ తో హెూలీ పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది. పలు గ్రామాలలో లో యువకులు ముఖాలకు రంగులు పూసుకొని గల్లి గల్లి తిరుగుతూ కేరింతల కొడుతూ డాన్సులు చేస్తూ, హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఘనంగా హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు. అదేవిధంగా బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున యువకులు హెూలీ సంబరాలు జరుపుకున్నారు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ యువకులతో కలిసి రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, డాన్సులు చేస్తూ హ్యాపీగా హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు.

## హెూలీ సంబరాలలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పరిగి, మార్చి 25 : (ప్రజా జ్యోతి)
పరిగి పట్టణము లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సోమవారం హెూలీ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలతో రంగులు చల్లి హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఒక్కరూ ఎవరి పండుగ వాళ్లు సంతోషంగా చేసుకోవాలని ఈ కార్యక్రమంలో కులాలకు అతీతంగా కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలని దీనివల్ల స్నేహ సంబంధాలు మెరుగుపడతారని అభివృద్ధికి అది దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, కాంగ్రెస్ ఫ్లో రీడర్ కౌన్సిలర్ జరుపల శ్రీనివాస్ పవర్, కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్, ఘనముని శ్రీనివాస్, శివకుమార్, బాలు, సురేఖ, సుల్తాన్పూర్ రవికాంత్ రెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ లో ఘనంగా హాలీ వేడుకలు

కూకట్ పల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :
కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నెంబర్ 14 లో హెూలీ పండుగ సంధర్బంగా కామ దహన కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా సీనియర్ నాయకులు దొడ్ల రామిరెడ్డి, భగవంతు రెడ్డి, వంగూరు శరత్ రెడ్డి మాయ బాల నరసయ్య, హనుమంతు రెడ్డి, జైపాల్ రెడ్డి, నర్సింలు, రాజనర్సింహారెడ్డి, అక్కిరెడ్డి, లక్ష్మణ్ మేస్త్రి, దామోదర్ రెడ్డి రమేష్ చారి, రాజిరెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, యాదగిరి, కరుణాకర్ రెడ్డి, రాఘవేందర్, కృష్ణారెడ్డి, శ్రవణ్ కుమార్, జగన్మోహన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రకాష్ మరియు ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.



# తరలుతున్న మొరం ఆపడం ఎవరితరం

– నిద్రావస్థలో రెవెన్యూ శాఖ






**మంథని, మార్చి 25 (ప్రజా జ్యోతి)** మంథని మండలంలోని గాజులపల్లి, మైదుపల్లి శివారులో నుంచి రాత్రింబవళ్లు వందలాది ట్రాక్టర్ల మొరం నిరంతరంగా తరలిపోతున్నది. అక్రమంగా మొరం తరలిస్తున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారు.పట్టా భూమి యజమానులు మొరం తరలించడానికి అనుమతులు తీసుకుంటున్నారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా తయారయింది. మొరం పట్టా భూముల నుంచి తరలించిన పక్షంలో తహసిల్దార్ అనుమతి తీసుకోవలసి ఉంటుంది. రేయింబవళ్లు నిరంతరంగా తరులుతున్న వందలాది ట్రాక్టర్ల మొరం తహసిల్దార్ కార్యాలయం అనుమతితోనే తరలిస్తున్నారా? పట్టా భూముల నుంచే తరలిస్తున్నారా? లేక ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూముల నుంచి తరలిస్తున్నారా సందేహాస్పదంగా తయారైంది. ఇదే అదనుగా అక్రమ మట్టి, మొరం తరలించే మట్టి మాఫియా గ్యాంగ్ చెలరేగి పోయి నిర్భయంగా తమ దందాను కొనసాగిస్తున్నారు.

**మంథనిలో మొరానికి మహా డిమాండ్**

మంథని పట్టణం మునిసిపాలిటీగా మారిన క్రమంలో శివారు ప్రాంతాలు విస్తరిస్తున్నాయి. శివారు ప్రాంతాల్లో భవన నిర్మాణాలు విరివిగా జరుగుతున్నాయి. వాటికి కావలసిన బేస్మెంట్ లో నింపే బరంత్ కోసం మొరాన్ని ఎక్కువగా వాడుతున్నారు. దీంతో మంథని ప్రాంతంలో మొరానికి విపరీతంగా డిమాండ్ పెరిగింది. ఒక్కో ట్రాక్టర్ మొరం ట్రిప్పుకు వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారు. జెసిబి యంత్రాలతో నిర్భయంగా మొరం నేలలను తవ్వేసి అవసరార్థులకు చేరవేసి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రధానంగా మంథని మండల పరిధిలోని గాజులపల్లి లక్ష్మీపూర్, గుమ్మునూరు, మైదుపల్లి,అక్కేపల్లి కి చెందిన ట్రాక్టర్ యజమానులు ఈ దందాను ఏళ్ల తరబడి కొనసాగిస్తున్నారు. అక్రమ మట్టి దందా,మోరం దందా సాగుతున్నా తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పట్టుకున్న దాఖలాలు లేవు. మట్టి మాఫియా గ్యాంగ్ నిర్భయంగా, స్వేచ్ఛగా నామమాత్రంగా ఒక సర్వే నెంబర్ లో అనుమతి తీసుకొని ఇతర సర్వే నెంబర్లలో మొరం తవ్వకాలు జరుపుతున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు మితిమీరిన వేగంతో వెళ్లడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బిట్టుపల్లి శివారులో పట్టా భూమి కలిగిన ఓ రాజకీయ నాయకుడు ఏకంగా మట్టిని,మోరాన్ని అమ్ముకుని ఆ ప్రాంతాన్ని మైనింగ్ గా మార్చాడు. సదరు భూమి యజమాని తవ్వినచోట ఓపెన్ కాస్ట్ ల మారిపోయింది. వానాకాలం వస్తే పశువులు, మేకలు, గొర్రెలు,చివరికి మనుషులు ఏమరుపాటుగా అటు వైపు వెళ్ళితే అందులో పడిపోయి ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇలాంటి వాటిని సంబంధిత అధికారులు ఎందుకు కట్టడి చేయడం లేదో, చూసి చూడనట్లు వ్యవహరించి ఎందుకు చోద్యం చూస్తున్నారో అంతు పట్టడం లేదని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మొరం దందా రెవెన్యూ అధికారులకు తెలిసి చేస్తున్నారా? లేక తెలియక చేస్తున్నారా? తెలియకుండా చేస్తే మంథని పట్టణం నడిబొడ్డున రాకపోకలు సాగిస్తున్న మొరం ట్రాక్టర్లు రెవెన్యూ సిబ్బందికి కనిపించడం లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పత్రికల్లో కథనాలు వస్తే గాని స్పందించలేని పరిస్థితిలో రెవెన్యూ అధికారులు ఉన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అక్రమ మట్టి, మొరం,ఇసుక మాఫియా పై దృష్టి సారించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి భారీగా చేరుతున్న నాయకులు ప్రజలు

– పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ సత్తా చాటాలి

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



**మెట్పల్లి ప్రతినిధి మార్చ్ 25 ( ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ నూరు రోజుల పాలనలో రాష్ట్ర ప్రజలకు గణనీయంగా అభివృద్ధి చేసిందని దీంతో పలు పార్టీల నాయకులు ప్రజలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ఎన్ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అనుక్షణం ప్రజాభివృద్ధికి పరితపిస్తున్నారని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు సీనియర్లతో మంత్రులతో అభివృద్ధిపై సమీక్షిస్తూ ప్రజలకు ఎలా అభివృద్ధి జరగాలో అనుక్షణం అభివృద్ధిపై ఆయా శాఖలకు చెందిన అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడానికి ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ యొక్క సత్తాను చాటాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు, నాయకులు, వీర సైనికుల్లాగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న 6 గ్యారంటీల్లో పలు గ్యారంటీలను ప్రజలకు అందించిందని పేర్కొన్నారు. మరిన్ని గ్యారెంటీలను అతి త్వరలో ముఖ్యమంత్రి తీర్చబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న పార్లమెంట్ అభ్యర్థుల పట్ల కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ అభిమానులు రాజీలేకుండా పోరాటం చేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పలువురిని కోరారు.

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి జాతర



**కథలాపూర్, మార్చి 25(ప్రజాజ్యోతి):** మండలంలోని గంభీర్పూర్ గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహస్వామి జాతర వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణం వేదపండితుల ఆధ్వర్యంలో జరిపారు. కల్యాణ ఘట్టంలోని అన్ని క్రతువులను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గోవింద, నమో నారాసింహ నామస్మరణలతో కళ్యాణ మండపం ప్రాంగణమంతా మారుమోగిపోయింది. నరసింహుని పరిమయోత్సవాన్ని తిలకించి భక్తులు పలకరించారు. అనంతరం భక్తులకు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, గ్రామ మాజీ సర్పంచి సిందూజ శేఖర్, సొసైటీ చైర్మెన్ దాసరి గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జగిత్యాల ఎస్పీ కార్యాలయంలో

## అంబరాన్నంటిన హెూలీ సంబర వేడుకలు

– హెూలీ వేడుకలో పాల్గొన్న జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల క్రైమ్ మార్చి 25 (ప్రజా జ్యోతి) :** జగిత్యాల జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరుపుకున్న హెూలీ సంబరాల వేడుకలు అంబరాన్నంటాయి. సోమవారం ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పాల్గొని జిల్లా ప్రజలకు అధికారులకు సిబ్బందికి హెూలీపండుగశుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూలీ వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ హెూలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపి, రంగులమయం చేయాలనిఎస్పీఆకాంక్షించారు. హెూలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని వేడుకల్లో పాల్గొనేవారు మద్యం సేవించకుండా దానికి దూరంగా ఉండాలని,హెూలీ వేడుకల తర్వాత స్నానాలకు చెరువులు కాలువల దగ్గర జాగ్రత్తవహించాలని సూచించారు.ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలోపండుగనునిర్వహించుకోవాలని సూచించారు. ఈవేడుకల్లో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డీఎస్పీలు రఘుచందర్,ఉమామహేశ్వరరావు, రవీంద్ర కుమార్, ఎసిబి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సి.ఐ లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### హుజురాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం

## యువజన సంఘం ప్రమాణ స్వీకారం



**హుజురాబాద్ / ప్రజా జ్యోతి :** హుజురాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా సుద్దాల హరిశంకర్, ప్రధాన కార్యదర్శిగా నూక శ్రీనివాస్యు, యువజన సంఘం అధ్యక్షులుగా కొడితే నాగరాజు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం జిల్లా అధ్యక్షులు చందా రాజు ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కన్న, కార్యదర్శి శ్రీనివాస్ లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ గారు జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సతీశ్ చింతకింది శ్రీనివాస్ గరేపల్లి శ్రీనివాస్ గారు పుల్లూరి శ్రీకాంత్ బల్లు పున్నం గ్యాస్ చక్రధర్ శివనాధుని వేణుగోపాల్ తాటిపల్లి రాజన్న గ్యాస్ ఉపేందర్ పలువురు వైశ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో హెూలీ సంబరాలు





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 25:** హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రామగుండం కమిషనరేట్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రామగుండం సిపి పాల్గొని పోలీస్ అధికారులకు సిబ్బంది ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం సిపి మాట్లాడుతూ హెూలీ వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ హెూలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపి, రంగులమయం చేయాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్., పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ , జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు , మంచిర్యాల ఏసిపి ఆర్. ప్రకాష్ , ఏ ఆర్ ఎస్ సి పి సురేంద్ర, కమిషనరేట్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఆర్ఐలు, రామగుండం కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడలో అయ్యప్ప భక్తులకు అన్నదానం



**వేములవాడ, మార్చి 25, (ప్రజాజ్యోతి):** శ్రీ అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా సోమవారం వేములవాడలోని అయ్యప్ప భక్తులు ఉదయం అయ్యప్ప ఆలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం రాజన్న ఆలయం ముందు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి సేవకులు మాట్లాడుతూ ప్రతినెల స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా శ్రీ అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతలు వస్తురూపమైన నగదు రూపేనా సహకరించడంతో ప్రతినెల అన్నదానం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూగురి మహేష్,రాచర్ల శ్రీనివాస్, కూరగాయల శ్రీశైలం, పిల్లి శ్రీనివాస్, కచ్చకాయల బాలరాజు,గొడిసేల రాజు,మిట్ట సంతోష్, దూలం సంపత్, రాకేష్, మునిష్, అర్జున్,మిథున్, శ్రీనివాస్, నూగురి రాజేష్,అల్లం సాయి,రాజు,తిరుపతి పాల్గొన్నారు.

## జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో వైభవంగా కుంభాభిషేకం

- హాజరైన జగద్గురు పుష్పగిరి పీఠాధిపతులు, విద్యాశంకర భారతి స్వామి





**జమ్మికుంట, మార్చి 25 (ప్రజా జ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో గత మూడు రోజులుగా మహా కుంభాభిషేకంలో భాగంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా అందులో భాగంగా జగద్గురు పుష్పగిరి పీఠాధిపతులు, విద్యాశంకర భారతి స్వామి చేతుల మీదుగా సోమవారం జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో కుంభాభిషేకం మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.. కుంభాభిషేకం చివరి రోజున స్వామివారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు.. శని, ఆదివారాల్లో జరిగిన హెూమాలకు స్వామి పూర్ణాహుతి గావించారు...అనంతరం ఆలయ శిఖరం పై వేదమంత్రాల మధ్య కుంబాభిషేక కార్యక్రమం నిర్వహించారు.. ఈ వేడుకకు హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్, ఆలయ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్, ఆలయ కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, జగదీశ్వర్, అనుమాస రాజేందర్, వీర రాజు, మామిడాల మనోహర్, శ్రీధర్, శివ, వేలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యి స్వామి వారిని దర్శించుకున్నారు..

## అపర శబరిమలై అయ్యప్ప స్వామి మహా కుంభాభిషేకానికి ఎంపీ బండి సంజయ్ విరాళం

- మహా అన్నదానం కోసం 50,116 విరాళం



**జమ్మికుంట, మార్చి25( ప్రజా జ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవస్థానం 25వ వార్షికోత్సవం సందర్భంగా గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న అపర శబరిమలై అయ్యప్ప స్వామి మహా కుంభాభిషేకానికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ మహానదానం నిమిత్తం 50,116/- రూపాయలను జమ్మికుంట బిజెపి నాయకులచే ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిమల్ల జయేందర్ గురుస్వామి అందజేశారు..భవిష్యత్తులో అయ్యప్ప స్వామి దేవస్థాన అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా వారితో తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, కంకణాల సురేందర్ రెడ్డి, సంపెల్లి సంపత్ రావు, బచ్చు శివన్న, రావుల శ్రీనివాస్, ఎదరపురం అశోక్, శ్రీనివాస్, యమసాని సమ్మయ్య, కైలాసకోటి గణేష్, అయితే యుగంధర్, భూపతి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర నక్షత్ర పర్వదినాన ప్రత్యేక పూజలు



**రుద్రంగి మార్చ్ 25 ప్రజా జ్యోతి:** రుద్ర%శీ%గి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం( ఉత్తరా నక్షత్రం) పురస్కరించుకొని ఆలయంలో పూజలు నిర్వహించారు. స్వామివారిని ఆలయాన్ని మామిడి తోరణాలతో పూలతో సుందరంగా అలంకరించారు. శ్రీ అయ్యప్ప స్వామి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు టెంకాయ లో నెయ్యి వేసి జ్యోతి వెలిగించి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండి మహిళలు భక్తులు పెద్ద ఎత్తున శ్రేయప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా హెూలీ సంబురాలు

**కథలాపూర్, మార్చి 25(ప్రజాజ్యోతి):** మండల ప్రజలు హెూలీ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. గ్రామాల్లో చిన్నా, పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుతూ 'హ్యాపీ హెూలీ' అంటూ శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఆనందంగా గడిపారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండల ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతోనే తాము అధికారంలో ఉన్నామని, వారి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. హెూలీ పండుగ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ సంబరాలు



**పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 25:** హెూలీ పర్వదినం సందర్భంగా సోమవారం ఎలిగేడు మండలం, శివపల్లి గ్రామంలోని తన నివాసంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నియోజకవర్గ నాయకులతో, కార్యకర్తలతో, అభిమానులతో కలిసి హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఇంచార్జ్ ఈవో చంద్రశేఖర్



**మల్యాల, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు దేవస్థానం ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారిగా చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ ఈవో ఇంచార్జ్ గా చంద్రశేఖర్ సోమవారం రోజున బాధ్యతలు చేపట్టారు. కొండగట్టు ఆలయ ఈవో వెంకటేశ్వర్లను అవినీతి ఆరోపణలు విషయంలో సస్పెండ్ చేస్తూ 23 వ తేదీ ఉత్తర్వులు వెలువడగా ఎండోమెంట్ కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ను కొండగట్టు ఆలయ ఈవో ఇంచార్జ్ గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

# అధికార పార్టీలో.. అసలేం జరుగుతోంది?

## 10ఏళ్ల తరువాత అధికారం వస్తే... పట్టునిలుపుకొలేక పోతున్నారా..?

### పెత్తనపోరాటంతో ...పలుచనవుతున్నారా..? అభివృద్ధి పనులతో... వచ్చిన అసలైన తంటా



అశ్వారావుపేట, మార్చి 25, ప్రజాజ్యోతి: రెండు సంవత్సరాలు అధికార పార్టీకి దూరంగా ఉన్నా అప్పటి ఎమ్మెల్యే మెచ్చా అభివృద్ధి పేరుతో మరల అధికార పార్టీ అయినా టిఆర్ఎస్ లో చేరిపోవడంతో ఎమ్మెల్యేతో నడుస్తూ అభివృద్ధి పనుల్లో, సంక్షేమంలో భాగం కావాలనుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిరాశే మిగిలింది. ఈ మధ్యన జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీపై తీవ్ర వ్యతిరేకత అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ రాచరిక పాలన సాగిస్తున్నారన్న భావన క్షేత్రస్థాయిలో బలంగా వెళ్లడంతో.. కాంగ్రెస్ పార్టీ అనుకూల పవనాలతో విజయదుందుబి మోగించి అధికారంలోకి వచ్చింది.

**పెత్తన పోరాటంతో... పలచనవుతున్నారా..?**

10 సంవత్సరాలు అధికారంలో లేకపోవడం..అప్పటి అధికార టీఆర్ఎస్ పార్టీ నుండి అనేక అవమానాలు మధ్య 2023 డిసెంబర్ జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కసిగా అనే పని చేసి మంచి మెజారిటీతో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గెలిపించారనటం సందేహం లేదు. ఎన్నికల కు కొద్దికాలం ముందు బీఆర్ఎస్ నుండి వచ్చిన నాయకులకు పార్టీలో పాతుకుపోయిన కాంగ్రెస్ నాయకులకు పోసకటం లేదనేది బహిరంగంగానే వినపడుతున్న విమర్శ.. ఎన్నికల ముందు చేరిన నాయకులకు పెత్తనం కట్టబెట్టి కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను పట్టించుకోవడంలేదని భావన వారిలో బలంగా వినిపిస్తోంది.. అసలే అటు ఇటుగా ఉన్న వీరికి సంబంధాలను అభివృద్ధి పేరుతో వచ్చిన పనుల పంపిణీలో పాత కాంగ్రెస్ నాయకులకు తీవ్ర అన్యాయం జరిగిందని వారంతా బహిరంగంగానే సమావేశాలు పెట్టుకొని మరీ వారి బాధను వెళ్లగక్కరు. అప్పటికే రెండు మూడు

అధికార పార్టీలో గ్రూపు తగాదాలు సహజం అందునా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే గ్రూపు తగాదాలు ఇంకాస్త ఎక్కువగా ఉంటాయి ఎందుకంటే భావ ప్రకటన స్వేచ్ఛ... అదేనండి వాక్ స్వాతంత్రం కాంగ్రెస్ పార్టీలో ఎక్కువగా ఉంటుంది కాబట్టి... ఇదంతా ఎందుకు అనుకుంటున్నారా.. అసలు విషయానికొద్దాం.. గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేదు 2014 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డిపై అభిమానంతో ఆయన కుమారుడు జగన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించడం తెలంగాణలో పోటీ చేయడంతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎక్కువమంది అప్పుడే పురుడుపోసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన తాటి వెంకటేశ్వర్లు గెలుపులో కీలక పాత్ర పోషించారు. తదనంతర పరిణామాలలో ఆయన అప్పటి అధికార టీఆర్ఎస్ పార్టీలో చేరటంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసేందుకు విముఖత వ్యక్తం చేసి దూరంగానే ఉన్నారు. అనంతరం 2019వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోవడం పొత్తుల్లో భాగంగా టిడిపి నుంచి పోటీ చేసిన మెచ్చా నాగేశ్వరరావు గెలుపుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గట్టిగానే కృషి చేశారు.

గ్రూపులుగా ఉన్న పాత తరం కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలు నిలదీయడంతో వారు ఏకతాటిపైకి వచ్చి కార్యకర్తల కోసం నిలబడతామని, కాపాడుకుంటామని సమావేశాలు పెట్టి కార్యకర్తలకు భరోసా కల్పించినట్లు తెలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కూడా సమన్వయంతో నడుచుకుంటూ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించదామని పాత, కొత్తతరం నాయకులను కలిసి పనిచేయాలని సూచించినట్లు తెలుస్తుంది... ఎమ్మెల్యే మాట విని సరిచేసుకొని సర్దుకుపోతారా పట్టుకోసం బెట్టుకుపోతారా వేచి చూద్దాం..

## ఊరువాడ హెూలీ సంబరాలు

బూర్గంపహాడ్, మార్చి 25, ప్రజాజ్యోతి

హెూలీ సందర్భంగా సోమవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఊరువాడ హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో యువత చిన్న పిల్లలు రంగులు చల్లుకుంటూ కేరింతలతో ఆనందంగా హెూలీ జరుపుకున్నారు.





సారపాక ప్రధాన కూడలిలో యువత పెద్ద ఎత్తున పాల్గొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. తండాల్లో పలువురు మహిళలు నృత్యాలు చేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల నడుమ హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు.

**హెూలీ వేడుకలలో జడ్పిటిసి**

లక్ష్మీపురం గ్రామం నందు గల మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత నివాసం నందు కుటుంబ సభ్యులు తో కలిసి హెూలీ వేడుకలలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెూలీ పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్పాయఅన్నారు, చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసులో వారు ఎంతో సంతోషంగా హెూలీ జరుపుకోవడం ఆనాదిగా వస్తుందఅన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను తమ ఆచార సాంప్రదాయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు, మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెూళీ పండుగ జరుపుకున్న జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి మార్చి 25 ప్రజా జ్యోతి

ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం హెూలీ పండుగ



సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు ఆటాపాటలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. హెూలీ పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హెూలీ పండుగ విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, సాంప్రదాయబద్ధంగా, రసాయన రహిత రంగులతో జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి జీవితం ఇంద్రధనుస్సులో ఉండే సప్తవర్ణ శోభితం కావాలని వారు తెలిపారు.

## ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థిగా తాండ్ర వినోద రావు

ఖమ్మం ప్రతినిధి మార్చి 25 ప్రజా జ్యోతి.

వినోద్ రావు తాండ్ర ప్రజాసేవకు, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలకు అంకితమైన కుటుంబం నుంచి వచ్చారు. రాముడి సేవకు, హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడిన వంశం వారిది. వీరి స్వగ్రామం కొత్తగూడెం – భద్రాద్రి



జిల్లా ముల్కలపల్లి మండలం తిమ్మంపేట. 1930లలో వినోద్ రావు తాత గారు సుదర్శన్ రావు భద్రాచలం రాములవారి ఆలయానికి ట్రస్టీ గా ఉండేవారు. ఆ హెూదాలో ముత్యాల తలంబ్రాలు సమర్పించే వారు. వారు ఆ రోజుల్లోనే మున్షీ వరకు చదివారు.

వినోద్ రావు తండ్రి కృష్ణారావు వకీల్ రావు గా పాల్వంచ ప్రాంతంలోనే కాకుండా జిల్లాలో పేరు పొందారు. వీరి పెదనాన్న టీ వీ నరసింహా రావు జడ్జి గా పనిచేశారు. వినోద్ రావు ఇంటర్ వరకూ పాల్వంచలో చదువుకున్నారు. డబుల్ పోస్ట్ గ్రాడ్యుయేట్. అమెరికా లో మంచి ఉద్యోగం చేసినా, స్థిరపడడానికి మంచి అవకాశం ఉన్నా మాతృ భూమి మీద ప్రేమతో, ఇక్కడి ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో తిరిగివచ్చారు.

వినోద్ రావు గత దశాబ్దానికి పైగా సోషల్ వర్కర్ గా పలు స్వచ్ఛంద సంస్థలలో ఉన్నత బాధ్యతలు సమర్థంగా నిర్వహించి పేదలకు సేవ చేశారు. ఆయన రియల్ ఎస్టేట్ రంగంలో ఉంటూనే 2015 నుంచి 2021 వరకూ ఏకలవ్య ఫౌండేషన్ తరఫున విద్య, ఆరోగ్యం, ఉపాధి, వ్యవసాయం వంటి రంగాల్లో సేవలందించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక గ్రామాల్లో వారి నాయకత్వంలోని ఫౌండేషన్ అద్భుతమైన సేవ చేసింది. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా లో గిరిజనుల అభ్యున్నతి కోసం చేసిన కృషి పలువురి ప్రసంశలు అందుకుంది. ప్రత్యేక విద్యా కార్యక్రమం ద్వారా రెండు రాష్ట్రాల్లో 24 జిల్లాల్లో బడుగు, బలహీన, నిరుపేద కుటుంబాలకు సేవ చేస్తున్నారు.

డాక్టర్ రామానాయుడు ఏకలవ్య ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం చైర్మన్ గా 2017 నుంచి జనవరి 2024 ఆయన అందించిన అద్భుత సేవలు ప్రశంసలు అందుకున్నాయి.

ముప్పేట దాడికి గురవుతున్న హిందూ సమాజ సేవకు వీరు నడుం బిగించారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి పథంలో దూసుకు పోవడంతో స్ఫూర్తి పొంది, ఈ మహా క్రతువులో తన వంతు పాత్ర పోషించేందుకు, ప్రత్యక్ష రాజకీయాల ద్వారా ప్రజా సేవ కొనసాగించేందుకు ఉత్సుకతతో ఉన్నారు.

## నిరుపేదలకు అండ చేయూత ట్రస్ట్...

బూర్గంపహాడ్, మార్చి 25, ప్రజాజ్యోతి

నిరుపేదలకు అండగా చేయూత ట్రస్ట్ నిలబడుతుందని ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మొరంపల్లి గ్రామంలో చేయూత ట్రస్ట్ నూతనంగా



రిజిస్ట్రేషన్ పొందడంతో గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు రిజిస్ట్రేషన్ పత్రాన్ని అనంతరం ఆయన మాట్లాడుతూ చేయూత ట్రస్ట్ ఒక లక్ష్యంతో ముందుకు వెళ్తుందని ప్రధానంగా విద్య వైద్య రంగాలను ఎంచుకొని నిరుపేద కుటుంబాలను గుర్తించి అవసరమైన చోట హార్దికంగా సహకారాలు అందిస్తూ చెయ్యి పట్టుకొని నడిపిస్తూ భవిష్యత్ తరాలకు చేయూత సేవలు ప్రతి ఒక్కరిలో సహాయం చేసే గుణం బయటకు వచ్చే విధంగా చేయూత ట్రస్ట్ అడుగులు వేస్తున్నారు. నిరుపేద కుటుంబం అనారోగ్యంతో ఆసుపత్రి పాలైనప్పుడు వారికి అండగా నిలబడి ఆర్థిక సహాయం చేయడంతో పాటు పలువురి దాతల సహకారం కూడా అందే విధంగా చేయుత ట్రస్ట్ మార్గం చూపుతుందన్నారు. గత ఏడాదిగా చేయూత ట్రస్ట్ చేస్తున్న సేవలు పట్ల ఎంతో ఆత్మ సంతృప్తి కలిగించిందన్నారు. భవిష్యత్తులో కూడా చేయూత ట్రస్ట్ సేవలు జిల్లా స్థాయిలో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, కే. నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి గాదె నర్సిరెడ్డి, ట్రెజరరీ పుట్టి రాజేష్, గౌరవ అధ్యక్షులు కైపు రామచంద్రారెడ్డి, కైపు చిన్న నాగిరెడ్డి, కార్యవర్గ సభ్యులు కామిరెడ్డి వెంకట్రెడ్డి, మేడ లక్ష్మిరెడ్డి, సెనగ మల్లేస్వరరావు, మూల లక్ష్మిరెడ్డి, మోహన్ బాబు, కిషన్, బాలు, కామసాని సాయి శ్రీనాథ్, కే. నరసింహారెడ్డి, డా.రాజశేఖర్ రెడ్డి, అనీఫ్, సాయిబాబు, వెంకటరమణారెడ్డి, కామిరెడ్డి వెంకట నాగిరెడ్డి, దినేష్ రెడ్డి, ఆవుల రవీందర్ రెడ్డి, నిమ్మల గణేష్, బొబ్బల వెంకటరామిరెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి, వి.వి.వి.సత్యనారాయణ. శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం మండల కమిటీ సభ్యులు గామాసు జోగయ్య సతీమణి అనారోగ్యంతో మృతి

ఎర్రుపాలెం, మార్చి 25, ప్రజాజ్యోతి:

మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ గామాసు జోగయ్య సతీమణి నారాయణమ్మ (36) రెండు రోజులగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా మెరుగైన వైద్యం కోసం ఆదివారం ఖమ్మం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. వైద్యం అందిస్తుండగా సోమవారం మృతి చెందారు. జోగయ్యకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతి చెందిన విషయం తెలియగానే సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పార్టీ నాయకులతో కలిసి మృత దేహంపై సిపిఎం పార్టీ జెండాను కప్పి ఘననివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సీలం నరసింహారావు, మధిర టౌన్ కమిటీ సభ్యులు పడకండి మురళి, బుచ్చిరెడ్డిపాలెం మాజీ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎర్రమల శ్రీనివాసరెడ్డి, మండల కమిటీ సభ్యులు గొల్లపూడి కోటేశ్వరావు, నల్లమోతు హనుమంతరావు, జార్జి టెన్షన్, షేక్ లాల, ఆంగోత్ వెంకటేశ్వర్లు, రామిశెట్టి సురేష్,



బేతి శ్రీనివాసరావు, గౌర్రాజు రాములు, కూడలి నాగేశ్వరరావు, తాళ్లూరి వెంకటనారాయణ, కాలేశ్వర రావు, సుబ్బారెడ్డి, కోలా రాములు, కిషోర్, ప్రతాపరెడ్డి, అనుమోలు కోటేశ్వరరావు, నాగులవంచ వెంకట్రామయ్య, సగ్గుర్తి సంజీవరావు, షేక్ నాగుల మీరా, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజాన్ని కించపరిస్తే సహించేది లేదు ... తస్మాత్ జాగ్రత్త

### టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా కమిటీ

ఖమ్మం ప్రతినిధి మార్చి 25 ప్రజా జ్యోతి.

శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల తదుపరి ఫోర్త్ ఎస్టేట్ గా భావించేది జర్నలిజం రంగం. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజాసమస్యల్ని ప్రభుత్వ పాలసీని తెలియపరిచేదే ఫోర్త్ ఎస్టేట్ రంగం గా భావిస్తుంటాం. కానీ తాజా పరిణామాలు చూస్తుంటే విలేకరి వృత్తిని కించపరిచే విధంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వ్యవహరిస్తుంది. ప్రజాస్వామ్యంలో ఇది తగునా. ఎక్కడైనా అన్యాయం జరిగిన చోట ప్రజలకు సమస్య వస్తే అక్కడ అత్యాశకు, డబ్బులకు ఆశపడకుండా నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురితం చేస్తారు ప్రచురణ అవుతుంది. అయినంత మాత్రాన ఫోర్త్ ఎస్టేట్ రంగాన్ని కించపరచటం ఎందుకనేది వాళ్ళ విజ్ఞతకే వదిలేయాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విలేకరులకు కనీస వేతనం ఇవ్వడం లేదు. వృత్తిపై ఆధారపడుతూ లక్షలాదిమంది దేశ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వ ఉద్యోగాలు రాక వృత్తినే ఆధారం చేసుకొని బతుకులు వెళ్లదీస్తున్న దుస్థితి ప్రస్తుతం నెలకొంది.

డాక్టర్ల లాగా లగ్జరీ లైఫ్ రిపోర్టర్లకు లేదు. పేషెంట్లకు ఆరోగ్య సేవలు అందిస్తున్నామనే మాటున పేషెంట్లను ఆర్థికంగా దోచుకుంటూ కొందరు డాక్టర్లు రష్యన్ డిగ్రీల పేరుతో అనవసర మందులను అంటగడుతూ బహుళ అంతస్తుల బిల్డింగులు కడుతూ దోపిడీకి పాల్పడే మీరు గొంగట్లోనే తింటూ వెంట్రుకలు వేరుకునే చందంగా... దొంగే దొంగ దొంగ అన్న విధంగా ఉంది. కనీసం సొంత గూడు లేని విలేకరుల పరిస్థితి సమాజానికి తెలియదా.... అనతి కాలంలోనే కోట్లకు పడగలెత్తే డాక్టర్ల పరిస్థితి సమాజానికి తెలియకుండా ఉంటుందా... వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేసి నోటీసులు ఇచ్చిన సందర్భంగానే విలేకరులు వార్త రాశారా... సొంతంగా కావాలనే ఇంటెన్షన్ తోనే మీపై బురద చల్లడానికి వార్త రాశారా ....అర్థం చేసుకునే స్థాయి మీకు ఉందనే అనుకుంటున్నాం... అయినా ఇంకా తవ్వితే మీ కుంభకోణాలు ఎన్నో బయటకు వస్తాయన్న విషయం మీకు తెలుసు మాకు తెలుసు...ఆర్ఎంపీలకు కమిషన్లు ఇవ్వడం, రోగులకు ఫీజుల పేరుతో, ఓపి పేరుతో ఫీజులను బాధడం, చిన్న అనారోగ్య సమస్య తలెత్తినా పరీక్షల పేరుతో వేలాది రూపాయలు బాదడం ఎంతవరకు సమంజసమో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆలోచించాలి కొంSsAT ýyñksSATeT nsAOÛjáTonగా, నిష్పక్షపాతంగా వార్తలు వెలుగులోకి తీసుకురావడం తప్పా? అంతేకానీ అందరిపై ముద్ర వేసే విధంగా వృత్తినే కించపరుస్తూ వివిధ గ్రూపులలో ఏదో ఒక ప్రెస్ నోట్ లాగా మేటర్ పెట్టి వేయటం, అసభ్య పదజాలాన్ని ఉపయోగించడం ఎంతవరకు సమంజసం . మనది ప్రజాస్వామ్య దేశం ఒకవేళ మీరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున ఖండన ఇవ్వాలనుకుంటే మీకు లెటర్ హెడ్ ఉంటుంది, కార్యవర్గము ఉంటుంది, లెటర్ హెడ్ మీద మీ వైఖరి ఏమిటో తెలుపుతూ అందరూ సంతకాలు చేసి ప్రెస్ కు రిలీజ్ చేస్తే దానికి ఓ విలువ ఉంటుంది. మీ వివరణ కూడా ప్రచురిస్తాం. ప్రజాస్వామ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ కి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అంతేకానీ వృత్తినే కించపరిస్తే సహించేది లేదు. జర్నలిస్ట్ యూనియన్లు ఐక్యంగా ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త .

## రాష్ట్ర ప్రజలకు హెూలి శుభాకాంక్షలు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం మార్చి 25 ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హెూలి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే హెూలి పండుగను రాష్ట్ర ప్రజలు సోమవారం కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. హెూలి పండుగ అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా సాగాలన్న సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని, సంతోషం, ఔన్నత్యం, ఉల్లాసం, ఆనందాల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని, కొత్త శక్తిని శాంతి సౌఖ్యాలు నింపాలన్నారు. పిల్లా పెద్దా తేడా లేకుండా సింగిడి రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హెూళీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందన్నారు. బేధభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల హామీల అమలుతో సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందన్నారు. ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరిసేదాకా తమ కృషి కొనసాగుతూనే వుంటుందని తెలిపారు.

## ఘనంగా హెూలీ వేడుకలు

ముదిగొండ మార్చి 25(ప్రజా జ్యోతి):

మండలంలోని వివిధ గ్రామాల్లో హెూలీ పండుగను పురస్కరించుకొని



ప్రజలు,యువతి,యువకులు,చిన్నారులు మహిళలు హెూలీ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆనంద ఉత్సవాల మధ్య యువకులు చిన్నారులు మహిళలు రంగుల చల్లుకొని సంతోషాన్ని వెల్లబుచ్చారు.

## కమలాపురం అంకమ్మ తిరునాళ్ల ప్రారంభం

ముదిగొండ మార్చి 25(ప్రజా జ్యోతి):

మండలంలోని కమలాపురంలో అంకమ్మ,మహాలక్ష్మి మద్దిరావమ్మ దేవాలయంలో



సోమవారం అంకమ్మ తిరునాళ్ల ప్రారంభమైంది. అంకమ్మ జాతర ఐదు రోజులపాటు కొనసాగుతుంది. ఈజాతరలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు తో పాటు, నేలకొండపల్లి, చింతకాని మండలాల వాసులు అధికసంఖ్యలో హాజరవుతారు. ఈసందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు దేవాలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈనెల 30న జాతర ముగియనున్నది.

## తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా హెూలీ సంబరాలు

తిరుమలాయపాలెం, మార్చి 25, ప్రజాజ్యోతి :

తిరుమలాయపాలెం మండలంలో సోమవారం హెూలీ వేడుక సంబరాలు అంబరాన్నంటాయి ప్రహ్లాదుడు అగ్నిలో ఆహుతి కాకుండా తప్పించబడి హెూలీ అనే రాక్షసి అగ్నిలో ఆహుతైన సందర్భంగా చెడుపై మంచి విజయం సాధించినందుకు ప్రతీకగా హెూలీ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది ఈ సందర్భంగా మండలంలోని తిరుమలాయపాలెం, బచ్చోడు, సుబ్లేడు, బీరోలు, జల్లేపల్లి, పాతర్లపాడు, సోలిపురం, కాకరవాయి, కొక్కిరేణి, జూపెడ హస్నాబాద్, గ్రామాలలోని పిల్లలు, పెద్దలు, యువతీ, యువకులు, మహిళలు కులమతాలకు అతీతంగా రంగేళిని ఘనంగా జరుపుకున్నారు తదుపరి ఆటపాటలతో సందడి చేశారు హెూలీ సంబరాలు ఆహ్లాదకరంగా ముగిశాయి.



# ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

మొదటిపేజీ తరువాయి..

పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొ÷ల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ ప్రొ÷ల్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ ప్రొ÷ర్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయన్నారు. దీని వల్ల వారు ఏ



వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. ఆర్టీసీ కళాభవన్‌లో జరిగిన సన్మాన సభలో రాజకీయాల్లో ఎలా ఎంట్రీ ఇచ్చారో కూడా మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. తన తండ్రి శ్రీపాదరావు మరణం తర్వాత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. తన తల్లి జయశ్రీ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. 25ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించినట్టు చెప్పారాయన. కాంగ్రెస్ పార్టీలో సేవలు అందించాలంటే చాలా సహనం ఉండాలని.. మంథని ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం... తనకు గన్‌మెన్‌ను తొలగించినా.. భయపెట్టే ప్రయత్నం చేసినా.. వెనకడుగు వేయలేదన్నారు. హంగూ ఆర్భాటాలకు పోకుండా సాధారణ వ్యక్తిగానే పనిచేశానని చెప్పారు. హౌస్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ కిషన్‌రావు, వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ మాజీ అధ్యక్షుడు వి.నాగభూషణం, నడిపెల్లి వేణుగోపాల్‌రావు, ఇనుగాల భీమారావులు మంత్రికి జ్ఞాపిక అందజేసి సత్కరించారు. సభలో మాజీ ఎంపీ సుగుణకుమారి, వైదిక సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణతోపాటు పలువురు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యేల కోసం ఎమ్మెల్యేల క్వార్టర్లలోని డిస్పెన్సరీలతోపాటు అన్ని ఆసుపత్రుల్లో చికిత్సకు అనుగుణంగా మెడిసన్ సరఫరా చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యేలు రాజేశంగౌడ్, ఆంజనేయులు, సత్యనారాయణ గౌడ్‌తోపాటు పలువురు ఆదివారం మంత్రిని ఆయన ఆఫీసులో కలిశారు. మెడిసిన్ సరఫరాలో కొరతను తీర్చాలని కోరారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు వెంటనే స్పందించారు. మెడిసిల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

# సమస్త విజ్ఞాన సర్వస్వం పాలకురికి సోమనాథుడు

## ఆదికవి సోమనాథుని 785 వ దీపారాధన

తెలంగాణ ఆదికవి పాలకురికి సోమనాథుడు (క్రీ శ 1160-1240). ముప్పది దాకా భిన్న కృతులు వెలయించిన ప్రతిభా శాలి, ప్రయోగ శీలి. పుట్టింది పాలకుర్తి గ్రామం. ఇప్పటి జనగామ జిల్లాలో ఉంది.



తెలంగాణ ఆది కవి పాలకురికి సోమనాథుడు

ఆనాటి శివశరణులు అందరి వలెనే సోమనాథుడు కూడా బసవేశ్వరుని భక్తి తమకంలో శ్రీశైలం చేరుకొన్నడు. శ్రీశైలంలో "బసవపురాణం"ను, త్రిపురాంతకంలో "పండితారాధ్య చరిత్ర"ను పరిపూర్తి చేసిండు. తమ ఇలువేలుపు పాలకుర్తి సోమన్న పేర "సోమనాథ స్తవం" వ్రాసిండు. సమస్త విషయ విజ్ఞాన సర్వస్వం సోమనాథుడు. నమ్మిన మతాన్ని ఒప్పించే క్రమంలో "అన్యవాద కోలాహలుడు". తను ఎంత పండితుడైనను గురు జంగమ శుశ్రూష అనిన ఆసక్తి. సోమనాథుడు భృంగి అవతారము కదా! శివ మహిమ్న మకరందం గ్రోలుట అనిన అమిత ప్రీతి. శరణి సర్వశీల చెన్నమ్మ బోధనల గురించి విన్నడు. ఆమె కూడా సోమనాథుని ప్రతిభా విశేషాలు, భక్తి ప్రపత్తుల గురించి తెలిసి కొని ఆహ్వానించింది. చెన్నమ్మ కల్య

గ్రామం చెంత గుట్ట మీద గుహలో ఉండెడిది. కల్య గ్రామం నేటి బెంగళూరుకు పశ్చిమ దిశగా 65 కిలో మీటర్ల దూరాన రామనగర జిల్లా మాగడి తాలూకాలో ఉన్నది. సోమనాథుడు సకుటుంబంగా



పాలకుర్తి లో నిర్మించిన సోమనాథ కళాక్షేత్రం

కల్య చేరుకొన్నడు. చెన్నమ్మ ప్రవచనాల ప్రభావం, ఆదర అభిమానాలతో అక్కడనే ఉండి పోయిండు. వృద్ధాప్యం కూడా తోడయ్యింది. సోమనాథుడు వికారి ఫాల్గుణ పౌర్ణిమ నాడు కల్య లోనే లింగైక్యం అయ్యిండు. కల్లేశ్వర మందిరం దారిలో ద్వారానికి కుడి వైపు సోమనాథుని ఖననం చేసి, నల్లటి రాతి పలకలతో సమాధి నిర్మాణం చేయించిండ్రు. సోమనాథుని కుటుంబం కల్యలోనే ఉండి పోయింది. కల్లేశ్వర మందిరం గుట్టకు తూర్పు వైపు కొద్ది ఎగువన గుండ్ల సముదాయం మధ్యన పొందించిన గుహాలయం. గుట్ట మీద అందమైన శిలా మంటపం, ఆ తరువాత జంగమ మఠం ఉంటయి. చెన్నమ్మ, చెన్నమ్మ కుమారుడు లింగైక్యం చెందిన పిమ్మట సోమనాథుని వారసులే ఈ జంగమ మఠం గురు పీఠాన్ని చేపట్టింద్రు. ఈ జంగమ మఠంలోని

గద్దుగె (గోరి/ సమాధి) లలో చెన్నమ్మ, చెన్నమ్మ కుమారుడు, సోమనాథుని కుమారుడైన చతుర్ముఖ బసవేశ్వరుడు, ఇంకా మరికొందరి గద్దుగెలు ఉన్నయి. ఈ మఠానికి చివరి గురువుగ వ్యవహరించినది సిద్ధలింగ ఆరాధ్య (1922-1993). ఆయన గద్దుగెను కూడా అందులోనే నిర్మించిండ్రు. ఇన్ని తరాలుగ మఠంలో స్థిరపడ్డ వారి కుటుంబం ఇప్పుడు కల్య గ్రామంలో ఉంటున్నది. కుటుంబీకులు ప్రత్యేక దినాలలో మఠానికి వెళ్లి పూజలు చేస్తరు. ఇప్పటికీ సడలని విశ్వాసంతో వారు



సిద్ధలింగ ఆరాధ్య



సోమనాథుడి వారసులు రేణుకా ప్రసాద్

కల్యలో నివసిస్తున్నరు. కల్యకు వెళ్ళిన సందర్శకులు ఆయన కుమారుడు రేణుకా ప్రసాద్ ను కలిసి వస్తరు. పాలకురికి సోమనాథుని సమాధి గురించి విశేష పరిశోధన చేసిన వ్యక్తి ప్రముఖ కన్నడ సాహిత్య చరిత్రకారుడు ఎం చిదానంద మూర్తి. ఇంకా సి పి బ్రౌన్, బండారు తమ్మయ్య, వేటూరి ఆనంద మూర్తి, వెల్చేరు నారాయణరావు, వేణుముద్దల నరసింహారెడ్డి, జి ఎస్ మోహన్, ఆర్వీయెస్ సుందరం, ధూపం బసవనాగయ్యలు సోమనాథుని జీవిత సాహిత్యాలపై ఎన్న తగిన ప్రముఖులు. శిష్టా శ్రీనివాస్, వివేక్ ముత్తురామలింగం, శివకుమార్ మఠ్ లు తమ కల్య క్షేత్ర పర్యటనలో నమోదు చేసిన సమాచారం పాఠకులకు, పరిశోధకులకు ప్రయోజనకరంగా ఉంది. సంతోషకరమైన విషయం ఏమిటంటే, కల్య గ్రామంలో వయోవృద్ధుల నుండి యువకుల వరకు సోమనాథుని సమాధి గురించి తెలుసు. అక్కడ ఏటా ఫాల్గుణ పౌర్ణమికి సోమనాథుని సమాధి వద్ద దీపారాధన చేస్తరు.

ఇంక, సోమనాథుని జన్మస్థలం అయిన పాలకుర్తిలో ఆ కాలంలోనే ప్రతినిధి సమాధి మందిరం నిర్మించుకున్నరు ఆయన అనుయాయులు. 1957లో ఆ గుడిని జంగమ పెద్ద వీరయ్య జీర్ణోద్ధరణ చేసిండు. వీరయ్య తన సమాధిని ఆ గుడి



కల్యలో సోమనాథుని సమాధి

వెనుకనే నిర్మింప చేసుకొన్నడు. తెలుగు విశ్వవిద్యాలయం సోమనాథుని విగ్రహం ప్రదానం చేసింది. దానిని సోమేశ్వరస్వామి గుట్ట సమీపంలో క్రీ శ 2002 సంవత్సరంలో ఆవిష్కరణ చేసింద్రు. తెలంగాణ ప్రభుత్వం చెక్కించిన సోమనాథుని భారీ శిలా విగ్రహం, సోమనాథ కళా క్షేత్రం నిర్మించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది, తుది మెరుగులు అద్ది 2023 సెప్టెంబర్ 4 న ఆవిష్కరణ జరిగింది. "సోమనాథ కళా పీఠం" సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఫాల్గుణ పౌర్ణమికి పాలకుర్తిలో సోమనాథుని దీపారాధన జరుగుతున్నది. ఈ 2024 మార్చి 25 నాడు జరిగేది సోమనాథుని 785 వ దీపారాధన!



డాక్టర్ రాపోలు సత్యనారాయణ
ఫోన్: 9440163211

# పార్లమెంట్‌కు మాజీ సిఎం కిరణ్ కుమార్

మొదటిపేజీ తరువాయి..

సోము వీర్రాజుకు నిరాశే మిగిలింది. ఏపీలో టీడీపీ, జనసేనతో పొత్తులో భాగంగా బీజేపీకి 6 లోక్ సభ, 10 అసెంబ్లీ స్థానాలు కేటాయించారు. ఈ క్రమంలో రాష్ట్రం నుంచి పోటీ చేసే ఎంపీ అభ్యర్థులను ప్రకటించింది. తెలంగాణలోని రెండు ఎంపీ స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసింది. రాజమహేంద్రవరం - పురంధేశ్వరి, అనకాపల్లి - సీఎం రమేశ్, అరకు - కొత్తపల్లి గీత, రాజంపేట - కిరణ్ కుమార్ రెడ్డి, తిరుపతి (ఎస్సీ) - వరప్రసాద్,



నరసాపురం - శ్రీనివాస్ వర్మకు కేటాయించారు. తెలంగాణలో 2 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను బీజేపీ అధిష్టానం ఖరారు చేసింది. వరంగల్ (ఎస్సీ) స్థానానికి ఆరూరి రమేష్, ఖమ్మం నుంచి తాండ్ర వినోద్ రావుకు టికెట్లు కేటాయించారు. ఎట్టకేలకు ఆరూరి రమేశ్ సీటు దక్కించుకున్నారు. కమ్మంలో జలగం ప్రసాదరావు టిక్కెట్ ఆశించారు. మరోవైపు నామా నాగేశ్వర రావు పార్టీలో చేరుతారని, ఆయనకు టిక్కెట్ కేటాయిస్తారని భావించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై .. ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ కే సురేంద్రన్ పోటీ పడనున్నారు. 2009 నుంచి వయనాడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీనే విజయం సాధిస్తున్నది. 2019 జనరల్ ఎలక్షన్స్‌లో సురేంద్రన్ పత్థనంమిట్ట స్థానం నుంచి పోటీ చేశారు. 2016 ఎన్నికల్లో మంజేశ్వరం అసెంబ్లీ స్థానం నుంచి సురేంద్రన్ 89 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2019లో జరిగిన బైపోల్స్ లో పోటి చేసి ఓటమి చెందారు. 2020లో కేరళ బీజేపీ చీఫ్‌గా నియమితుడయ్యారు. శబరిమలలో మహిళల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ ఆయన ఆందోళనలు చేపట్టారు. కేరళలోని తిరువనంతపురం తర్వాత వయనాడ్ స్థానం కీలకంగా మారింది. తిరువనంతపురంలో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎంపీ శశి థరూర్ మధ్య పోటీ జరగనున్నది.

# కేజ్రీవాల్‌కు రూ. 133 కోట్లు ఇచ్చాం

మొదటిపేజీ తరువాయి..

హ్యాండిల్ చేయవచ్చు. ప్రస్తుతం ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పరిస్థితి కూడా అంతే. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు సీఎం అరవింద్ కేజ్రీవాల్. ఆయనపై సంచలన వ్యాఖ్యలు చేశారు ఖలిస్తాన్ గ్రూప్ నేత గురుపత్వంత్ పన్నూ. ఖలిస్థాన్‌కి చెందిన గ్రూప్‌ల నుంచి దాదాపు రూ. 133.54 కోట్ల రూపాయలను పార్టీ కోసం కేజ్రీవాల్ తీసుకున్నారని ఆరోపించారు. అదీ 2014 నుంచి 2022 మధ్యకాలంలో ఈ తతంగం జరిగిందన్నారు. దీనికి బదులుగా ఢిల్లీ బ్లాస్ట్ కేసులో దోషిగా ఉన్న భుల్లర్‌ను



విడుదల చేస్తామని హామీ ఇచ్చారని పన్నూ చెప్పుకొచ్చారు. ఇంతకీ భుల్లర్ ఎవరు? 1993లో ఢిల్లీలో భుల్లర్ చేసిన బాంబు దాడిలో 9 మంది చనిపోగా, 31 మంది గాయపడ్డారు. మరోవైపు ఈడీ కస్టడీలో ఉన్న సీఎం కేజ్రీవాల్ గురించి ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. మద్యం పాలసీ రూపొందించే క్రమంలో ఆయన ఉపయోగించిన ఫోన్ గురించి ఈడీ అధికారులు గుచ్చి గుచ్చి ప్రశ్నించినట్టు తెలుస్తోంది. అయితే ఆ ఫోన్ ఎక్కడుందో తనకు తెలీదంటూ రిప్లై ఇచ్చినట్టు సమాచారం. ఫోన్ గురించి దాదాపు నాలుగు గంటలపాటు ఈడీ ప్రశ్నించినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ కుంభకోణంలో దాదాపు 170 ఫోన్లు మిస్ అయ్యాయని, కేజ్రీవాల్ వినియోగిస్తున్న చరవాణి 171వ ఫోన్ అని ఈడీ వర్గాలు చెబుతున్నమాట. ఈ కేసుకు సంబంధించి 17 ఫోన్లలో డేటాను ట్రేస్ చేసినట్టు తెలుస్తోంది. మొత్తానికి లిక్కర్ కేసు గురించి రోజుకో విషయం వెలుగులోకి వస్తోంది. మరోవైపు కేజ్రీవాల్‌ను చూసి ప్రధాని నరేంద్రమోదీ భయపడుతున్నారని శివసేన ఉద్ధవ్ వర్గానికి ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు. జైలు నుంచే విధులు నిర్వహించడంతో బీజేపీకి ఆయన మరింత ప్రమాదకరంగా మారారని చెప్పారు. ప్రజలకు ఆయన చెప్పేది వినటమేకాదు, మద్దతుగా వస్తారని మనసులోని మాట బయటపెట్టారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ జైలుకు వెళ్లిన నాయకులు తిరిగి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు సంజయ్‌రౌత్.

# బిజెపిలో చేరిన గాలి జనార్ధన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

మల్లేశ్వరంలోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర నేతల సమక్షంలో గాలి జనార్ధన్ రెడ్డి కమలం పార్టీలో చేరబోతున్నానని వెల్లడించారు. తన పార్టీ.. కల్యాణ రాజ్య ప్రగతి పక్ష(కేఆర్‌పీపీ)ని బిజెపిలో విలీనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. తనతోపాటు పార్టీ నేతలంతా బిజెపిలో చేరుతారని చెప్పారు. ఇటీవల ఢిల్లీలో హోంమంత్రి అమిత్ షాని కలిశారు. ఈ సందర్భంగా బిజెపిలో తన పార్టీ విలీన అంశంపై అమిత్ షాతో ఆయన చర్చించినట్లు తెలుస్తోంది. బిజెపికి బయట నుంచి మద్దతు ప్రకటించడం కంటే పార్టీని విలీనం చేయడానికి నేతలంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారని గాలి జనార్ధన్ రెడ్డి తెలిపారు. బిజెపి అనేది మా రక్తంలోనే ఉందని.. మళ్లీ పార్టీలో చేరి సాధరణ కార్యకర్తగా పని చేస్తానన్నారు. మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అయ్యేందుకు తాము కృషి చేస్తామని ఆయన చెప్పారు. తిరిగి సొంత పార్టీలోకి రావడం ఆనందంగా ఉంది. దేశంలో మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యేందుకు తనవంతుగా సహకారం అందిస్తా. బీజేపీలోకి ఎలాంటి షరతులు లేకుండా వచ్చా. పార్టీలో తనకు ఎలాంటి పదవి వద్దు. పార్టీ విలీనం చేసే ముందు కార్యకర్తల అభిప్రాయం తీసుకున్నా. అండగా ఉంటారని హామీ ఇచ్చారు. బీజేపీ తనకు తల్లి వంటిది అని' గాలి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఆయన పార్టీలో చేరడంతో బీజేపీ బలోపేతం అయ్యింది. జనార్దన్ సతీమణీ, అతని స్నేహితులు బీజేపీలో చేరడం శుభపరిణామం. ఇది కర్ణాటక బీజేపీకి కలిసి వస్తోంది. లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 28 సీట్లను బీజేపీ గెలుస్తుంది. జనార్దన్‌ను హృదయ పూర్వకంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నా అని సీనియర్ నేత యడియూరప్ప అభిప్రాయ పడ్డారు.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు జనార్దన్ రెడ్డి బీజేపీని వీడి కర్ణాటక రాజ్య



ప్రగతి పక్ష పార్టీని ఏర్పాటు చేశారు. గంగావతి నియోజకవర్గం నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు. లోక్ సభ ఎన్నికలకు ముందు పార్టీని బీజేపీలో విలీనం చేశారు. యడియూరప్ప కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జనార్దన్ రెడ్డి మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత మైనింగ్ కుంభకోణంలో జనార్దన్ రెడ్డి జైలుకు కూడా వెళ్లి వచ్చారు.


లోక్ సభ ఎన్నికల వేళ కర్ణాటకలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్ణాటక రాజ్య ప్రగతి పక్ష పార్టీ భారతీయ జనతా పార్టీలో విలీనం అయ్యింది. కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర సమక్షంలో పార్టీని విలీనం చేస్తున్నట్టు మైనింగ్ వ్యాపార దిగ్గజం గాలి జనార్దన్ రెడ్డి ప్రకటించారు. ఆయనతోపాటు భార్య అరుణ లక్ష్మీ బీజేపీలో చేరారు. లోక్ సభ ఎన్నికల వేళ కర్ణాటకలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్ణాటక రాజ్య ప్రగతి పక్ష పార్టీ భారతీయ జనతా పార్టీలో విలీనం అయ్యింది. కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర సమక్షంలో తన పార్టీని విలీనం చేస్తున్నట్టు మైనింగ్ వ్యాపార దిగ్గజం గాలి జనార్దన్ రెడ్డి ప్రకటించారు.

# ఉరి వేసుకుని నాంపల్లి కోర్టు జడ్జి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి..

ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భార్య భర్తను హింసించడం, భర్త భార్యను హింసిస్తున్న కేసులు తరచూ కోర్టు తీర్పుల్లో వింటూనే ఉన్నాం. అయితే మారుతున్న కాలంతో పాటు సమస్యలు కూడా తలకిందులు అవుతున్నాయి. అప్పట్లో భర్తలు భార్యలను వేధిస్తున్న కేసులు, గృహహింస వంటివి ఉండగా.. ఇప్పుడు భార్యలే భర్తలను వేధిస్తున్న కేసులు పెరిగిపోతున్నాయి. భార్తలతో గొడవలు పడడం, కావాల్సిన దాని కోసం ఎదురు తిరగడం వంటి సమస్యలతో మానసిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.కోర్టులో ఇలాంటి కేసులకు తీర్పు చెప్పాల్సిన న్యాయమూర్తులు కూడా ఇటువంటి ఘటనలకు బలైపోతున్నారంటే నమ్మశక్యం కావడం లేదు. కానీ ఈ ఘటన గురించి తెలిస్తే నమ్మాలనిపిస్తుంది. కోర్టులో ఎన్నో విడాకులు కేసులు, భార్య భర్తల గొడవలు, కొట్లాటలు, ఆస్తులు వంటి కేసుల్లో తీర్పులు ఇచ్చిన ఓ న్యాయమూర్తి (జడ్జి) తనకు తానే ఉరిశిక్ష వేసుకున్నాడు. తరచూ ఎన్నో క్లిష్టమైన కేసులకు తీర్పు ఇచ్చే జడ్జి కూడా ఈ పరిస్థితికి బలికావడం

రాష్ట్రంలో సంచలనంగా మారింది. భార్య, భర్తల మధ్య ఏర్పడిన గొడవలతో న్యాయమూర్తి తనకు తానే ఉరిశిక్ష వేసుకున్నాడు. ఆదివారం మరోసారి భార్యభర్తలు గొడవ పడడంతో మణికంఠ ఉ



రివేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఘటన హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేట్ పోచమ్మ బస్తీ శ్రీనిధి రెసిడెన్సీలో వెలుగుచూసింది. మణికంఠ అనే వ్యక్తి నాంపల్లి కోర్టులో ఎక్సైజ్ మేజిస్ట్రేట్‌గా నిర్వహిస్తున్నారు. మణికంఠకు ఏడేళ్ల క్రితం మహబూబ్ నగర్‌కు చెందిన లలితతో వివాహం జరిగింది. వీరికి ఓ కుమారుడు కూడా ఉన్నాయి. అయితే ఇద్దరి మధ్య గత రెండేళ్లుగా మనస్పర్థాలు ఏర్పడ్డాయి. దీంతో మణికంఠ, లలిత ఇద్దరు వేరువేరుగా ఉంటున్నారు. భార్య లలిత వాళ్ల అమ్మ వాళ్ల ఇంట్లో ఉండగా.. మణికంఠ శ్రీనిధి రెసిడెన్సీలోని తన ఫ్లాట్‌లో ఉంటున్నారు. మణికంఠ తల్లి తాజాగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరింది. ఈ క్రమంలో మణికంఠ తండ్రి ఆసుపత్రిలోనే ఉంటూ తల్లిని చూసుకుంటున్నాడు. అయితే ఆదివారం మణికంఠ రెండేళ్లుగా దూరంగా ఉంటున్న భార్య లలితకు ఫోన్ చేశాడు. తన తల్లికి బాగోలేదని తాను రావాలని కోరాడు. ఈ క్రమంలో మరోసారి ఇద్దరు గొడవపడ్డారు. ఈ తరుణంలో తీవ్ర మనస్తాపానికి గురైన మణికంఠ భార్య చున్నీతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. మణికంఠ బయటకు రాకపోవడంతో ఇంట్లో వారు తపులు కొట్టారు. తెరవకపోవడంతో తలుపులు పగలగొట్టగా మణికంఠ చున్నీతో ఉరివేసుకుని ఫ్యాన్ కు వేలాడడం చూశారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మణికంఠ తండ్రి ఈ ఘటనపై ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

# జైలు నుంచి ఆదేశాలు ఎలా ఇచ్చారు?

మొదటిపేజీ తరువాయి..

నిరసిస్తూ ఆప్ భారీ ఆందోళనకు సిద్ధమవుతోంది. లక్షా 50 వేల మందితో సభను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. మార్చి 31న ఈ కార్యక్రమం నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ



క్రమంలోనే మార్చి 27, 28 తేదీల్లో ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో భవిష్యత్తు కార్యాచరణను ఆప్ నేతలు ప్రకటించనున్నారు.కేజ్రీవాల్ అరెస్ట్ పై శివసేన ఉద్ధవ్ వర్గం స్పందించింది. ఆ పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీ సీఎంను చూసి ప్రధాని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ఢిల్లీ రామ్ లీలా మైదానంలో ఆప్ నిర్వహించే సభలో పాల్గొంటామని తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967